ఆదివారం 24 సెప్టెంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం నాది...నాకు నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారు. నా తప్పు ఉంటే విచారణ చేసి అరెస్టు చేయాల్సిందే. నాపై ఉన్నవి ఆరోపణలు మాత్రమే నిర్ధారణ కాలేదు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం నాది.. నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారు. చట్టాన్ని గౌరవిస్తా న్యాయం గెలవాలి.. చట్టం ముందు అందరూ సమానమే..!

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# బెయిల్ డే పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు జైలు మోహన్..!

## లోకేశ్ వ్యంగ్య బాణాలు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 38 కేసుల్లో ఏ1గా ఉన్న జగన్ గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారంటూ.. బెయిల్ డే వార్షికోత్సవ శుభాకాంక్షలు అంటూ ట్విట్టర్ వేదికగా సెటైర్లు విసిరారు. బెయిల్ డే పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు జైలు మోహన్.. రూ.42 వేల కోట్లు ప్రజాధనం దోచేసి, సీబీఐ-ఈడీ పెట్టిన 38 కేసుల్లో ఏ1 అయినా పదేళ్లుగా బెయిలుపై ఉన్న ఆర్థిక ఉగ్రవాది జైలు మోహన్ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తూ, నీతిమంతుల్ని జైలుకు పంపుతున్నాడు.. జైలులో ఉండాల్సిన జగన్ పదేళ్లుగా బెయిలుపై ఉంటే, జనంలో ఉండాల్సిన నిజాయితీపరుడు సీబీఎన్ జైలులో ఉన్నారు .. అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం నాది...నాకు నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారు. నా తప్పు ఉంటే విచారణ చేసి అరెస్టు చేయాల్సింది. నాపై ఉన్నవి ఆరోపణలు మాత్రమే నిర్ధారణ కాలేదు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం నాది.. నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారు. చట్టాన్ని గౌరవిస్తా న్యాయం గెలవాలి.. చట్టం ముందు అందరూ సమానమే..! - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


జనాల్లోకి వెళదాం.. పోరాడదాం: బాలకృష్ణ 3

టీడీపీకి కొత్తదారి చూపించిన జగన్‌రెడ్డి: అశోక్‌బాబు 5

టీడీపీ తరుపున జగన్ రెడ్డికి దశమ బెయిల్ వార్షికోత్సవ శుభాకాంక్షలు..! టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ 6




# సుప్రీంకు చంద్రబాబు

## క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో పిటిషన్ కాపీని చంద్రబాబు తరపు న్యాయవాదులు శనివారం అందజేశారు. సోమవారం ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి వెంటనే విచారణ జరిపించమని కోరే అవకాశం ఉంది. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌కు సంబంధించి దర్యాప్తు తుది దశలో జోక్యం చేసుకోలేమంటూ హైకోర్టు తోసి పుచ్చింది.

సెక్షన్ 482 కింద దాఖలైన వ్యాజ్యంలో మినీ ట్రయల్ నిర్వహించలేమని హైకోర్టు తెలిపింది. అవినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17(ఎ) చంద్రబాబుకు వర్తించదని, ఈ కేసులో గవర్నర్ ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో చంద్రబాబు తరపు లాయర్లు పేర్కొన్నారు. అయితే చంద్రబాబుకు సెక్షన్ 17(ఎ) వర్తిస్తుందంటూ ఆయన తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## టెక్నాలజీని పేదలకు చేరువ చేయటం

# నేరమా?

- తక్కువ ధరకు సామాన్య ప్రజలకు ఇంటర్ నెట్ ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించాలనుకోవడం అపరాధమా..
- జగన్ రెడ్డి ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.560 కోట్ల ఆదాయం అందించిన ప్రాజెక్ట్ అవినీతిమయమా?
- అత్యంత తక్కువ ఖర్చుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందనడం మూర్ఖత్వం
- ఫైబర్ నెట్‌పై నిందలేస్తూ.. పేదల్ని దగా చేస్తున్న జగన్ రెడ్డి

అత్యంత తక్కువ ఖర్చుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని జగన్‌రెడ్డి ప్రభుత్వం కుట్రపూరిత దుష్ప్రచారం సాగిస్తోంది. పూర్తిగా అవినీతిలో మునిగిపోయిన జగన్‌కు అన్నింట్లోనూ అదే కనిపించటంలో వింతే ముంది? జగన్‌రెడ్డి ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.560 కోట్ల వరకు ఆదాయం అందించిన ప్రాజెక్ట్ అవినీతిమయమంటూ అర్థంలేని వాదనలు తెర మీదకు తెస్తోంది.

4

## ఎక్కడా లేని ఆంక్షలు

# ఏపీలోనే ఎందుకు?



శాంతియుత నిరసనలపై కేసులు బ్రిటీష్ కాలంలో కూడా లేవన్న లోకేష్

అమరావతి: బ్రిటీష్ పాలనను మించిన స్థాయిలో రాష్ట్రంలో ప్రజలు, టీడీపీ కార్యకర్తలపై ప్రభుత్వ అక్రమ కేసులు, నిర్బంధాలు ఉన్నాయి.. చంద్రబాబు నాయుడుకి మద్దతుగా చేస్తున్న నిరాహారదీక్షలు, కొవ్వొత్తుల ర్యాలీలపైనా హత్యాయత్నం కేసులు నమోదు చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. టీడీపీ అధినేతకు సంఘీభావంగా సముద్ర తీరంలో సైకత శిల్పం ఏర్పాటు చేసిన వారిపైనా కేసు పెట్టడం లాంటి చర్య దేశంలో మరెక్కడా జరిగి ఉండదు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం తీరు చూస్తుంటే సముద్ర గర్భంలో, అంతరిక్షంలో, భూగర్భంలో కూడా 144 సెక్షన్ ఉంది, 30 పోలీస్ యాక్ట్ ఉంది అనేలా ఉన్నారు.

శాంతియుత నిరసనలూ జరగడానికి వీల్లేదని సీఎం రివ్యూ చేసి మరీ డీజీపీకి ఆదేశాలు ఎందుకు ఇచ్చారు? ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ నిరసనలు తెలిపే హక్కును కాదని చెప్పే హక్కు మీకెక్కడిది? పొరుగు రాష్ట్రాల్లో చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న ర్యాలీలపై లేని నిషేధం ఏపీలోనే ఎందుకు? పక్కన ఉన్న తెలంగాణ లో లేని నిర్బంధాలు మన రాష్ట్రంలో ఎందుకో సైకో సర్కార్ సమాధానం చెప్పగలదా? ప్రజల నుంచి పుట్టిన ఉద్యమాన్ని.... ఈ ప్రభుత్వం తుప్పు పట్టిన అక్రమ కేసుల విధానంతో ఇక అడ్డుకోలేదని లోకేష్ శనివారం హెచ్చరించారు.

## కరుడుగట్టిన ఆర్థిక నేరస్థుడు జగన్ బెయిలుపై విడుదలై పదేళ్లు!

# కేసులు ఒక్క అడుగూ కదల్లేదు..!

- ఒక్క అడుగూ ముందుకు పడని వైనం
- డబ్బుతో, అధికారంతో వ్యవస్థల్ని గుప్పెట్లో పెట్టుకుని వికటాట్టహాసం



2

## కరుడుగట్టిన ఆర్థిక నేరస్థుడు జగన్ బెయిలుపై విడుదలై పదేళ్లు !

# కేసులు ఒక్క అడుగూ కదల్లేదు..!



- ఒక్క అడుగూ ముందుకు పడని వైనం
- డబ్బుతో, అధికారంతో వ్యవస్థల్ని గుప్పెట్లో పెట్టుకుని వికటాట్టహాసం

అమరావతి: అత్యంత కరడుగట్టిన ఆర్థిక నేరస్థుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్‌పై విడుదలై పదేళ్లు గడిచాయి. తీవ్రమైన అర్థిక నేరాలకు పాల్పడిన వ్యక్తి పదేళ్లు బెయిల్ పైన బయట తిరగటమే ఒక వింత అయితే ఈ మధ్య కాలంలోనే ఆయన ముఖ్యమంత్రై.. అవినీతి మరకలేని టీడీపీ అధినేత చంద్రబాబు లాంటి నేతలపై బురద జల్లుతూ అక్రమ కేసులతో జైలుకు పంపించటం మరో వింత. డబ్బుతో, అధికారంతో మొత్తం వ్యవస్థని గుప్పెట్లో పెట్టుకుని వికటాట్టహాసం చేస్తున్నారు. ఈ పదేళ్లలో ఆయనపై పదుల సంఖ్యలో నమోదైన కేసుల్లో విచారణ ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవటం మన న్యాయవ్యవస్థ డొల్లతనాన్ని బయటపెడుతోంది. అసలు ఆయన కేసుల విచారణ జరుగుతోందో.. లేదో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి. కోర్టుల్లో వాయిదాలకు వెళ్లటం జగన్ రెడ్డి ఎప్పుడో మానుకున్నారు. ఆయనపై సీబీఐ, ఈడీ కేసులు కలిపి మొత్తం 38 కేసులు ఉన్నాయి. అన్ని కేసుల్లో సంపూర్ణ సాక్ష్యాలతో సీబీఐ 2012, 2013లోనే చార్జిషీట్‌లు కూడా ఫైల్ చేసింది. ముఖ్య మంత్రిగా ఉన్న తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ మోహన్‌రెడ్డి 43వేల కోట్ల రూపాయల ఆస్తులు అక్రమంగా కూడబెట్టు కున్నారని ఆ ఛార్జిషీట్లలో సీబీఐ స్పష్టం చేసింది. దీనికి సంబంధించి 16 నెలలు చంచల్‌గూడ జైలులో జగన్ విచారణ ఖైదీగా ఉన్నారు.

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (అండర్ ట్రయల్ ప్రిజనర్ నెం.6093) పై ప్రముఖ దర్యాప్తు సంస్థ సీబీఐ 11 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. రూ.43 వేల కోట్లు అక్రమ ఆస్తులు తండ్రి అధికారం అండతో కూడబెట్టినట్లుగా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో సీబీఐ పేర్కొంది.

### వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై సీబీఐ ఛార్జిషీట్ల వివరాలు

### మొదటి ఛార్జిషీట్ : (31.03.2012)

రూ.29.50 కోట్లు జగన్ కంపెనీల్లో పెట్టుబడులుగా వచ్చాయి.

13 మంది నిందితులు, 68 పేజీల ఛార్జిషీట్, 263 అనుబంధ డాక్యుమెంట్లు, 66 మంది సాక్షులు

120-బి (నేరపూరిత కుట్ర), 420 (మోసం), 409 (నమ్మకద్రోహం), 477ఎ (అకౌంట్ల తారుమారు), అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 11, 13(2), ప్రభుత్వ ప్రతినిధి హోదాలో ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

అవినీతి : మహబూబ్‌నగర్ జడ్చర్లలో 250 ఎకరాలు హెటిరో, అరబిందో కంపెనీలకు ఎకరం రూ.7 లక్షలకు కేయించడం. ప్రతిగా రూ.29.50 కోట్లు క్విడ్ ప్రో కో కింద తీసుకోవడం.

### రెండవ ఛార్జిషీట్ (23.04.2012)

జగన్ కంపెనీల్లోకి రూ.66.30 కోట్లు పెట్టుబడిగా వెళ్లాయి.

47 పేజీలు, 30 సాక్షులు, 27 డాక్యుమెంట్లు

అవినీతి : పోలేపల్లి సెజ్‌లో భూములను అరబిందో, హెటిరో సంస్థలకు కేయింపు, కొంత మంది పెట్టుబడి దారులను జగన్ రూ.34.65 కోట్లమేర మోసం చేయడం.

### మూడవ ఛార్జిషీట్ (07.05.2012)

జగతి పబ్లికేషన్స్‌లో రూ.9.99 కోట్లు అక్రమ పెట్టుబడులు.

120-బి (నేరపూరిత కుట్ర), 420 (మోసం), 409 (నమ్మకద్రోహం), 477ఎ (అకౌంట్ల తారుమారు), అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 11, 13(2), ప్రభుత్వ ప్రతినిధి హోదాలో ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** విశాఖపట్నంలో అక్రమంగా రాంకీకి భూముల కేయింపులు, గ్రీన్ బెల్ట్ వ్యవహారంలో రాంకీ ఫార్మాసిటీ ప్రాజెక్టుకు రూ.133.74 కోట్ల మేర లబ్ధి చేకూర్చడం, ప్రతిగా జగన్ కంపెనీల్లోకి రూ.10 కోట్ల పెట్టుబడులు రావడంపై..

### నాలుగవ ఛార్జిషీట్ (13.08.2012)

120-బి(నేరపూరిత కుట్ర), 420 (మోసం), 419, 409 (నమ్మకద్రోహం), 468, 471, 477ఎ (అకౌంట్ల తారుమారు), అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 11, 12, 13(2), ప్రభుత్వ ప్రతినిధి హోదాలో ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** వాన్‌పిక్‌కు మంత్రివర్గం 4వేల ఎకరాల కేయింపుకు అనుమతి ఇవ్వగా 28వేల ఎకరాలు కేయింపు-దీనికి ప్రతిఫలంగా రూ.854కోట్లు నిమ్మగడ్డ ప్రసాద్ జగన్‌కు చెందిన సంస్థలలో పెట్టుబడి పెట్టారు.

### ఐదవ ఛార్జిషీట్ (08.04.2013)

జగన్ కంపెనీల్లోకి రూ.205 కోట్ల పెట్టుబడులు

సెక్షన్లు 120-బి (నేరపూరిత కుట్ర), 420 (మోసం), రెడ్ విత్ 420, 409(నమ్మకద్రోహం), అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 11, 12, 13(2), ప్రభుత్వ ప్రతినిధి హోదాలో ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ అస్తులు కూడబెట్టడం

**అవినీతి:** కడప జిల్లా మ్కెలవరం, నవాబ్‌పేట, తలమంచిలో 1005 ఎకరాల సున్నపురాయి నిక్షేపాలను అక్రమంగా దాల్మియా సిమెంట్స్‌కు బదలాయింపు - అందుకు ప్రతిగా రూ.10 షేరు రూ.1440కి దాల్మియాకు విక్రయం. రూ.95 కోట్లు పెట్టుబడిగా జగన్ కంపెనీల్లోకి రావడం..

### ఆరవ ఛార్జిషీట్ (10.09.2013)

సెక్షన్లు 120-బి(నేరపూరిత కుట్ర), 420(మోసం), రెడ్ విత్ 420, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 12, 13(2), ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** రంగారెడ్డి జిల్లాలో కాగ్నా నది నుంచి ఇండియా సిమెంట్స్‌కు అక్రమంగా 10లక్షల గ్యాలన్‌ల నీటిని నిబంధనలు ఉల్లంఘించి కేయించడం.

### ఏడవ ఛార్జిషీట్ (10.09.2013)

ఐపీసీ 120-బి, 420 అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 13(2), ముడుపులు స్వీకరించడం, 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** కడప జిల్లా కమలాపురం ఎర్రగుంట్ల మండలాల్లో 2037 ఎకరాల సున్నపురాయి అక్రమంగా భారతీ సిమెంట్స్ కు కేయింపు

సొంత ప్రయోజనాల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేశారు.

### ఎనిమిదవ ఛార్జిషీట్ (10.09.2013)

జగన్ కంపెనీల్లో రూ.68 కోట్ల అక్రమ పెట్టుబడులు

ఐపీసీ 120-బి, 420, రెడ్ విత్ 420, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 13(2), ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13(1)-డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** అనంతపురం జిల్లా యాడికి, తాడిపత్రి మండలాల్లో 231 ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా పెన్నా గ్రూప్‌కు కేయింపు, బంజారాహిల్స్ లోని పయనీర్ హోటల్స్ నిర్మాణానికి నిబంధనలు ఉల్లంఘన, కర్నూలులో 821 ఎకరాల మైనింగ్ లీజులకు అనుమతుల పునరుద్ధరణ.

### తొమ్మిదవ ఛార్జిషీట్ (17.09.2013)

ఐపీసీ 120-బి, 420, రెడ్ విత్ 409, 468, 471, 477, 477ఎ, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 11, 12, 13(2), ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13(1)-సి, డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** శంషాబాద్‌లో 250 ఎకరాలు అక్రమంగా ఇందూటెక్ జోన్‌కు కేయింపు(జగన్ కంపెనీలకు రూ.15 కోట్లు లంచం)

### పదో ఛార్జిషీట్ (17.09.2013)

ఐపీసీ 120-బి, 420, రెడ్ విత్ 409, 468, 471, 477, 477ఎ, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 13(2), ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13(1)-డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** అనంతపురం జిల్లాలో 8844 ఎకరాల భూమి లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు అక్రమంగా కేయింపు - ఆ భూమిని బ్యాంకులకు తాకట్టు పెట్టి రూ.790 కోట్లు పొందిన ఇందూ సంస్థ. (రూ.50 కోట్లు జగన్ కంపెనీల్లో అక్రమ పెట్టుబడులు)

### పదకొండవ ఛార్జిషీట్ (17.09.2013)

ఐపీసీ 120-బి, 420, రెడ్ విత్ 409, 468, 471, 477, 477ఎ, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 13(2), ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13(1)-డి అక్రమ ఆస్తులు కూడబెట్టడం

**అవినీతి:** ఇందూ గ్రూప్‌కు హౌసింగ్ స్కీంలు కేయించి జగన్ కంపెనీలోకి పెట్టుబడులు (జగన్ కంపెనీల్లో రూ.70 కోట్ల పెట్టుబడులు)

ఇక కోర్టులు చేయాల్సిన పని మాత్రం మిగిలి ఉంది. అయినా అక్రమాస్తులపై విచారణ పదేళ్లుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దర్యాప్తు సంస్థ చార్జిషీట్లను అధారాలను సమర్పించింది. కానీ ఇప్పటి వరకూ నిందితులతా వ్యూహాత్మకంగా ఒకరి తర్వాత ఒకరు డిశ్చార్జి పిటీషన్‌లు.. ఇతర పిటీషన్లు దాఖలు చేస్తూ.. బెయిల్ పై బయటకు వచ్చి వాళ్ల పని వాళ్లు చేసుకుంటున్నారు. మొత్తం 54డిశ్చార్జి పిటిషన్లు, 158స్టే పిటిషన్లు దాఖలయ్యాయి. బెయిల్‌పై జగన్‌రెడ్డి బయటకు వచ్చి మళ్లీ సీఎం అయి కోర్టుకు కూడా వెళ్లడం మానుకున్నారు. ఇప్పుడు కూడా అక్రమాస్తుల కేసు విచారణ సాగుతుందో లేదో ఎవరికీ తెలియదు. పైగా ఈడీ కేసులు, సీబీఐ కేసులు వేర్వేరుగా అయితే.. ముందు ఈడీ కేసుల విచారణ జరగకూడదని ఉత్తర్వులు కూడా తెచ్చుకున్నారు. సీబీఐ కేసులు అవినీతి కేసులు.. ఈడీ కేసులు మనీలాండరింగ్ కేసులు.. వేర్వేరు నేరాలయితే.. భిన్నమైన ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఈ ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. అది విచారణలో ఉంది. ఇలా వరుసగా పిటిషన్ల పేరుతో కాలయాపన చేస్తూనే ఉన్నారు కానీ విచారణకు రావడం లేదు. అత్యంత ఘోరమైన క్రిమినల్ మనస్థత్వంతో ఆర్థిక ఉగ్రవాదం లాగా కోర్టులు అభిప్రాయపడిన నేరాలు చేసిన జగన్ రెడ్డి .. బెయిల్ వల్ల బయటకు వచ్చి సీఎం అయి.. అన్ని వ్యవస్థలను దిగజార్చేస్తున్నారు. చివరికి ఓ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద అత్యంత దారుణమైన ఆరోపణలు చేసి.. నేరుగా సుప్రీంకోర్టుకే లేఖ రాసి.. దాన్ని మీడియాకు విడుదల చేశారు. న్యాయవ్యవస్థను బ్లాక్ మెయిల్ చేశారన్న ఆరోపణలు కూడా ఎదుర్కొన్నారు. ఆయన ఇప్పుడు ప్రతిపక్ష నేతలందర్నీ జైల్లో పెట్టి ఎన్నికలకు వెళ్తానని సవాల్ చేస్తున్నారు. వీఐపీల కేసులకు ఓ చట్టం..సామాన్యులకు మరో చట్టం అన్నట్లుగా వ్యవస్థలు పని చేస్తూండటంతో సామాన్యుడికి వ్యవస్థలపై నమ్మకం పోతోంది. తప్పు చేసిన వాళ్లకు శిక్షపడకపోగా వారే, తర్వాత తప్పు చేయని వాళ్లని వేధించే అవకాశాలు వస్తూండటంతో ఇక ఎవరికైనా నమ్మకం ఎలా ఉంటుంది. దేశంలో సామాన్యులతో పాటు పెద్దలకు కూడా చట్టాలు సమానంగా వర్తిస్తాయని, అధికారంలో ఉన్నది.. పేదల్ని, ప్రతిపక్ష నేతల్ని వేధించడానికి కాదని నిరూపణ అయిన రోజున ప్రజలకు వ్యవస్థలపై మరింత నమ్మకం వస్తుంది.

# తొలిరోజు ముగిసిన చంద్రబాబు విచారణ!

- 50 ప్రశ్నలు సంధించిన సీఐడీ
- చంద్రబాబు సమాధానాలను వీడియో రికార్డ్ చేసిన అధికారులు

రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు తొలిరోజు కస్టడీ ముగిసింది. విజయవాడలోని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబును రెండు రోజుల కస్టడీలోకి తీసుకున్న సీఐడీ అధికారులు శనివారం తొలిరోజు న్యాయవాదుల సమక్షంలో విచారించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులోని కాన్ఫరెన్స్ హాలులో కీలక ఫైళ్లను చంద్రబాబు ముందు ఉంచి విచారణ చేపట్టారు. సుమారు ఆరు గంటలపాటు ఈ విచారణ సాగినట్లు తెలుస్తోంది. ఉదయం 9:30 గంటలకు సెంట్రల్ జైలుకు వచ్చిన అధికారులు.. ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభించారు. ఉద్దేశపూర్వకంగానే విచారణలో జాప్యం చేశారని చంద్రబాబు తరపు లాయర్లు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం విచారణ ప్రక్రియను మొదలుపెట్టారు. సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు ఆధ్వర్యంలో తొమ్మిది మంది అధికారులు ప్రశ్నించారు. ఇద్దరు మీడియేటర్లు, ఒక వీడియో గ్రాఫర్ ఉన్నారు. చంద్రబాబు సమాధానాలను వీడియో రికార్డ్ చేశారు. తొలిరోజు ఆయనకు 50 ప్రశ్నలు సంధించారని తెలుస్తోంది. విచారణ అనంతరం వైద్య పరీక్షలు పూర్తిచేసి జైలు అధికారులకు సీఐడీ అధికారులు చంద్రబాబును అప్పగించారు. సీఐడీ విచారణ ఆదివారం కూడా కొనసాగనుంది.



# నిరసన తెలిపితే అరెస్టులా

మండిపడ్డ జడ శ్రావణ్‌కుమార్

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ అఖిలపక్ష సమావేశంలో తీర్మానం

విజయవాడ:రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని,ప్రతిపక్ష నేతలు నిరసన తెలిపితే అరెస్టు చేస్తున్నారని జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో నేడు నెలకొన్న నియంతృత్వ, అరాచక పాలనపై శనివారం జై భీమ్ భారత్‌పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. టీడీపీ తరఫున మాజీ మంత్రి జవహర్, టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు, అమరావతి బకాస నేత పువ్వాడ సుధాకర్, సీపీఐ నేత అక్కినేని వనజ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమ కేసు పెట్టి టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. లోకేశ్‌ను కూడా అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. వైసీపీ తప్ప మరెవరూ రాజకీయాలు చేయకూడదా? మళ్లీ తామే వస్తామంటూ ఉన్నతాధికారులను జగన్ బెదిరిస్తున్నారు. జగన్ వచ్చాక రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు. జగన్‌ను ఎదుర్కోవాలంటే అందరూ కలిసిరావాలని పిలుపు ఇచ్చారు.

ఈ అఖిలపక్ష సమావేశంలో 5 తీర్మానాలు ఆమోదించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు. వైసీపీ నియంత పాలనను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాలని, రాజకీయ పార్టీలకు నిరసన తెలిపే అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వ తీరుపై రాష్ట్రపతి, గవర్నర్, ఈసీకి ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. త్వరలో త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్న అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు.



పుంగనూరు, అంగళ్లలో వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో.. 45 రోజుల తరువాత బెయిల్ మంజూరు చేసిన కోర్టు. మదనపల్లి జైలు నుంచి విడుదలైన టీడీపీ నేతలు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలికారు.

# జనాల్లోకి వెళదాం.. పోరాడదాం: బాలకృష్ణ



రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబుపై జగన్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. అక్రమ కేసులో అరెస్టయిన చంద్రబాబు విడుదల కోసం ఒకపక్క న్యాయపోరాటం చేస్తూనే మరో పక్క జనంలోకి వెళ్లి ప్రజాపోరాటం కూడా చేద్దామన్నారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన తరువాత రాజమహేంద్రవరం చేరుకున్న బాలకృష్ణ.. తన సోదరి, చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని పరామర్శించి, సంఘీభావం తెలిపారు. చంద్రబాబు రిమాండ్‌కు వెళ్లిన రోజు నుంచి భువనేశ్వరి, ఆయన కోడలు బ్రాహ్మణి రాజమహేంద్రవరంలోనే ఉంటున్నారు. భువనేశ్వరితో మాట్లాడిన అనంతరం పార్టీ నేతలతో బాలకృష్ణ సమావేశమయ్యారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఆయనను మానసికంగా వేధిస్తూ ఈ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. న్యాయపోరాటంతో విజయం సాధిద్దామన్నారు. జనంలోకి వెళ్లి పోరాడదామన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత రాష్ట్ర స్థాయిలో పార్టీ వ్యవహారాలు, పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాల్లో బాలకృష్ణ చురుకుగా, ఒకింత దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో నేరుగా ప్రధాన కార్యాలయంలో సమావేశమై సలహాలు, సూచనలు తీసుకున్నాక.. క్యాడర్‌కు బాలకృష్ణ దిశానిర్దేశం చేశారు. ఇక చంద్రబాబుతో ములాఖత్ మొదలుకుని ప్రెస్‌మీట్‌ల్లో ఆయన మాట్లాడిన ఒక్కో మాట తూటాల్లా వైసీపీ పెద్దలకు గుచ్చుకుంటోంది. ఇక యుద్ధమే అంటూ.. క్యాడర్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని ప్రకటించడం పెను సంచలనమే అని చెప్పుకోవచ్చు. ఈ ఒక్క మాటే వైసీపీకి మింగుడుపడటం లేదు. అందుకే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచీ బాలయ్యను రెచ్చగొట్టడం ఆయన్ను ఆగ్రహానికి గురిచేయడం లాంటివి చేశారు వైసీపీ సభ్యులు. బాలయ్య కూడా ఇక తగ్గేదే లేదే అంటూ మీసాలు తిప్పడం లాంటివి చేయాల్సి వచ్చింది. చంద్రబాబును బయటికి తీసుకురావడానికి.. ఆయన కళ్లలో ఆనందం చూడటానికి ఏదైనా చేయడానికి బాలయ్య సిద్ధంగానే ఉన్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం సాయంత్రం బెహరైన్ దేశంలోని మనామా సిటీలో ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యుల నిరసన.



## పోర్టుల నిర్మాణం

కాకినాడ, మచిలీపట్నం,
నెల్లూరు ప్రాంతాలలో
పోర్టుల నిర్మాణానికి
సానుకూలతల పై
అధ్యయనం చేయించిన
అన్న ఎన్.టి.ఆర్.

\- టి.డి.జనార్ధన్

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### అబద్ధాల పుట్ట

అవినీతి లొట్ట
అరాచకాల దుష్ట
అవలక్షణాల దిట్ట
తన అవలక్షణాల్ని

ఎదుటి వారికి అంటగట్టి
చెప్పిన అబద్ధమే
వందసార్లు చెప్పడం
జలగన్న నైజం కాదా?

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### గిరిజనుల ఆరోగ్యానికి ప్రాధాన్యత



ఏజెన్సీలో 8,500 మంది
సమాజ ఆరోగ్య కార్యకర్తలను,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో
ఇద్దరు డాక్టర్లను
నియమించారు
మన చంద్రన్న

\- టి.డి. జనార్ధన్

## నెలకు రూ.3 వేలు పెన్షన్ ఇస్తానన్న హామీ ఏమైంది పులివెందుల పులకేశి ?

214 99% హామీల అమలు అంటే ఇదేనా?




పింఛన్ల పెంపు

- అవ్వా తాతల పింఛన్ రూ. 3,000 వరకు పెంచుకుంటూ పోతాం.

నేడు

జె-గ్యాంగ్ కాంట్రాక్టర్లకు
రెట్టింపు బిల్లులు చెల్లిస్తూ..
వృద్ధులకు మాత్రం రూ.3 వేలు
పింఛను హామీ అమలు
చేయలేదు.

వృద్ధులను వంచించిన జగన్ మోసపు రెడ్డి

# టెక్నాలజీని పేదలకు చేరువ చేయటం నేరమా?

- తక్కువ ధరకు సామాన్య ప్రజలకు ఇంటర్ నెట్ ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించాలనుకోవడం అపరాధమా..
- జగన్ రెడ్డి ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.560 కోట్ల ఆదాయం అందించిన ప్రాజెక్ట్ అవినీతిమయమా?
- అత్యంత తక్కువ ఖర్చుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందనడం మూర్ఖత్వం
- ఫైబర్ నెట్‌పై నిందలేస్తూ.. పేదల్ని దగా చేస్తున్న జగన్ రెడ్డి

## ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో వాస్తవాలు ఇవీ..

అత్యంత తక్కువ ఖర్చుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని జగన్‌రెడ్డి ప్రభుత్వం కుట్రపూరిత దుష్ప్రచారం సాగిస్తోంది. పూర్తిగా అవినీతిలో మునిగిపోయిన జగన్‌కు అన్నింట్లోనూ అదే కనిపించటంలో వింతేముంది? జగన్‌రెడ్డి ప్రభుత్వానికి నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.560 కోట్ల వరకు ఆదాయం అందించిన ప్రాజెక్ట్ అవినీతిమయమంటూ అర్థంలేని వాదనలు తెర మీదకు తెస్తోంది. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టులో రూ.వందల కోట్ల కుంభకోణం జరిగింది. కావలసిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి పెద్దఎత్తున ప్రజాధనాన్ని లూటీ చేశారు. దీని వెనుక చంద్రబాబు కుట్ర ఉంది. అందుకే ఆయనను కేసులో ముద్దాయిగా చేర్చి అరెస్టు కోరుతున్నారని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే సీఐడీ కూడా ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు కేసులో ఏసీబీ కోర్టులో చంద్రబాబుపై పీటీ వారెంటు దాఖలు చేసింది. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చినప్పుడు చంద్రబాబునాయుడు దేశానికే రోల్ మోడల్ గా నిలిచే వినూత్నమైన కాస్ట్ ఎఫెక్టివ్ మోడల్ ను తీసుకొచ్చారు. బీజేపీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రాలు కూడా దీనిని ప్రశంసించాయి. ఏపీ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్, ల్యాండ్ ఫోన్ సౌకర్యం కల్పించడం గొప్ప ఆలోచన అని మెచ్చుకున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రైస్ వాటర్ కూపర్స్ సంస్థ రూ.4,700 కోట్లతో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రిపోర్టులు సమర్పిస్తే, తన దూరదృష్టి, వినూత్న ఆలోచనతో చంద్రబాబునాయుడు అన్నిరంగాల నిపుణులతో మాట్లాడి, ఆ ప్రాజెక్ట్‌ను తక్కువ ఖర్చుతో రాష్ట్రంలో అమలుచేశారు. రూ.4,700 కోట్లకు నివేదిక ఇచ్చిన సంస్థతోనే రూ.333 కోట్లతో చంద్రబాబునాయుడు ప్రాజెక్ట్‌ను రాష్ట్రంలో అమలు చేయించారు.

## ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఉద్దేశ్యాలు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి నెలకు 149 రూపాయలకు ఇంటర్నెట్, టీవీ, ఫోన్ సౌకర్యం కల్పించటం.. స్కూళ్ళు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కాలేజీలు, మారుమూల గిరిజన ప్రాంతాలలో కూడా ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ప్రైస్ వాటర్ కూపర్ (పీడబ్ల్యుసీ) సంస్థ దీనికోసం రూ.4700కోట్లతో అంచనా తయారు చేసింది. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇది సాధ్యం కాదు. అందువల్ల చంద్రబాబునాయుడు నిపుణులతో చర్చించి తక్కువ వ్యయంతో విద్యుత్ స్థంభాలు, టవర్లు ఉపయోగించి ఫైబర్ కేబుల్ వేసి ఈ ఫలితాలు సాధించవచ్చని నిర్ణయించారు. దీనికి ప్రైస్ వాటర్ కూపర్ సంస్థతోనే రూ.338కోట్లతో అంచనాలు తయారు చేశారు. ఈ ప్రాజెక్టు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 5 కమిటీలను నియమించింది.

1) టెక్నికల్ కమిటీ
2) టెండర్ ఎవాల్యూషన్ కమిటీ
3) హైపవర్ టెండర్ అప్రూవల్ కమిటీ
4) స్టేట్ లెవెల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ
5) స్టేట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ

2015 ఆగస్టులో టెండర్లు పిలిచి టెరాసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను రూ.321 కోట్లకు ఎల్-1 గా నిర్ణయించి పని అప్పగించారు. 2016 నాటికి తొలిదశ అమలు చేసి 2017 నాటికి అంటే రెండు సంవత్సరాలలో ఎక్కువ భాగం పనిని ఈ సంస్థ పూర్తి చేసింది.

## సాధించిన ఫలితాలు

- 24000 కిలోమీటర్ల మేరకు 24 కోర్ ఫైబర్ కేబుల్ ను విద్యుత్ స్థంభాలు, టవర్లు ఆధారంగా కలిపి ఇంటర్నెట్/టెలిఫోన్ సౌకర్యం కల్పించారు.
- విశాఖపట్నంలో నెట్ వర్క్ ఆపరేటింగ్ సెంటర్, 13 జిల్లా కేంద్రాలలో ఆపరేషన్ కేంద్రాలు, 670 మండల కేంద్రాలలో కనెక్టివిటీ సెంటర్లు, 2455 పీవోపీ (పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్) లను ఆధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేశారు.
- 2019 మార్చి నాటికి సుమారు 10 లక్షల ఇళ్ళకు కనెక్షన్లు, నెలకు రూ.10 కోట్ల ఆదాయం, 9000 వ్యాపార కనెక్షన్లు, 3000 స్కూళ్ళకు ఇంటర్నెట్ సదుపాయం, 658 మండలాలకు ఫైబర్ కనెక్టివిటీ కలిగాయి.
- గూగుల్ ఎక్స్ సౌజన్యంతో గిరిజన ప్రాంతాలలో ఇంటర్నెట్ కు తొలి అడుగులు వేసారు.
- ప్రాజెక్టు వ్యయం రూ.321 కోట్ల నుండి రూ.291 కోట్లకు తగ్గించి రూ.30 కోట్లు ఆదా చేశారు. దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టుకు ప్రశంసలు అందాయి.
- 30 జూలై 2019 న అప్పటి వైసీపీ ప్రభుత్వంతో మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి 8.70 లక్షల కనెక్షన్లు అపరేషన్‌లో ఉన్నాయని అసెంబ్లీలో ధృవీకరించారు.
- ప్రస్తుత ప్రభుత్వానికి నెలకు రూ.20 కోట్ల ఆదాయం వస్తోంది. నిర్వహణ లోపాల వలన 5.50 లక్షల కనెక్షన్లుకు తగ్గినా నెలకు రూ.350 వసూలు చేస్తున్నారు.
- ప్రాజెక్టు వ్యయం రూ.291 కోట్లు. 5 సంవత్సరాలలో ఆదాయం రూ.850 కోట్లు. నిర్వహణ వ్యయం, ఎంఎస్ఓ కమీషన్లు తీసి వేసినా పెట్టుబడి ఎప్పుడో వచ్చేసింది.

అలాంటి ప్రాజెక్టును అభివృద్ధి చేసి మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రభుత్వం కృషి చేయలేదు. రాజకీయ కక్షలతో సంస్థ నిర్వహణను వదలి పెట్టి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసి 2021 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు అనేక మందిని విచారణ పేరుతో హింసించారు. ఇప్పుడు నారా చంద్రబాబునాయుడుని ముద్దాయిగా చేర్చి ఆయన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేయడం దారుణం. ఆరోపణలు, నిజాలు పరిశీలిద్దాం.

## 1) ఆరోపణ : ఫైబర్ గ్రిడ్ టెండర్ల ప్రక్రియను ప్రభావితం చేసి టెరాసాఫ్ట్ సంస్థకు కట్టబెట్టారు.

నాలుగు టెండర్లలో ఒక సంస్థ టెండర్ విలువపై 5 శాతం కంటే ఎక్కువ కోట్ చేసిందని, రెండవది సాంకేతికంగా అర్హత లేనిదని పోటీ నుంచి వైదొలగాయి. మిగిలిన రెండు సంస్థలలో (టెరా సాఫ్ట్, పేస్ పవర్ సిస్టమ్స్) లలో టెరా సాఫ్ట్ తక్కువ ధరతో ఎల్-1 గా నిలిచింది. అయితే పేస్ పవర్ తరపున మద్దిపాటి వేణుగోపాల్ (ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే, దర్శి) టెరా సాఫ్ట్ అర్హత గురించి కొన్ని ఆరోపణలు చేశారు.

*ఎ) టెరాసాఫ్ట్ చూపిన ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఫోర్జరీ చేసింది.*

*వాస్తవం:* టెరా సాఫ్ట్‌కు సిగ్నమ్ డిజిటల్ సిస్టమ్స్ అనే సంస్థ ఇచ్చిన ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఫోర్జరీదని ఆరోపించారు. కానీ సిగ్నమ్ సంస్థకు చెందిన గౌరీ శంకర్ అది తానే ఇచ్చానని ధృవీకరించారు.కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత తనను బలవంతం చేసి సర్టిఫికెట్ తీసుకున్నారని మాట మార్చారు. ప్రతిగా అయనకు ఫైబర్‌నెట్ సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అపరేషన్స్) అనే అత్యున్నత పదవి కట్టబెట్టారు. అయన కనీసం డిగ్రీ కూడా చదవ లేదు అని ఆర్టీఐ ద్వారా బహిర్గతమైతే అయనను పదవినుంచి తొలగించి మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఇచ్చిసంతోష పెట్టారు. అర్హత లేని ఈయనను నియమించే ఫైలుపై స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంతకం చేయడం విశేషం.

*బి) టెరాసాఫ్ట్ కన్సార్టియంలోని ఒక సంస్థ కంపెనీల చట్టంలో రిజిస్టర్ కాలేదు*

వాస్తవం:మూడు సంస్థలలో ఒకటి కంపెనీల చట్టంలో రిజిస్టర్ కాలేదు. దానిపై లీగల్ సలహా తీసుకుని టెరాసాఫ్ట్ కన్సార్టియం బిడ్‌ను రెండు సంస్థలతో అమోదించారు.

*సి) టెరాసాఫ్ట్ సంస్థను ప్రభుత్వం గతంలో బ్లాక్ లిస్ట్ చేసింది.*

*వాస్తవం:* టెండర్లు వేసే నాటికి అనర్హత లేదు. గతంలో ఉన్న అనర్హత ముందే తొలగించబడింది.

*డి) టెక్నికల్ కమిటీ, టెండర్ వాల్యూయేషన్ కమిటీలో సభ్యునిగా నియమించిన హరి ప్రసాద్‌కు టెరాసాఫ్ట్ సంస్థతో సంబంధాలున్నాయి*

*వాస్తవం:* అయన ఒక సాంకేతిక నిపుణుడు. గతంలో ఈవీఎం పనితీరుపై ప్రజలకు వివరించిన వ్యక్తి. ఆయనను అప్పటికే ప్రభుత్వం ఈ గవర్నెన్స్ కౌన్సిల్ సభ్యునిగా నియమించింది. ఆయనకున్న సాంకేతిక విజ్ఞానం దృష్ట్యా అయనను టెక్నికల్ కమిటీ, టెండర్ ఎవాల్యూయేషన్ కమిటీలలో టెండర్లు తయారీ, స్క్రూటినీలకు ఇతర అరుగురు సభ్యులతో కలిపి నియమించింది. 2010లో నమోదైన టెరా క్లౌడ్ సొల్యూషన్స్ సంస్థలో ఆయన డైరెక్టర్‌గా ఉండి ఆ తరువాత రాజీనామా చేశారు. అది ఒక పని మొదలు పెట్టని సంస్థ. టెరాసాఫ్ట్ డైరెక్టర్లలో ఒకరు అప్పుడు ఈ కంపెనీలో ఉన్నంత మాత్రాన అది సంబంధం కిందకు రాదు.

*ఇ) ఫిర్యాదులు వచ్చినా టెండర్లు టెరాసాఫ్ట్‌కు ఇచ్చారు.*

*వాస్తవం:* టెండరుదారుల మధ్య పోటీ ఆరోపణలు సహజం. టెండర్ అప్రూవల్ కమిటీ, ఎవాల్యూయేషన్ కమిటీలలోని అధికారులు అన్నిఆరోపణలు పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయానికి ముందే మద్దిపాటి వేణుగోపాల్ తన ఫిర్యాదును ఉపసంహరించుకున్నారు. కానీ ప్రభుత్వం మారాక ఆయన వైసీపీ ఎమ్మెల్యేగా అనేక కాంట్రాక్టులు తీసుకుని ఇపుడు అవే ఆరోపణలు మళ్ళీ చేస్తున్నారు.

*ఎఫ్) రాజకీయ ఒత్తిళ్ళతో టండర్ కట్టబెట్టారు.*

*వాస్తవం:* ఈ మాత్రం టెండర్‌కు అంత స్థాయి ఒత్తిళ్లు అనడం అతిశయోక్తి. గతంలోనే ఆయన ఫిర్యాదు వెనుకకు తీసుకోకుండా కోర్టుకు వెళ్లి ఉండవచ్చు. ఇపుడు ఆరోపణలవెనుక రాజకీయ దురుద్దేశ్యం మాత్రమే కారణం.అధికారుల మెడపై కత్తిపెట్టిబెదిరించి తీసుకునే స్టేట్‌మెంట్‌లు చట్టబద్ధంకావని గుర్తుంచుకోవాలి.

## 2) ఆరోపణ : ఫైబర్ నెట్ ప్రాజెక్టులో రూ.118 కోట్ల మేరకు నష్టం వచ్చింది. నిధులు దోపిడీ చేశారు. దీనిలో చంద్రబాబు కుట్ర ఉంది.

*ఎ) కావలసిన వ్యక్తులకు కాంట్రాక్టులు ఇచ్చి నాణ్యత లేని పరికరాలు సరఫరా చేశారు.*

*వాస్తవం:* ప్రపంచ ప్రఖ్యాత సంస్థ సిస్కో, పోర్చుగల్ ప్రభుత్వ సంస్థ ఆల్టీస్‌ల పరికరాలను టెరాసాఫ్ట్ అమర్చింది. టెండరు నిబంధనలకు అనుగుణంగానే సరఫరా చేసింది. వీటిని ఫాస్ట్ లేన్ సంస్థ ద్వారా తీసుకుని, బ్యాంకు ఎస్క్రో ఖాతా ద్వారా సిస్కో/ఆల్టీస్‌లకు చెల్లింపులు చేశారు. ఫాస్ట్ లేన్ సంస్థకు కేవలం రూ.117 కోట్ల సరఫరాపై 2 శాతం కమీషన్ గా రూ.2.34 కోట్లు ముట్టింది. ఫాస్ట్ లేన్ సిబ్బందిని పలువురిని ఏపీ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఏపీఎస్‌డీఆర్ఐ) ద్వారా అరెస్ట్ చేసి చంద్రబాబుకు డబ్బులు వెళ్ళాయని చెప్పాలని బలవంతం చేశారు. ఆ సంస్థ హైకోర్టులో వేసిన కేసు నడుస్తూ ఉంది. ఫాస్ట్ లేన్ సంస్థ ఖాతాలన్నీ ఏపీఎస్‌డీఆర్ఐ క్షుణ్ణంగా తనిఖీ చేసింది. కాని ఏ అవకతవకలు లేవని తేల్చింది.

*బి) సిస్కో సంస్థ పేరు చెప్పి పోర్చుగీస్ పరికరాలు సరఫరా చేశారు.*

*వాస్తవం:* టెండరులో సూచించిన మేరకు ఖచ్చితంగా సిస్కో/ఆల్టీస్ సంస్థల పరికరాలు మాత్రమే సరఫరా చేశారు. ఈ కంపెనీల ప్రతినిధులను కూడా సీఐడీ విచారించి నిర్ధారణ చేసుకున్నది.

*సి) నాణ్యత లేని ఫైబర్‌ను వేసి ప్రాజెక్టుకు నష్టం కలిగించారు.*

*వాస్తవం:* 24కోర్ ఫైబర్‌ను స్టెరిలైట్ వంటి సంస్థల వద్ద కొనుగోలు చేసి సరఫరా చేశారు. ఆ ఇన్ వాయిస్‌లు అన్నీ సీఐడీ కి టెరాసాఫ్ట్ సంస్థ దాఖలు చేసింది. 24 వేల కిలోమీటర్ల మేరకు కిలోమీటర్ కు రూ.28 వేలు చొప్పున రూ. 70 కోట్లు దీనిపై ఖర్చు చేశారు.

*డి) పెద్ద మొత్తంలో నిధులు దోచేశారు.*

*వాస్తవం:* ప్రాజెక్టు కాంట్రాక్టు రూ.321 కోట్లకు ఇచ్చి రూ.291 కోట్లకు టెరాసాఫ్ట్ ఆమోదంతో తగ్గించారు. ఈ రోజుకు రూ.11 కోట్ల బిల్లులు తొక్కి పెట్టారు. ఏపీఎస్‌డీఆర్ఐ వారికి ప్రాజెక్టుపై ఖర్చు చేసిన రూ.291 కోట్లకు బిల్లులను సమర్పించి తమ నష్టాన్ని వివరించాయి. ఖర్చులో రూ.117 కోట్లు సిస్కో /ఆల్టీస్‌లకు, రూ.70 కోట్లు ఫైబర్‌కు, రూ.100 కోట్లు టెక్నాలజీ సెంటర్లకు (విశాఖపట్టణంలోని నెట్‌వర్క్ ఆపరేటింగ్ సెంటర్, 13 జిల్లా కేంద్రాల ఆపరేషన్ సెంటర్లు, 670మండల కేంద్రాలలో ఆపరేషన్ సెంటర్లు, 2445 సబ్‌స్టేషన్‌లలో పీవోపీలకు, ఇతర ఖర్చులకు వెచ్చించారు. ఇందులో వందల కోట్ల కుంభకోణానికి ఆస్కారం ఉందా! చేసిన పనిని పేరొందిన సంస్థతో మదింపు చేయిస్తే విలువ తెలుస్తుంది కదా? ఎందుకు చేయలేదు! ఆరోపణలు ఎందుకు?

*ఇ) రాజకీయ ప్రాధాన్యం ఉన్న వాళ్ళు లబ్ధి పొందారు*

*వాస్తవం:* జెమిని కమ్యూనికేషన్ సంస్థ ప్రాజెక్టు మేనేజ్ మెంట్ ఏజెన్సీగా రూ.13.50కోట్లకు కాంట్రాక్టు పొందింది. మద్రాస్‌కు చెందిన సంస్థ కాబట్టి స్థానిక మానవ వనరుల సంస్థకు కాంట్రాక్టు ఇచ్చి మనుషులను తీసుకుంది. నెట్ అప్స్ కు ఇచ్చిన కాంట్రాక్టు రూ.3.15 కోట్లు కాగా, వారికి లాభం రూ.65 లక్షలు వచ్చింది. దానిపై వారు పన్నులు చెల్లించారు. ఎపిఎస్‌డిఆర్ఐ వారు ఆ ఖాతాలన్నీ పరిశీలించారు. తప్పు లేదని నిర్ధారించారు. జెమిని సంస్థ వారిని అరెస్టు చేసి చంద్రబాబుకి డబ్బులిచ్చామని చెప్పమని వేధించారు. వారు బిల్లులు కూడా వదులుకుని సంస్థను మూసేశారు. ఫాస్ట్ లేన్‌కు వచ్చిన కమీషన్ రూ.2.34 కోట్లు. చంద్రబాబు పేరు చెప్పాలంటూ హింసిస్తున్నారని హైకోర్టులోనే ఆ సంస్థ కేసు వేసింది. ఈ వాదనలో అర్థం ఉందా! లేబర్ సరఫరా కాంట్రాక్టు చేసి రూ.65 లక్షలు సంపాదిస్తే వారిని చంద్రబాబుకి అంటగట్టి ప్రచారమా! అరాచకాలకు హద్దులు లేవా!

*ఎఫ్)వందల కోట్ల కుంభకోణం - చంద్రబాబు కుట్ర - విచారించడానికి జైలులో కొనసాగించాలి*

*వాస్తవం:* రూ.321కోట్ల కాంట్రాక్టు-అఫీసర్ల కమిటీ టెండర్లు పిలిచి ఫైనల్ చేసింది. సంస్థ ఎండీని అరెస్టు చేసి జైలులో పెడితే అవకతవకలకు ఆధారాలు లేవని కోర్టు బెయిల్ మంజూరుచేసింది. సరఫరా దారులు చంద్రబాబు పేరు చెప్పమంటున్నారని హై కోర్టుకు వెళ్ళారు. వేసిన 2400 కిలోమీటర్లు ఫైబర్ కేబుల్, రూ.117 కోట్ల పరికరాలు, అపరేషన్ సెంటర్లు అన్నీ మీ ముందున్నాయి. నెలకు రూ.20 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది. ఇంకా కుంభకోణం అనడానికి అర్థం లేదు.

2020లో సీబీఐ విచారణకు ఇచ్చామన్నారు. 2021లో విజిలెన్స్ నివేదిక వచ్చిందన్నారు. 2021లోనే సీఐడీ విచారణ మొదలుపెట్టారు. ఎపిఎస్‌డిఆర్ఐ అధికారులు ప్రతి ఓచరు వెతికారు. రెండు సంవత్సరాలు అయింది. ఒక్క రూపాయి కూడా ఎవరికి వెళ్ళిందో చెప్పే ఆధారాలు మీవద్ద లేవు.గవర్నర్ అనుమతి లేదు. కానీ చంద్రబాబును జైలులోనే కొనసాగించాలని మళ్ళీ కోర్టులో పీటీ వారెంటు వేశారు. ఇది రాజకీయ కక్షకు పరాకాష్ట. ప్రజలే దీనికి సమాధానం చెబుతారు.

2017 నవంబర్ 14న భారత్ నెట్ కోసం కేంద్ర ఐటీ, టెలికాం మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా వివిధ రాష్ట్రాల ఐటీ మంత్రులతో సమావేశం నిర్వహించాయి. భారత్ నెట్ రెండో దశ ప్రాజెక్టు ద్వారా గ్రామాలకు హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలు అందించేందుకు ఎంవోయూ చేసుకోవడానికి రాష్ట్ర ఐటీ సెక్రటరీ విజయానంద్,ఏపీ ఫైబర్ నెట్ ఎండీ అహ్మద్ బాబులను ఆహ్వానించాయి. దీనికి హాజరు కావడానికి అనుమతి కోరుతూ అప్పటి ఐటీ సెక్రటరీ విజయానంద్ నాటి మంత్రి నారా లోకేష్‌కు ఫైల్ పంపారు. దీనిపై లోకేష్ సంతకం చేశారు. భారత్ నెట్ కేంద్ర ఐటీ శాఖ పరిధిలో ఉన్నది. ఈ వాస్తవాన్ని వక్రీకరించి శాఖ బాబుది, సంతకం చిన బాబుదంటూ సాక్షి పత్రిక అబద్ధాలు రాసింది. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవినిఅడ్డం పెట్టుకుని రూ.43వేల కోట్ల అవినీతి కేసుల్లో ఏ1 నిందితుడిగా ఉంటూ 16నెలల జైలు జీవితం గడిపిన వ్యక్తి జగన్‌రెడ్డి. దీనికి భిన్నంగా తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ.. మంత్రిగా సమర్థవంతంగా పనిచేసి నారా లోకేష్ జాతీయస్థాయిలో అవార్డులు పొందారు. కనుకనే ఈర్ష్యాభావంతో నారా లోకేష్‌పై బురదచల్లే పని పెట్టుకున్నారు.ఒక్క మద్యంలోనే జగన్‌రెడ్డి రూ.40 వేల కోట్ల ముడుపులు దండుకొన్నారు. ప్రజలకు నాసిరకం మద్యం పోస్తున్నారు. సెంటు పట్టా భూకుంభకోణంలో రూ.4వేల కోట్లు అవినీతి చేశారు. ఇసుకలో రూ.50 వేల కోట్లకు పైగా దోచుకున్నారు. ల్యాండ్,శాండ్, వైన్, మైన్..వంటి అవినీతి కుంభకోణాలన్నింటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఏ మచ్చలేని నారా చంద్రబాబు, నారా లోకేష్‌పై దుష్ప్రచారం చేస్తున్నారు. అవినీతి, అబద్ధాలు, అరాచకంతో పాలన చేస్తూ రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్న జగన్ రెడ్డి ముఠా బారి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి.

# టీడీపీకి కొత్తదారి చూపించిన జగన్‌రెడ్డి: అశోక్‌బాబు

- భవిష్యత్‌లో జగన్ రెడ్డి, అతని కేబినెట్ మొత్తం జైల్లో చిప్పకూడు తింటారు
- చంద్రబాబుతో పెట్టుకొని జగన్ తప్పుచేశాడని వైసీపీ వాళ్లే అంటున్నారు
- అవినీతి కేసుల్లో పదేళ్లు బెయిల్‌పై బయట ఉన్న జగన్ రెడ్డి, ప్రజాసేవ తప్ప మరోటి తెలియని చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారు
- స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుపై జీవోలు ఇచ్చిన నీలం సహానీ, నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డిలను ఎందుకు విచారించలేదో బుర్రకథల బుగ్గన చెప్పాలి



అమరావతి చైతన్యరథం: అవినీతి కేసుల్లో అరెస్టయి, పదేళ్లు బెయిల్‌పై బయట ఉన్న జగన్ రెడ్డి, ప్రజాసేవ తప్ప మరోటి తెలియని చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపించి, తమకు కొత్త దారి చూపించారని టీడీపీ నాయకుడు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. ప్రపంచంలో ఎవరికీ దొరకని అరుదైన అవకాశం జగన్ రెడ్డికే దక్కిందని, జైల్లో ఉండాల్సిన వ్యక్తి, బెయిల్‌పై పదేళ్ల పాటు బయట ఉండటం చూస్తే న్యాయవ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పని చేస్తోందనే సందేహం ఎవరికైనా కలుగుతుందని అభిప్రాయపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఎవరి విషయంలోనూ ఇంతకాలం జాప్యం జరగలేదు. కేవలం అది ఈ ముఖ్యమంత్రి విషయంలోనే సాధ్యమైంది. పదేళ్లు బెయిల్‌పై ఉండటం ఎలా సాధ్య మైందని అందరూ ముఖ్యమంత్రిని అభినందిస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇలాంటి ముఖ్యమంత్రి.. ప్రజా సేవ తప్ప, మరోటి తెలియని చంద్రబాబునాయుడిని అన్యాయంగా జైలుకు పంపి వికృతానందం పొందుతున్నాడు. చంద్రబాబుతో పెట్టుకొని జగన్ తప్పుచేశాడని వైసీపీ వాళ్లే అంటున్నారు. చట్టపరంగా న్యాయంగా జగన్ రెడ్డి చేసింది తప్పని వారే ఒప్పు కుంటున్నారు. టీడీపీకి జగన్‌రెడ్డి కొత్తదారి చూపించారు. ఇదే పద్ధతి భవిష్యత్ లో వచ్చే ప్రభుత్వాలు అనుసరిస్తే జగన్ రెడ్డి, అతని కేబినెట్ సభ్యులు జీవితాంతం జైల్లో ఉండక తప్పదు. ఈ విధంగా వ్యవహరించి ఈ ప్రభుత్వమే కొత్తదారి చూపించింది. ఇదే దారిలో రేపు టీడీపీ ప్రభుత్వం వెళ్తే ఇప్పుడున్న కేబినెట్లో ఏ ఒక్కరూ ఇంట్లో అన్నం తినలేరు. ముఖ్యమంత్రితో సహా అందరూ జైల్లో చిప్పకూడు తినాల్సిందనని అశోక్‌బాబు హెచ్చరించారు.

## నీలం సహానీ, ప్రేమచంద్రారెడ్డిలను ఎందుకు విచారించలేదో బుర్రకథల బుగ్గన చెప్పాలి

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసుపై బుర్రకథల మంత్రి బుగ్గన ఇచ్చిన వివరణలు చూస్తే నవ్వొస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం వాటా 10శాతం మించకుండా, ఒక్కో క్లస్టర్ ను రూ.546 కోట్లతో సిమెన్స్ సంస్థతో కలిసి నైపుణ్యాభివృద్ధి క్లస్టర్లను నెలకొల్పారని నాటి మంత్రిమండలి 15-02-2015న (కేబినెట్ రిజల్యూషన్ సీ.ఆర్ నెం : 33)లో తీర్మానించిందని చెప్పారు. అదే బుగ్గన మరలా 04-03-2015న కేబినెట్ రిజల్యూషన్ - 47లో సిమెన్స్ కేంద్రాల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని మంత్రిమండలి తీర్మానించిందని చెప్పారు. మంత్రి మండలి పాలసీ డెసిషన్స్ ఇలా ఉంటే, వాటిని జీవోల రూపంలో అమలు చేసేది అధికారులేనని బుగ్గనకు తెలియదా? మంత్రిమండలిలో పైన చెప్పినట్లు రెండు తీర్మానాలు అయ్యాక ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి అప్పటి విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న నీలం సహానీ రెండు జీవోలు ఇచ్చారు. ఆనాడు జీవోలు ఇచ్చిన శ్రీమతి నీలం సహానీని వైసీపీ ప్రభుత్వం, సీఐడీ ఒక్కసారి కూడా విచారించలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు, అమలుపై జీవోలు ఇచ్చిన అధికారిణి నీలం సహానీని, కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసిన ఎల్ ప్రేమచంద్రారెడ్డి, అజయ్ కల్లం రెడ్డిలను విచారించకుండా, ఫిబ్రవరి 2020లో శిక్షణా కేంద్రాల్లో అన్నిరకాల పరికరాలు ఉన్నాయని ధృవీకరించిన అధికారిని విచారించకుండా, అన్నింటికీ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబే బాధ్యుడని చెప్పడం ముమ్మాటికీ కక్షసాధింపే. వారిని ఎందుకు విచారించరో.. ఆ పని ఎందుకు చేయలేదో బుగ్గన చెప్పరు... ఇతర మంత్రులు మాట్లాడరు. మాతృసంస్థ ఎక్కడ ఏ దేశంలో ఉన్నా... ఆ సంస్థ తరుపున కొన్ని శాఖల్ని ఇతర దేశాల్లో ప్రారంభిస్తారు. అది ఎక్కడైనా జరిగేదే. సిమెన్స్ ఇండియా సంస్థతో సిమెన్స్ ఏజీ జర్మనీ వారికి సంబంధంలేదని బుగ్గన చెప్పడం హాస్యాస్పదమని అశోక్‌బాబు అన్నారు.

## ఏదో ఒక కంపెనీ తప్పు చేస్తే దానికి చంద్రబాబు బాధ్యుడా?

డిజైన్‌టెక్ సంస్థకు చేసిన చెల్లింపులు తప్పని బుగ్గన చెబుతున్నారు. సిమెన్స్ ఇండియా సంస్థకు డిజైన్ టెక్ సంస్థ అన్ డివైడెడ్ భాగస్వామి. సిమెన్స్ సంస్థ సాఫ్ట్ వేర్ అందిస్తే, దాన్ని అమలుచేసి, ట్రెనింగ్ కు అనుకూలంగా మార్చాల్సిన బాధ్యత డిజైన్ టెక్ సంస్థది. సిమెన్స్ సంస్థ 90శాతం వాటాకింద సాఫ్ట్ వేర్ ను పెట్టుబడి పెడితే, ఆ సాఫ్ట్ వేర్ నేర్చుకున్న యువతకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంటుంది. తమ సాఫ్ట్ వేర్ ప్రపంచవ్యాప్తంగా పాపులర్ కావాలన్న ఆలోచనతోనే సిమెన్స్ సంస్థ క్యాష్ ఇన్ కైండ్ పద్ధతిలో పనిచేయడానికి ముందుకొచ్చింది. సిమెన్స్ సంస్థ సాఫ్ట్ వేర్ ప్రకారం యువతకు శిక్షణ ఇవ్వడానికి డిజైన్ టెక్ సంస్థ నాడు రాష్ట్రవ్యాప్తంగా 40 విశ్వవిద్యాలయాలు ఎంపికచేసి వాటిలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణాకేంద్రాలు నెలకొల్పింది. దానిలో భాగంగా డిజైన్‌టెక్ సంస్థ శిక్షణా కేంద్రాల్లో ఇతర పరికరాల సరఫరా కోసం స్కిల్లర్ సంస్థతో భాగస్వామ్యం పెట్టుకుంది. డిజైన్‌టెక్ తో సంప్రదింపులు జరిపిన స్కిల్లర్ సంస్థ మరికొన్ని కంపెనీలతో వ్యాపార వ్యవహారాలు నడిపితే, ఆ కంపెనీలను ఈ ప్రభుత్వం షెల్ కంపెనీలు అంటోంది. ప్రభుత్వంతో ఎలాంటి సంబంధాలు లేకుండా వేరే సంస్థతో కార్యకలాపాలు సాగించిన స్కిల్లర్ సంస్థకు, దానితో కలిసిన పనిచేసిన ఇతర సంస్థలకు, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎలా సంబంధం ఉంటుందో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వమే చెప్పాలని అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

వైసీపీ సర్కార్, సీఐడీ ఆరోపిస్తున్నట్లు శిక్షణా కేంద్రాల్లో పరికరాలు, సాఫ్ట్ వేర్ లేకపోతే ఇదే ప్రభుత్వం శరత్ అసోసియేట్స్ సంస్థతో ఫిజికల్ వెరిఫికేషన్ ఎందుకు చేయించలే దు? కేంద్రప్రభుత్వ సంస్థ సీఐటీడీ ఇచ్చిన వ్యాల్యుయేషన్ సర్టిఫికెట్‌ను ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు? ఇలా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తో ముడిపడిన అనేక ప్రధాన అంశాలను పక్కనపెట్టి, కేవలం ఎవరో ఒక అధికారి నోట్ ఫైల్లో రాసిన దాన్ని పట్టుకొని చంద్రబాబు చెబితేనే డబ్బులు విడుదల చేశారంటూ ఆయన్ని అరెస్ట్ చేయడం దుర్మార్గం కాదా అని అశోక్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టీడీపీ శ్రేణులు ఆగ్రహిస్తే ఏపీ మరో మణిపూర్ అయ్యేది

అమరావతిలో వేయని ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ పేరుతో తప్పు చేశారని మరో అభియోగం మోపుతున్నారు. అలానే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఇలా ఒక దాని తర్వాత మరోదాన్ని తెరపైకి తెస్తూ ఈప్రభుత్వం, ముఖ్యమంత్రి తమ పతనాన్ని తామే కోరి తెచ్చుకుంటున్నారు. ఈ ప్రభుత్వం కింద పనిచేస్తున్న సీఐడీ రిమాండ్ రిపోర్ట్ లోనే చాలా తేడా ఉంది. ఒకపేజీలో ఒకలా.. మరోపేజీలో మరోలా పొంతనలేని అంశాలు ప్రస్తావించారు. వివేకా హత్యకేసులో ముద్దాయి అయిన అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య వస్తుందా? మరి ఏ తప్పూ చేయని చంద్రబాబుని జైల్లో పెట్టినందుకు టీడీపీ శ్రేణులు ఆగ్రహిస్తే ఏపీ మరో మణిపూర్ అయ్యేది. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే పార్టీ కాబట్టే టీడీపీ సంయమనంతో వ్యవహరిస్తోంది. జగన్ రెడ్డి అవినీతికి సహకరించి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఎలాగైతే జైలుకెళ్లారో, చంద్రబాబు విషయంలో తప్పుచేసిన వారికి టీడీపీ ప్రభుత్వం రాగానే అంతకు రెట్టింపు దండన ఉంటుంది. చంద్రబాబు గెలుపును ఆపడం.. ప్రజా జీవితం నుంచి ఆయన్ని విడదీయడం ఎవరితరం కాదు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపపడితే మంచిది. లేకుంటే మరలా చిప్పకూడు తినడం ఖాయం అని అశోక్ బాబు హెచ్చరించారు.

## చంద్రబాబు గురించి బొత్స మాట్లాడటం సిగ్గుచేటు : ద్వారపురెడ్డి జగదీశ్

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు డబ్బులు కొట్టేశాడని చెప్పడం ఆయన మిడిమిడి జ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్ మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాలకు షెల్ కంపెనీలు.. క్విడ్ ప్రోకో.. మనీ ల్యాండరింగ్ వంటి పదాలను పరిచయం చేసింది జగన్ రెడ్డే. వోక్స్ వ్యాగన్ కంపెనీ వ్యవహారంలో వశిష్ట వాహన్ అనే ఫేక్ కంపెనీ సృష్టించి ప్రభుత్వసొమ్ము (ప్రజల సొమ్ము) రూ.13 కోట్లు దుర్వినియోగం చేసిన ఘనత బొత్స సత్యనారాయణది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నందున ఆ కేసు నుంచి ఆయన తప్పించుకోగలిగారు. నాడు ఆయనపై తీవ్రమైన ఆరోపణలు వస్తే చాలా తేలిగ్గా వాటిని కొట్టిపారేశారు. అందులో నిందితుడుగా ఉండాల్సిన బొత్స, నాటి ప్రభుత్వ దయతో సాక్షిగా ఉండి బయటపడ్డాడు. అలాంటి బొత్స నేడు చంద్రబాబుపై నిందలు వేయడం నిజంగా సిగ్గుచేటు. నేడు చంద్రబాబుకి మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయంటే దానికి కారణం.. ఆయనపై తెలుగు ప్రజలకు ఉన్న నమ్మకం. దుర్మార్గపు ఆలోచనతో అబద్ధాన్ని నిజం చేయాలని వైసీపీ ప్రభుత్వం, జగన్ రెడ్డి ఎంతగా ప్రయత్నించినా, అంతిమ విజయం ధర్మానిదే. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగితే దానికింద నెలకొల్పిన 40 శిక్షణా కేంద్రాల్లో పరికరాలు, సాఫ్ట్ వేర్ ఎలా వచ్చాయి? 2లక్షలకు పైగా యువత శిక్షణ ఎలా పొందారు? రాష్ట్ర పాలకులు రాజ్యాంగ వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఈనాడు అధికారంలో ఉన్నామని అహంకారంతో విర్రవీగే జగన్ రెడ్డి అండ్ కంపెనీ భవిష్యత్ లో చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయమని జగదీశ్ స్పష్టం చేశారు.

---

### ఓటు పోటు తప్పదు జగన్ రెడ్డి

# బాబుపై జగన్ కుట్రలును ప్రజలే తిప్పి కొడతారు

పామర్రు (చైతన్యరథం): కుట్రలు, కక్షలతో రగిలిపోతున్న జగన్ రెడ్డికి ఓటు పోటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ పామర్రు ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. చంద్రబాబుపై జగన్ రెడ్డి కుట్రలు పటాపంచలై ఆయురారోగ్యాలతో బయటకు రావాలని కోరుతూ పామర్రు మండలం కొమరవోలు గ్రామంలోని శివాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు రెండు కిలోమీటర్ల మేర ప్రమిదలతో పాదయాత్ర చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సుస్థిరాభివృద్ధి చంద్రబాబుతోనే సాకారం అవుతుంది. ప్రజలంతా బ్రింగ్ బాబు బ్యాక్ అనే నినాదాలతో చంద్రబాబు పాలన కోరుకుంటున్నారు. దైవం ఆశీస్సులు, ప్రజల ఆదరణ చంద్రబాబుకి పుష్కలంగా ఉన్నాయి. జగన్ రెడ్డి అనే నియంత పాలనకు చరమగీతం పాడి.. చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం ఏర్పడటం కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు అని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, బచ్చుల బోసు, మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మచిలీపట్నం పార్లమెంటు తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, గ్రామ సీనియర్ నాయకులు కాకరాల హరిబాబు, గొట్టిపాటి లక్ష్మీ దాస్, కోనేరు వేణు, గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, పొట్లూరి నాగబాబు, రవీంద్ర, మోటోరి సుబ్రమణ్యం, పొట్లూరి బలరాం, పొట్లూరి రాజా, మనోజ్ జేజి, పొట్లూరి శివయ్య, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పానుగంటి సందీప్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కేదరాశిపల్లి శ్రీనివాస్, మైనేని ఇందిరా, గుత్తికొండ పద్మజ, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పామర్రు మండలం కొమరవోలు గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన వర్ల కుమార్ రాజా

# టీడీపీ తరుపున జగన్ రెడ్డికి దశమ బెయిల్ వార్షికోత్సవ శుభాకాంక్షలు..!

## టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఎద్దేవా

- ఈ ఘనతను గుర్తించి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేయాలని జగన్ రెడ్డి తరుపున దరఖాస్తు చేశాను
- ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని తాడేపల్లి ప్యాలెస్‌లో సంబరాలు చేసుకుంటున్న వైసీపీ శ్రేణులు
- దశమ బెయిల్ వార్షికోత్సవంపై అసెంబ్లీలో టీడీఎల్పీ తీర్మానం ప్రవేశపెట్టాలనుకుంటోంది
- వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా చర్చలో పాల్గొని వారి అభిమాన నాయకుడు జగన్ రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందించాలి
- కోర్టులను తప్పించుకొని ఎక్కువకాలం బెయిల్ పై ఉండటం ఎలాగో వివరిస్తూ ఒక పుస్తకం రాస్తే అది నేరసామ్రాజ్యానికి దిక్సూచిగా ఉంటుంది



అమరావతి చైతన్యరథం: నేడు జగన్ రెడ్డి జీవితంలో అత్యంత ముఖ్యమైన, సంతోషకరమైన రోజు.. సరిగ్గా పది సంవత్సరాల క్రితం ఇదే రోజు (సెప్టెంబర్ 23, 2013) ఆయనపై ఉన్న 11 సీబీఐ కేసులకు సంబంధించి న్యాయస్థానాల నుంచి బెయిల్ పొందారు.. నేటితో (సెప్టెంబర్ 23, 2023) బెయిల్ పొంది పది సంవత్సరాలు పూర్తి అవుతోంది.. అలాంటి ఈ రోజు ముఖ్యమంత్రికి ఎప్పటికీ గుర్తుంటుంది.. కోర్టు బెయిల్‌పై దర్జాగా జీవిస్తూ 10 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పదవ బెయిల్ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక కాలం కోర్టు బెయిల్ పై జీవిస్తున్న వ్యక్తిగా జగన్ రెడ్డి సరికొత్త రికార్డు నెలకొల్పాడు.. అందుకు కచ్చితంగా ఆయన పేరుని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేయాలన్నారు.

దేశంలో మరే నేరస్థుడు ఇంతకాలం బెయిల్ పై ఉండి ఉండరు. ఆర్థికపరమైన నేరాలైనా, ఇతర నేరాలైనా వేటిలోనూ ఎవరూ పదేళ్లపాటు బెయిల్ పై బయట ఉన్నది లేదు. అంతటి ఘనత, గొప్ప అవకాశం ప్రముఖ ఆర్థిక నేరస్థుడైన జగన్ రెడ్డికి మాత్రమే దక్కింది. ఇంత చాకచక్యంగా అత్యంత నేర్పరితనంతో న్యాయస్థానాల నుంచి తప్పించుకుంటూ, పదేళ్లు బెయిల్‌పై బయట ఉండి రాజభోగాలు అనుభవించిన జగన్ రెడ్డిని అభినందించడానికి మనసు రాకపోయినా అభినందనలు తెలియచేస్తున్నాం. తమ నాయకుడు సాధించిన ఈ విజయానికి ఎంతో సంతోషంతో వైసీపీ శ్రేణులు ఉదయం నుంచే తాడేపల్లి ప్యాలెస్ లో సంబరాలు మొదలెట్టారు. మరోపక్క జగన్ రెడ్డి సతీమణి భారతిరెడ్డి మంచి జీడిపప్పు, కిస్ మిస్ దట్టించి రుచికరమైన పాయసం చేసి, వచ్చిన వారందరికీ వడ్డిస్తున్నారని తెలిసింది. ఈ రోజు సాయంత్రం ఈ సందర్భంగా తాడేపల్లి ప్యాలెస్ లో ఘనమైన విందు ఏర్పాట్లు చేసినట్టు సమాచారం. పదేళ్ల బెయిల్ పండగను ఘనంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతోనే ముందుచూపుతో 23వ తేదీ కలిసి వచ్చేలా అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు జగన్ రెడ్డి ప్లాన్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారు కనక, వారితో తను సాధించిన ఈ ఘనకార్యాన్ని పంచుకుంటూ దశమ బెయిల్ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడానికి పక్కా ప్రణాళికలు వేశాడు జగన్‌రెడ్డి అని పట్టాభి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి పెట్టిన మెయిల్‌లోని వివరాలు..

జగన్ రెడ్డి సాధించిన ఈ ఘనతను గుర్తించాలని కోరుతూ ఆయన తరుపున మేమే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి దరఖాస్తు కూడా చేశాం. నేనే స్వయంగా ఈరోజు ఉదయం జగన్ రెడ్డి తరుపున ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి ఒక మెయిల్ ద్వారా దరఖాస్తు చేస్తూ, వారి పేరున The longest period by any individual to live on court bail అను రికార్డ్ ను నమోదు చేయాలని కోరాను. తెలుగుదేశం వాళ్లు ఎప్పుడూ తాను చేస్తున్న అవినీతి అక్రమాలను ఆధారాలతో సహా బయటపెడుతూ ప్రజలముందు తనను దోషిగా నిలబెడుతున్నారని బాధపడే జగన్ రెడ్డి.. నేడు మేం వారిపేరును 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో నమోదు చేయించడానికి చేస్తున్న ఈ కృషి గురించి విని తప్పక సంతోషిస్తారని పట్టాభి చమత్కరించారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ముఖ్య మంత్రి జగన్ రెడ్డి సాధించిన ఘనకార్యాన్ని గుర్తించి, ఆయన పేరున తప్పక రికార్డ్ నమోదు చేసి, ప్రశంసాపత్రాన్ని అందచేస్తారన్న విశ్వాసం మాకుంది. మేము పంపిన దరఖాస్తుని ఆమోదించి అతి త్వరలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు స్వయంగా తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చేసి, జగన్ రెడ్డి సాధించిన ఈ రికార్డ్ సర్టిఫికెట్ ను మంచి ఫ్రేము కట్టించి ప్రదానం చేయాలని కోరుకుంటున్నాను. జగన్ రెడ్డి తన జీవితంలో నేటివరకు ఎక్కడా ఎటువంటి సర్టిఫికెట్లు అందుకున్న దాఖలాలు లేవు. కనీసం ఆయన విద్యార్హతలు ఏమిటో.. వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు తీసుకున్నారో లేదో కూడా తెలియదు. కానీ ఇప్పుడు మా ప్రయత్నం ఫలించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు తనకు సర్టిఫికెట్ అందించాక, జగన్ రెడ్డి దాన్ని పెద్దపెద్ద ఫ్రేములు కట్టించి, తన ప్యాలెస్‌లు, కార్యాలయాల్లో, ఇంకా గొప్పగా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెట్టాలని సూచిస్తున్నాం. అప్పుడే దేశంలోనే అత్యధిక కాలం బెయిల్ పై జీవిస్తున్న వ్యక్తిగా జగన్ రెడ్డి సాధించిన ఈ ఘనత ప్రపంచమంతా తెలుస్తుంది.

నేటివరకు నేను ఏ రోజు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రితో ఫోటో దిగిన సందర్భం లేదు. కానీ జగన్ రెడ్డికి ఇండియా బుక్ రికార్డ్స్ వారు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న సందర్భంలో మాత్రం జగన్ రెడ్డి పక్కన నేను కూడా ఉండి ఫోటో దిగాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే వారికి సర్టిఫికెట్ దక్కడంలో నా పాత్ర కూడా ఉంది కనుక, ఆయనే స్వయంగా నన్ను తాడేపల్లి ప్యాలెస్ కు ఆహ్వానించి, అటువంటి అవకాశం కల్పిస్తారని భావిస్తున్నాను. మరుసటి రోజు ఆ ఫోటోతో కూడిన వార్త కచ్చితంగా సాక్షి దినపత్రిక లో బ్యానర్ ఐటమ్ గా మారి ప్రచురింపబడాలన్న కోరిక కూడా నాకు ఉందని పట్టాభి ఎద్దేవా చేశారు.

### చంద్రబాబు, లోకేశ్ సాధించిన పురస్కారాలు, సర్టిఫికెట్లు ఇవీ...

1. గతంలో చంద్రబాబునాయుడిని ఇండియన్ ఆఫ్ ది మిలీనియంగా గుర్తించారు.
2. టైమ్స్ ఏషియా గ్రూప్ వారు సౌత్ ఏషియన్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రశంసించారు.
3. వరల్డ్ ఎకనమిక్ ఫోరం తన డ్రీమ్ కేబినెట్లో చంద్రబాబుకి అవకాశం కల్పించింది.
4. లోకేశ్ స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీ నుంచి సర్టిఫికెట్ పొందారు. ఇలా చంద్రబాబు, లోకేశ్ లు ప్రపంచవ్యాప్తంగా అనేక ఘనతలు సాధిస్తే, అటువంటివి జగన్ రెడ్డికి ఏమీ లేకపోవడం వలన కనీసం ఈ బెయిల్ ఘనకార్యాన్ని అయినా, ఒక సర్టిఫికెట్ రూపంలో వారికి దక్కేలా చేయాలని మేము ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో దరఖాస్తు చేయడం జరిగిందని పట్టాభి అన్నారు.

### జగన్ రెడ్డిని అభినందిస్తూ అసెంబ్లీ, మండలిలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టాలి

జగన్ రెడ్డి తన బెయిల్ జీవితాన్ని 10ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో శాసన సభలో, మండలిలో ఆయన్ని అభినందిస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని తెలుగుదేశం పార్టీ పక్షాన మేం కోరుకుంటున్నాం. మేము చేస్తున్న ఈ ప్రతిపాదనకు వైసీపీ వారు కూడా స్వాగతించి మద్దతిస్తారని ఆశిస్తున్నాం. నిజంగా ఆ పనిచేస్తే నేడు శాసనసభ, మండలి సమావేశాలు బాయ్‌కాట్ చేసిన టీడీపీ సభ్యులు కూడా ఉభయ సభలకు హాజరై ముఖ్యమంత్రిని అభినందించి, ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింప చేయడానికి సహకరిస్తారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉభయసభలు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చి అభినందించాలని కోరుతున్నామని పట్టాభి అన్నారు.

### స్పీకర్ తమ్మినేని ఇప్పటికైనా మేం యూజ్ లెస్ ఫెలోస్ కామని గుర్తించాలి

మమ్మల్ని యూజ్ లెస్ ఫెలోస్ అని తిట్టే స్పీకర్ తమ్మినేని సీతారామ్ ఇప్పటికైనా మా మంచితనం గుర్తించాలి. ఏ వైసీపీ నేత, కార్యకర్త చేయని గొప్ప ఆలోచన మా పార్టీ తరుపున మేం చేశామని ఇప్పటికైనా స్పీకర్ తెలుసుకోవాలి. మేం చెప్పినట్టు జగన్ రెడ్డి పదేళ్ల బెయిల్ వార్షికోత్సవంపై స్పీకర్ తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి సహకరించాలని కోరుతున్నాం. ఆయన చేతుల మీదుగా ఇంతటి చారిత్రాత్మక తీర్మానం, రాష్ట్రచరిత్రలో మరే వ్యక్తి గతంలో కానీ, భవిష్యత్‌లో కానీ దక్కించుకోనటువంటి ఒక అరుదైన తీర్మానాన్ని ఆమోదింపచేయాలని అభిలషిస్తున్నామని పట్టాభి అన్నారు.

### జగన్ రెడ్డి ఒక పుస్తకం రాస్తే అది నేర సామ్రాజ్యానికి దిక్సూచిలా ఉంటుంది

జగన్ రెడ్డి తన దశమ బెయిల్ వార్షికోత్సవం సందర్భంగా గత పదేళ్లుగా తాను న్యాయస్థానాలను, ఇతర వ్యవస్థలను ఏ రకంగా ఏమార్చి బెయిల్ పై జీవించగలిగాడో, దానికి తాను ఉపయోగించిన కిటుకులేంటో నేరప్రపంచానికి తెలియచేస్తూ కచ్చితంగా ఒక పుస్తకం రాయాలి. ఎందుకంటే మనదేశంలో నేటివరకు మరే నేరస్థుడు కూడా ఇంత చాకచక్యంతో కోర్టుల్ని తప్పించుకుంటూ ఇంతకాలం బెయిల్ పై బయట జీవించలేదు. జగన్ రెడ్డి సాధించిన ఈ ఘనకార్యం దేశవ్యాప్తంగా ఉన్న నేరస్థుల్ని ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఇది జగన్ రెడ్డికి ఎలా సాధ్యమైందని నేర సామ్రాజ్యం మొత్తం ముక్కున వేలేసుకుంటోంది. ఈ ఘనకార్యం సాధించడం వెనక ఉన్న రహస్యాలు ఏమిటో తెలుసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. తన తోటి ఖైదీ మిత్రబృందానికి ఎంతగానో ఉపయోగపడే ఈ పుస్తకం జగన్ రెడ్డి తప్పనిసరిగా రాయాలని పట్టాభి అభిలషించారు.

### జగన్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి

కొన్ని వేలకోట్ల అవినీతికి పాల్పడి, అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా ఉండి, 16 నెలలు జైలు జీవితం అనుభవించి పది సంవత్సరాలుగా, కోర్టుల్ని తప్పించుకుంటూ బెయిల్ పై బతుకుతూ, గత నాలుగున్నర సంవత్సరాలుగా అనేక కుంభకోణాలకు పాల్పడి వేలకోట్లు మింగి ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి, తనకు ఏం అర్హత ఉందని నేడు చంద్రబాబునాయుడి లాంటి మచ్చలేని నాయకుడిపై అవినీతి నిందారోపణలు చేసి ప్రపంచానికి నీతి పాఠాలు వల్లెవేస్తున్న జగన్ రెడ్డి ఈ రోజైనా ఆత్మపరిశీలన చేసుకోవాలి. కోర్టుల విచారణకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న తనకు చంద్రబాబు గురించి, అవినీతి గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన తెలుసుకుంటే మంచిది. ఈ రోజైనా ఒక్కసారి ఆయన అద్దం ముందు నిలబడి, ఆయన్ని ఆయన ప్రశ్నించుకుంటే మళ్లీ ఎప్పుడూ భవిష్యత్ లో అవినీతిపై ఇతరులకు పాఠాలు చెప్పే సాహసం చేయరని పట్టాభిరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డికి బెయిల్ దశమ వార్షికోత్సవ శుభాకాంక్షలు: రఘురామ



న్యూఢిల్లీ: ఈరోజు (సెప్టెంబర్ 23) వైసీపీ నేతలు సంబరాలు చేసుకునే రోజు... జగన్ బెయిల్‌పై బయటకు వచ్చి పదేళ్లు పూర్తి అయ్యాయని ఆ పార్టీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. శనివారం ఆయన ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడుతూ.. "43 వేల కోట్ల అవినీతి కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై రావడం నిరంతరం అలాగే కొనసాగేలా చూసుకుంటుండడం చాలా గొప్ప విషయం. సీబీఐ కోర్టుకు కూడా హాజరుకావాల్సిన అవసరం లేదని జగన్ ఆర్డర్ తెచ్చుకున్నాడు. ఇంత ఘనత వహించిన సీఎం జగన్‌కు శుభాకాంక్షలు. వ్యవస్థలను వివస్త్రను చేసి ఆడుకుంటున్న మా నాయకుడు గొప్పవాడు. కాంగ్రెస్ నేత ఉండవల్లి అరుణ్‌కుమార్ స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఇసుక కుంభకోణం డబ్బు మొత్తం లోటస్‌పాండ్‌కు వెళ్తుందని గతంలో ఉండవల్లి చెప్పారు. రాష్ట్రంలో జరుగతున్న మద్యం, ఇసుక, మైనింగ్ అన్నింటిలో జరుగుతున్న అవినీతిపై ఉండవల్లి పిటిషన్ వేయాలి. ఆయనకు కావాల్సిన సమాచారం నేను ఇస్తాను. ఉండవల్లి మాటలు ప్రజలు తప్పుగా అర్థం చేసుకోవద్దు. అందుకే ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఉండవల్లి త్వరగా పిటిషన్ వేస్తారని అనుకుంటున్నా. వివేకానందరెడ్డి కేసులో అజయ్ కల్లం వాయిస్ సైతం రికార్డ్ చేశారు. ఇప్పుడు పిటిషన్ వేస్తే సమయం వృథా చేయడం తప్ప ఏమీ లేదు. అక్టోబర్ 11వ తేదీన పిటిషన్ విచారణకు రాబోతుంది. ఎం అవుతుందో చూడాలని ఎంపీ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.



### చంద్రబాబుని శాశ్వతంగా జైల్లోనే ఉంచాలనుకుంటున్న

# పాలకుల కుట్రలు నెరవేరవు: జవహర్

-వాస్తవాలు కోర్టుల ముందు పెట్టకుండా సీఐడీ ఎందుకు దుష్ప్రచారం చేస్తోంది?

-ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా అన్యాయంగా ఒకరిని రిమాండ్‌కు పంపడం దేశచరిత్రలో ఎన్నడూ జరగలేదు

-సత్యాన్ని వధించి, ధర్మాన్ని చెరపట్టిన ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తాత్కాలిక ఆనందం పొందుతున్నారు

-సీఐడీ చీఫ్ సంజయ్ తాను నమ్మే దైవం సాక్షిగా వాస్తవాలు బయటపెట్టగలరా?



అమరావతి చైతన్యరథం: కారుకూతలు కూయడంలో మంత్రి కారుమూరి మంచి సిద్ధహస్తుడని, జగన్ రెడ్డి విసిరే బిస్కట్లు బాగా వంట పట్టించుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఉపముఖ్యమం త్రిగా ఏనాడూ తన విధులు, హక్కుల గురించి మాట్లాడింది లేదని, ఆయన నోటిని అదుపులో పెట్టుకోకపోతే కాలగర్భంలో కలిసిపోయే వారిలో ముందుంటారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కేఎస్ జవహర్ హెచ్చరించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై మాట్లాడే వైసీపీ నేతలు, మంత్రులంతా ఒక్కసారి ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా ఒక వ్యక్తిని నిర్బంధించిన వైనం, దానిపై డిఫెన్స్ చేసుకునే అవకాశం కూడా సదరు వ్యక్తికి ఇవ్వని తీరుపై ఆలోచించుకుంటే మంచిదని హితవు పలికారు. అన్యాయంగా ఒకరిని రిమాండ్‌కు పంపడం బహుశా దేశచరిత్రలో ఇంతవరకు జరిగి ఉండదు. చంద్రబాబు వయసుకు, ఆయన అనుభవానికి, ఆయన చేసిన మంచికి గౌరవం ఇవ్వకుండా ఆయన్ని ఇబ్బందిపెడుతున్న వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ను చంద్రబాబు కేబినెట్‌కు తెలియకుండా నెలకొల్పారని అదొక నేరమని ఈ ప్రభుత్వం చెబుతోంది. కార్పొరేషన్ ప్రతిపాదన ఫైల్ అధికారుల ముందు పెట్టి, జీవోలు ఇచ్చి, తరువాత కేబినెట్లో రాటిఫికేషన్ చేద్దామని రాస్తే దానిపై సంతకం పెట్టారు..ఇదే నిజం. అదే ఫైల్లో అప్పటి విద్యాశాఖ కార్యదర్శి నీలం సహానీ, ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్ కల్లం రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావులు కూడా సంతకాలు పెట్టారు. ఫైల్ వచ్చిందిగానీ, దానిపై రాటిఫికేషన్ జరగలేదని కిందిస్థాయి అధికారులు చెప్పినా, నీలం సహానీ, అజయ్ కల్లం రెడ్డి, ఐవైఆర్ కృష్ణారావులు పట్టించుకోలేదనేది వాస్తవం. అయినా వారిని ప్రశ్నించరు..శిక్షించరు. వారిని వదిలేసి కేవలం అప్పటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడిని మాత్రమే ఎందుకు నిందితుడిగా పెట్టారో వైసీపీ ప్రభుత్వం చెప్పాలి. అనాటి ఫైళ్లు సీఐడీ ఎందుకు కోర్టు ముందు ఉంచడం లేదో కూడా చెప్పాలని జవహర్ డిమాండ్ చేశారు.

తన మనుషులని పెట్టి అడ్వాన్స్‌గా రూ.370 కోట్లు విడుదల చేసి, కోట్ల కుంభకోణానికి చంద్రబాబు కుట్రపన్నారని మరో అభియోగం మోపారు. దాన్నే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అదే నిజమైతే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో మనీ ల్యాండరింగ్ చట్టం సెక్షన్ 50కింద వాంగ్మూలమిచ్చిన అప్పటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి ప్రేమచంద్రారెడ్డి కార్పొరేషన్ అమలుకు అవసరమైన రూ.370 కోట్లు తానే విడుదల చేశానని చెప్పాడు. ఆర్థికశాఖకు చెప్పి అన్ని శిక్షణా కేంద్రాల్లో కేంద్రప్రభుత్వ సంస్థ సీఐటీడీతో మదింపు చేయించానని చెప్పాడు. తన రిటైర్‌మెంట్ తర్వాత బాధ్యతలు చేపట్టిన అధికారులు పర్యవేక్షణకు బాధ్యులని కూడా ఆయన చెప్పారు. నిధుల చెల్లింపునకు సంబంధించిన ఫైల్ ఉన్నా..దానిలోని విషయాలు సీఐడీ పట్టించుకోదు. అలానే ప్రేమ చంద్రారెడ్డిని విచారించదు. కేవలం చంద్రబాబునాయుడే బాధ్యుడని మూర్ఖంగా వాదిస్తోందని జవహర్ విమర్శించారు.

ఆర్థికశాఖ అధికారులు వద్దని మొత్తుకున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు బలవంతంగా నిధులు విడుదల చేయించారు.. టీడీపీ కోసమే ఇలా జరిగిందని అప్పటి ఆర్థిక శాఖ కార్యదర్శి సునీత చెప్పింది అనేది మరో ఆరోపణ. ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన చర్చలో అధికారులందరం మాట్లాడుకొని కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను సమర్థవంతంగా అమలుచేయాలని దానికి అవసరమైన నిధులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు తెలిపారు. ఇదే విషయం ఆయన గతంలో సీఐడీ విచారణలోకూడా చెప్పారు. దీనికి సంబంధించిన కాగితాలు కూడా సీఐడీ వద్ద ఉన్నాయని కృష్ణారావు చెప్పారు. నిధుల విడుదలకు ముందు సిమెన్స్ సంస్థతో వ్యక్తిగతంగా చర్చించి, పీ.వీ.రమేశ్ ఆరు సూచనలు చేసి, రెండు విడతలుగా నిధులు విడుదల చేస్తామని ఒప్పుకున్నారు. ఆ విషయం స్వయంగా ఫైల్లో కూడా రాశారు. రెండో విడత నిధుల విడుదల గురించి ప్రేమచంద్రారెడ్డి కోరినప్పుడు పీ.వీ.రమేశ్ చెప్పిన షరతులపై సునీత ప్రశ్నిస్తే ప్రేమచంద్రారెడ్డి సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఈ వ్యవహారానికి సంబంధించిన కాగితాలు అన్నీ ఏసీబీ కోర్టుకు సీఐడీ సమర్పించిందని జవహర్ తెలిపారు.

**పేర్నినాని కావాలనే జగన్ రెడ్డిని అభాసుపాలు చేసేలా మాట్లాడుతున్నాడు**

సిమెన్స్ సంస్థ పేరు బాగుందని చంద్రబాబు వారితో సంప్రదించకుండానే బోర్డు పెట్టారని ఏదేదో మాట్లాడుతున్న పేర్నినానికి బందరుకు, మచిలీపట్నానికి తేడా తెలియదు. జగన్ రెడ్డిని ఎంత నాశనం చేయాలో..ఏ విధంగా అల్లరి చేయాలో అన్నీ నాని చేస్తున్నాడు. పేర్ని నాని స్పృహలో ఉండే మాట్లాడుతున్నాడా? జగన్ రెడ్డిని అభాసుపాలు చేయాలన్న ధోరణితోనే పేర్నినాని మాట్లాడుతున్నట్టు ఉంది. అలానే సిమెన్స్ గ్లోబల్ సంస్థ వారు సిమెన్స్ ఇండియా సంస్థతో తమకు సంబంధంలేదని ఉత్తరం రాశారని సీఐడీ చీఫ్ సంజయ్ చెబుతున్నారు. సంజయ్‌కు తాను నమ్మే దేవుడిపై విశ్వాసం ఉందా? తోటివారి విషయంలో అబద్ధపు సాక్ష్యాలు చెప్పకూడదన్న బైబిల్ నిబంధన ను సంజయ్ విస్మరించడం బాధాకరమని జవహర్ అన్నారు.

**బుగ్గన వ్యాఖ్యలు ఆయనలోని ఫ్రస్టేషన్‌కు నిదర్శనం...**

సిమెన్స్ సంస్థ చేసుకున్న 90 : 10 నిష్పత్తిపై ఆర్థిక మంత్రి బుగ్గన మతిలేకుండా మాట్లాడుతున్నాడు. బుగ్గనకు మద్యం అమ్మకాలు తాకట్టుపెట్టి అప్పులు తేవడం.. కేంద్రఆర్థికమంత్రిని ఒప్పించి అప్పులు తేవడం... ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయడం.. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలు ఆపడం బాగా తెలుసు. ఆర్థికశాఖ మంత్రిగా చేయనని చెప్పి పారిపోదామనుకున్న బుగ్గనకు జగన్ రెడ్డి బలవంతంగా అ శాఖ బాధ్యతలు అప్పగించి చూడాల్సిందే అని వార్నింగ్ ఇచ్చాడు. దాంతో తనలోని ఫ్రస్టేషన్‌ను బుగ్గన ఇలా సంబంధంలేని వ్యాఖ్యలతో కప్పిపుచ్చుకుంటున్నాడని జవహర్ అన్నారు.

సిమెన్స్ అధిపతిగా ఉన్న వ్యక్తి గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి ఇచ్చిన వాంగ్మూలం కూడా కోర్టు ముందు పెట్టకుండా వాస్తవాలు దాచి సీఐడీ దుష్ప్రచారం చేస్తోంది. ఆదాయపు పన్ను శాఖ నుంచి చంద్రబాబుకి వచ్చిన నోటీసులపై కూడా రాష్ట్రప్రభుత్వం కట్టుకథలు అల్లుతోంది. చంద్రబాబు వద్ద పీఏగా పని చేసిన శ్రీనివాస్ అనారోగ్య కారణాలతో అమెరికాకు వెళ్తే, దానిపై కూడా విషప్రచారం చేశారు. సీఐడీకి తాను అమెరికా వెళు న్నట్టు చెప్పినా, చెప్పలేదని దుష్ప్రచారం చేయడం ఇంకో పెద్ద తప్పు. ఇవన్నీ చూస్తే చంద్రబాబుని శాశ్వతంగా జైల్లోనే ఉంచాలనే కుట్రలో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఉందని అర్థమవుతోంది. పాలకుల కుట్రలు, కుతంత్రాలు ఎప్పటికీ నెరవేరవు.

సత్యాన్ని వధించి, ధర్మాన్ని చెరపట్టిన ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తాత్కాలిక ఆనందం పొందవచ్చు. తెలుగుదేశానికి సంక్షోభాలు కొత్తకాదు. ఇలాంటి సమయాల్లో కార్యకర్తలు మరింత కసితో పనిచేస్తారు. వారే ముందుండి పార్టీని నడిపిస్తారు గానీ ఎక్కడా వెనకడుగు వేయరు. చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారు.. అప్పటివరకు ప్రజలు టీడీపీకి అండగా ఉండాలని జవహర్ కోరారు.

---

### చంద్రబాబు అరెస్ట్‌ను కేసీఆర్ ఖండించాలి..

## రేపు నిరాహారదీక్ష చేస్తున్నా.. భువనేశ్వరిని కలుస్తా: మోత్కుపల్లి



హైదరాబాద్: ఒక ప్రజాస్వామ్యవాదిగా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను కేసీఆర్ ఖండించాలని తెలంగాణ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. చంద్రబాబు హయాంలో కేసీఆర్ మంత్రిగా చేశారని... రాజకీయాలను పక్కన పెట్టి అరెస్ట్ పై కేసీఆర్ స్పందించాలని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఒక మనిషిగా మారాలని చెప్పారు. నేను బటన్ నొక్కి రాజ్యమేలుతా నంటున్నాడని... బటన్ నొక్కి ఎంత మందికి మేలు చేశాడని ఎద్దేవా చేశారు. గతంలో జైల్లో ఉన్న జగన్ గెలిచాడని, ఇప్పుడు జైల్లో ఉన్న చంద్రబాబు గెలుస్తారని చెప్పారు. ప్రజలు దయగల వారని చెప్పారు. శనివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ లో మోత్కుపల్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ పై విమర్శలు గుప్పించారు.

ఏ ఆధారాలు లేకపోయినా, ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశావని మోత్కుపల్లి మండిపడ్డారు. రాత్రి పూట ఒక దొంగ మాదిరి పోలీసులు తీసుకెళ్లేంత స్థితిలో చంద్రబాబు ఉన్నారా? ఇలా అరెస్ట్ చేసినందుకు మీకు సిగ్గుగా లేదా? అని ప్రశ్నించారు. రెండు, మూడు రోజులలో రాజమండ్రికి వెళ్లి నారా భువనేశ్వరిని పరామర్శిస్తానని... ములాఖత్ అవకాశం వస్తే జైల్లో చంద్రబాబును కలుస్తానని మోత్కుపల్లి చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తాను ఆదివారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నానని తెలిపారు. చంద్రబాబుకు క్షమాపణ చెప్పి, తప్పును సరిచేసుకోవాలని జగన్‌కు సూచించారు. మీటింగుల్లో జగన్ మాట్లాడుతూ నేను మీ బిడ్డను అంటాడని... ఎవరి బిడ్డవు నీవు? అని మోత్కుపల్లి ప్రశ్నించారు. ఎస్సీలను చంపుతు న్నావు కాబట్టి నీవు ఎస్సీల బిడ్డవు కావు, రాజధానిని చంపేశావు కాబట్టి ప్రజల బిడ్డవు కావు, అమ్మను ఇంటి నుంచి వెళ్ళగొట్టావు కాబట్టి అమ్మ బిడ్డవు కావు.. ఎవరి బిడ్డవయ్యా నీవు? అని ఎద్దేవా చేశారు.

జైల్లో దోమలు కుడుతున్నాయని నిన్న వర్చువల్ గా జడ్జికి చంద్రబాబు చెప్పారని... అదే జైల్లో దోమలు కుట్టి, డెంగీ వచ్చి రిమాండ్ ఖైదీ చనిపోయాడని మోత్కుపల్లి చెప్పారు. జైల్లో చంద్రబాబుకు ఏమైనా అయితే జగనే బాధ్యుడని మోత్కుపల్లి అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినందుకు ఏపీ ప్రజలు నీకు కచ్చితంగా గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. చంద్రబాబును అన్ని రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయని... ఇవేవీ నీకు కనపడటం లేదా, వినపడటం లేదా? అని ప్రశ్నించారు. ప్రేమ సమస్తమును గెలుచును అని బైబిల్ లో ఉందని... ఆ ప్రేమతోనే తాను ఆరు సార్లు గెలిచానని చెప్పారు. అందరికీ ముద్దులు పెట్టి మోసం చేశావని జగన్ ను విమర్శించారు. దళితులెవరూ జగన్ కు ఓట్లు వేయరని చెప్పారు. జగన్ పాలనలో ఏపీ నాశనం అయిందని విమర్శించారు.

---

## 49 ఏళ్లుగా చంద్రబాబు నాకు తెలుసు.. చిన్న తప్పు చేయడానికి కూడా భయపడతారు

**- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**



తిరుపతి: టీడీపీ అధినేత చంద్రబాబు తనకు 49 ఏళ్లుగా తెలుసని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు. చిన్న తప్పు చేయడానికి కూడా చంద్రబాబు భయపడతారని ఆయన అన్నారు. తన సొంత తమ్ముడు రామ్మూర్తి నాయుడికి మేలు చేసినా జనాలు ఏమీ అనుకుంటారోనని, సీఎంగా ఉండి కూడా సాయం చేయని మనస్తత్వం చంద్రబాబుదని కితాబిచ్చారు. రాజకీయ కక్షల్లో భాగంగానే చంద్రబాబుపై కేసులు పెట్టారని, ఇలాంటి రాజకీయాలు సమాజానికి మంచివి కాదని అన్నారు. రాజకీయ అనుభవం లేకపోవడం వల్లే జగన్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ తీసుకున్న చంద్రబాబు అరెస్ట్ నిర్ణయం... టీడీపీకే అనుకూలంగా మారిందని చెప్పారు. తప్పు చేయని చంద్రబాబు జైల్లో... తప్పులు చేసిన జగన్ బెయిల్ పై బయట ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ స్పీకర్ తమ్మినేనిపై ఎమ్మెల్యేలకు నమ్మకం లేదని చింతా మోహన్ అన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీజేపీ చేస్తున్నది ఎన్నికల స్టంట్ మాత్రమేనని చెప్పారు. టీటీడీకి చెందిన రూ. 17 వేల కోట్ల నిధులు, బంగారం నిల్వలు ఏమైపోయాయో టీటీడీ అధికారులు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 17 వేల కోట్లను వడ్డీ కోసం ఇచ్చామని టీటీడీ అధికారులు చెపుతున్నారని... ఎక్కడ ఇచ్చారని అడితే మాత్రం సమాధానం చెప్పడం లేదని దుయ్యబట్టారు.

## ఎవరికి మేలు చేయడానికి ఉండవల్లి సీబీఐ విచారణ కోరారు?

# రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీలు కనిపించవా: బుచ్చి రామ్ ప్రసాద్

- నిజంగా తటస్థ మేధావి అయితే ఇసుక, మద్యం అక్రమాలపై కోర్టుకు వెళ్లాలి
- ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకుండానే చంద్రబాబుని అక్రమంగా జైలుకు పంపారని వైసీపీవాళ్లే చెబుతున్నారు



అమరావతి చైతన్యరథం: చంద్రబాబునాయుడిని సీఐడీ అరెస్ట్ చేసిన తప్పుడు కేసుపై తటస్థ మేధావిగా చెప్పుకునే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం చూస్తే సీఐడీని, రాష్ట్రప్రభుత్వ పరువుప్రతిష్టలు కాపాడాలన్న ఆయన తాపత్రయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉండవల్లి అరుణ్ కుమార్ నిజంగా తటస్థ మేధావి అయితే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పై సీఐడీ పెట్టిన అక్రమ కేసుపై ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేవాడు కాదన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని ప్రపంచమంతా నమ్ముతోంది. చంద్రబాబు నాయుడి అరెస్ట్ తప్పని వైసీపీ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. ఈ సందర్భంగా ఉండవల్లికి టీడీపీ తరుపున కొన్ని ప్రశ్నలు వేస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో జరగని అవినీతిని జరిగినట్టు చెబుతూ జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే చంద్రబాబుని అన్యాయంగా అరెస్ట్ చేసిందని ఉండవల్లి అరుణ్ కుమార్ కు తెలియదా? నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు..వైసీపీ ప్రభుత్వ అవినీతి ఉండవల్లికి కనిపించడం లేదా?

జగన్ ప్రభుత్వ మద్యం దోపిడీ, ఇసుక కుంభకోణంపై న్యాయస్థానాల్ని ఆశ్రయించే దమ్ము, ధైర్యం ఉండవల్లికి ఉన్నాయా? మద్యం తయారీ, అమ్మకాల ద్వారా రాష్ట్రంలో లక్షలకోట్ల అవినీతి జరిగింది. గతంలో ఉండవల్లి కూడా దీనిపై గతంలో అనేకసార్లు మాట్లాడారు. మద్యం కుంభకోణంపై న్యాయస్థానాలను ఆశ్రయించాలని ఉండవల్లికి ఎందుకు అనిపించలేదు? గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.70 కు క్వార్టర్ మద్యం అమ్మితే, దానిపై రూ.7 ఖర్చుతో తయారయ్యే మద్యాన్ని టీడీపీ ప్రభుత్వం రూ.70కు అమ్ముతోందన్న ఉండవల్లి.. నేడు వైసీపీ ప్రభుత్వం అంతకంటే నాసిరకం మద్యాన్ని రూ.200లకు అమ్ముతుంటే ఎందుకు నోరెత్తడం లేదు? మద్యం తయారీ అమ్మకాలకు సంబంధించిన సాక్ష్యాలు తనవద్ద ఉన్నాయని గతంలో చెప్పిన ఉండవల్లి వాటిని ఆధారంగా చేసుకొని ఏపీలో జరిగే మద్యం స్కామ్ పై సీబీఐ విచారణ కోరుతూ ఎందుకు న్యాయస్థానాలను ఆశ్రయించడం లేదని రాంప్రసాద్ ప్రశ్నించారు.

**పూర్తి సమాచారం టీడీపీనే ఇస్తుంది.**

రాష్ట్రంలో జరిగే అక్రమ ఇసుక తవ్వకాలు... వేలకోట్ల అవినీతిపై ఉండవల్లి ఎందుకు న్యాయస్థానాలను ఆశ్రయించడం లేదు? వైసీపీ ఇసుకాసురులపై న్యాయపరమైన చర్యలకు ఉండవల్లి సిద్ధమైతే, ఆయనకు కావాల్సిన పూర్తి సమాచారం టీడీపీనే ఇస్తుందని రాంప్రసాద్ చెప్పారు.

**పోలవరం నిర్వాసితుల వెతలు.. రైతుల మెడలకు బిగిస్తున్న ఉరితాళ్లు కనిపించడంలేదా?**

జగన్ రెడ్డి రైతు బాంధవుడు అంటున్న ఉండవల్లికి, వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు పెడుతున్న స్మార్ట్ మీటర్లు కనిపించడం లేదా? వాటి నిర్వహణ, కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లలో జరిగిన అవకతవకలు అరుణ్ కుమార్ కు తెలియవా? ఈ వ్యవహారంపై మాజీ ఎంపీ ఎందుకు వైసీపీ ప్రభుత్వంపై పోరాటం చేయడంలేదు?

టీడీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పరిశీలించి, అర్థంపర్థం లేని విమర్శలుచేసిన ఉండవల్లి నేడు ఆ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని, నీళ్లపాలైన నిర్వాసితుల్ని ఎందుకు పరిశీలించడం లేదు? జగన్ రెడ్డిని నమ్మి నిండా మునిగిన నిర్వాసితుల కుటుంబాలకు, రైతులకు న్యాయం చేయడానికి వారితరుపున ఉండవల్లి ఎందుకు న్యాయస్థానాలను ఆశ్రయించడం లేదని రాంప్రసాద్ ప్రశ్నించారు.

**రాష్ట్ర ప్రభుత్వ దోపిడీలపై ఎందుకు న్యాయస్థానాల్ని ఆశ్రయించడంలేదు?**

ఇవన్నీ గమనిస్తే ఉండవల్లి విజిల్ బ్లోయరా... నిజంగా ప్రజల ఆస్తులకు కాపలా కుక్కా అనే అనుమానం కలుగుతోంది. ఉండవల్లి నిజంగా తటస్థ మేధావే అయితే ప్రజల పక్షా న పనిచేయాలి. కుక్కలు దొంగలు వస్తే మొరుగుతాయి కానీ ప్రజల మధ్యన ఉండే అవుల్ని చూసి మొరగవనే వాస్తవం ఉండవల్లి గ్రహించాలి. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులో సీఐడీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు ఉండవల్లి అదే వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం నిజంగా అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రంలో జరిగే అనేక దోపిడీలు, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే ధైర్యం ఉండవల్లి ఎందుకు చేయడం లేదు? అనేక చిట్‌ఫండ్ మోసాలు జరుగుతుంటే ఉండవల్లి కేవలం పనిగట్టుకొని మార్గదర్శి సంస్థనే ఎందుకు లక్ష్యం చేసుకున్నారో కూడా చెప్పాలని రామ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు.

## ప్రజావేదిక కూల్చివేత మొదలు... అరాచక పాలన ప్రారంభమైంది: పురందేశ్వరి

- పొత్తులపై కేంద్ర నాయకత్వానిదే తుది నిర్ణయమన్న పురందేశ్వరి
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం



విశాఖపట్నం: ఏపీలో పొత్తులపై తమ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విశాఖపట్నంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ తో పొత్తుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీజేపీ అధిష్ఠానానికి వివరి స్తానని చెప్పారన్నారు. ఆ తర్వాత పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకుం టారని చెప్పారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం తమ అభిప్రాయాలనూ తీసుకుంటుందన్నారు. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటామన్నారు. అమరావతిలో ప్రజావేదిక కూల్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన మొదలైందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం, కక్షధోరణితో ముందుకు సాగుతోందని, అది చాలా బాధాకరమన్నారు. ఓ వైపు మోదీ మహిళా సాధికారత కోసం తపనపడుతుంటే, ఏపీలో మాత్రం మద్యం కోసం తపనపడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసుకున్నామన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై సీబీఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు మరో సంచలన ట్వీట్

న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అక్రమమంటూ సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు తొలి నుంచి కూడా చెపుతున్న సంగతి తెలిసిందే. సీఐడీ అధికారుల అరెస్ట్ చేసినప్పటి నుంచి ఆయన పలు సందర్భాల్లో ఎక్స్ వేదికగా తన అభిప్రాయాలను వెల్లడించారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని ఆయన తొలిరోజే చెప్పారు. గవర్నర్ అనుమతి లేకుండా, దర్యాప్తు కూడా చేయకుండానే అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. గవర్నర్ అనుమతి తీసుకోకపోతే అది అక్రమ నిర్బంధం అవుతుందని... అక్రమంగా నిర్బంధించిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. అంతేకాదు, లీగల్ గా ఎలా ప్రొసీడ్ అయితే బెటర్ అనే సూచనలు కూడా ఇచ్చారు. తాజాగా ఆయన మరో సంచలన ట్వీట్ చేశారు. 'సంసారులపై బురద చల్లడానికి వ్యభిచారులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారు. అది లైంగిక వ్యభిచారులైనా లేక రాజకీయ వ్యభిచారులైనా' అని పరోక్షంగా ఏపీలోని అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు.

## మంగళగిరిలో పది రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

- 10వ రోజు నియోజకవర్గ తెలుగు మహిళ, అంగన్వాడీ విభాగాల ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు
- సంఘీభావం తెలిపిన నన్నపనేని రాజకుమారి, సీపీఐ నాయకులు



మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. "బాబుతో-నేను" పేరుతో నియోజవర్గ తెలుగు మహిళ, అంగన్వాడీ అనుబంధ విభాగాల అధ్వర్యంలో శనివారం దీక్షలు చేపట్టారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు దీక్షలో కూర్చున్నారు. "బాబుతో-నేను" సైతం అంటూ నల్లబెలూన్లు చేత పట్టుకొని ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, ఆయనను వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. నల్ల కండువాలు సంకెళ్లు వలే చేతులకు కట్టుకొని నిరసన తెలిపారు. సీపీఐ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సాయంత్రం రాష్ట్ర మాజీ మహిళ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, గుంటూరు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర మాజీ మహిళ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ పలు ఈడీ, సీబీఐ కేసుల్లో నిందితుడైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తెదేపాను దెబ్బ తీయాలని చూస్తున్నారని విమర్శించారు. దోపిడీలు, అరాచకాలతో రాష్ట్రంలో వైకాపా నాయకులు చెలరేగిపోతున్నారని, వారిని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై దాడులకు దిగుతూ కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఆయనకు హాని జరిగితే జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు.

గుంటూరు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు సంక్షేమాన్ని అందించడం లాంటివి చేయకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడమే పనిగా జగన్‌రెడ్డి పెట్టుకున్నారన్నారు. తాను చేసిన ఇసుక, మద్యం, గంజాయి స్కామ్‌లను పక్కదారి పట్టించేందుకే ఎలాంటి ఆధారాలు లేకున్నా అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శిం చారు. జైలులో ఉన్న చంద్రబాబుకు రక్షణ లేదని ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ తెలుగు మహిళ, అంగన్వాడీ మహిళల నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడువగా జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం కుంభ కోణాలలో, అప్పుల్లో మొదటి స్థానంలో ఉందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయమన్నారు. చంద్రబాబు నీతి నిజాయితీలకు పెట్టింది పేరని అధికార పక్షం ఎన్ని కుట్రలు పన్నినా కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని అన్నారు. ప్రజాక్షేత్రంలో అంతిమ విజయం టీడీపీదేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో శాంతి భద్రతలు క్షీణించాయని, మహిళలపై మానభంగాలు, దాడులు, దౌర్జన్యాలు, బాలికలపై అఘాయిత్యాలు మితిమీరి పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చలో రాజమండ్రి కార్ల ర్యాలీకి అనుమతి లేదు

విజయవాడ (చైతన్యరథం): నారా చంద్రబాబు అరెస్ట్ వ్యతిరేకంగా ఐటీ ఉద్యోగులు తలపెట్టిన కార్ల ర్యాలీకి అనుమతి లేదని విజయవాడ సీపీ కాంతి రాణా తెలిపారు. కార్లతో సంఘీభావ యాత్రకు అనుమతి లేదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి నిరసనలు, ర్యాలీలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయని కాంతి రాణా తెలిపారు. ర్యాలీ గురించి సామాజిక మాధ్యమాల ద్వారానే తెలిసిందని పేర్కొ న్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా హైదరాబాదు నుంచి ఐటీ ఉద్యో గులు తలపెట్టిన చలో రాజమండ్రి కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి పోలీసులు సన్నాహాలు చేశారు. ఇప్పటికే తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు గరికపాడు వద్ద నుంచి అనుమంచిపల్లి వరకు మూడు పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వారు ఎక్కడికి వెళ్తున్నారని పరిశీలించి రాజమండ్రి వెళ్లేవారిని మాత్రం అనుమంచిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న ఖాళీ స్థలంలో ఆపేయడానికి ఏర్పాట్లు చేశారు. వందలాది పోలీసులతో బందోబస్తు చేపట్టనున్నారు.

# అసెంబ్లీ ఏమన్నా స్పీకర్ తమ్మినేని జాగీరా?

దేశ మొదటి లోక్ సభ స్పీకర్‌గా వ్యహరించిన జి.వి మౌలాంకర్, నీలం సంజీవరెడ్డి నుండి జి.ఎంసీ భాలయోగి వరకు, రాష్ట్రంలోనూ అనేక మంది స్పీకర్లు గా వ్యవహరించి ఆ స్థానానికీ వున్న ఔన్నత్యాన్ని, ప్రతిష్టను, గౌరవాన్ని కాపాడి ఇప్పటికీ ప్రశంసలు అందుకొంటున్న మహనీయులు వున్నారు.ప్రతిపక్షాల హక్కులు కాపాడే పరిరక్షకునిగా మౌలాంకర్ ని ప్రతి పక్షాలు అభివర్ణించాయి అంటే ఎంత సమన్వయం తో,భాధ్యత తో సభను హుందాగా నడిపారో అర్థం అవుతుంది. రాష్ట్రంలోనూ అనేక మంది స్పీకర్లుగా భాధ్యతలు నిర్వహించారు, ఎవ్వరూ కూడా ఈ విధంగా ప్రతిపక్ష సభ్యులుపై అహంకారంతో,ఏక పక్షంగా, తీవ్ర పదజాలంతో దురుసుగా ప్రవర్తించ లేదు. ప్రభుత్వం అభివృద్ధికి దోహద పడేలా పార్లమెంటరీ విలువలు, సత్ సాంప్రదాయాలు వ్యవస్థీకృతం అయ్యేందుకు సభా పతులు భాధ్యతా గా వ్యవహరించాలి అని కేంద్ర చట్ట సభ అధ్యక్షుడుగా పని చేసిన సర్ అబ్దుల్ రహీమ్ కొన్నేళ్ళ క్రితమే ఉద్ఘోదించారు.కానీ గతంలో సభాపతులు వున్నవారు ఎవ్వరూ ఇంత నేలబారుగా వ్యవహరించలేదే ? స్పీకర్ గా తమ్మినేని వ్యక్తిగా ఏదైనా మాట్లాడవచ్చు.కానీ రాజ్యాంగ బద్ద పదవిలో వుండి స్పీకర్‌గా ఏది బడితే అది మాట్లాడటం దారుణం. కౌల్ అండ్ షగ్దర్ పార్లమెంటరీ వ్యవస్థలో నిష్టాతులు, వారి ఆలోచన ప్రకారం స్పీకర్ స్థానానికి వుండే ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కాపాడాలి. స్పీకర్ ఇండిపెండెంట్,ఇంపార్షియల్, పోలిటికల్లీ న్యూట్రల్, రాజకీయ వివాదాలకు దూరంగా వుండాలి. గతంలో స్పీకర్లుగా వ్యహరించిన వారు ఈ విధంగా మాట్లాడి ఎరుగరు ఎంతో హుందాగా వ్యవహరించారు. కనీసం సభా మర్యాద పాటించక పోవడమే కాకుండా నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్షం తెలుగుదేశం పై కాలకూట విషం చిమ్ముతున్నారు. స్పీకర్ స్థానంలో ఉన్నవారు అంతకుముందు ఏదో ఒక రాజకీయ పార్టీతో సంబంధం ఉన్నవారు కావొచ్చు. అది కొత్త కాదు. కానీ స్పీకర్ స్థానాన్ని స్వీకరించిన తరవాత నిష్పక్షపాతంగా వ్యవహరించే సంస్కారాన్ని అలవరచుకోకుండా వికృతంగా విపక్షంపై విషం కక్కు తున్నారు. స్పీకర్ పదవి కోతికి కొబ్బరి చిప్పదొరికిన చందంగా స్పీకర్ తమ్మినేని వ్యవహరిస్తున్నారు.పంది ఎంత బలిసినా నంది కాదన్న సామెత వుంది.అట్లాగే అల్పులకు ఎటువంటి పదవి దక్కినా ఆ పదవికి గౌరవం దక్కనివ్వరు.

స్పీకర్ తమ్మినేని సీతారాం ఏకపక్షంగా,భాధ్యత లేకుండా అసెంబ్లీ తన జాగీరు అన్నట్లు వ్యవహరిస్తూ ప్రతిపక్షం పై విషం కక్కడాన్నిభరించలేక శాసనసభను పూర్తిగా బహిష్కరించింది ప్రతిపక్షం తెలుగుదేశం. వర్షాకాలం సమావేశాల్లో రెండో రోజు కూడా టీడీపీ సభ్యుల డిమాండ్ పట్టించుకోకుండా స్పీకర్ ఏక పక్షంగా సస్పెండ్ చేశారు. కనీసం టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానం చాలా స్పష్టంగా ఉన్నా ప్రధాన ప్రతిపక్షం ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఒక్క అక్షరం పొల్లుపోకుండా చదవాల్సి వున్నా స్పీకర్ దాన్ని చూడకుండా పక్కన పెట్టి వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారు. ఒక పక్కన వాయిదా తీర్మానం స్పీకర్ తిరస్కరిస్తున్నారు. మరోపక్క చర్చకు సిద్ధమని ప్రజలను మభ్యపెడుతున్నారు. గతంలో శాసనసభలో చర్చలు ఎలా జరిగాయో ఒక్కసారి గుర్తుచేసుకోవాలి ఈ దొంగ సర్టిఫికెట్ల స్పీకర్. నాలుగున్నరేళ్ల నుంచి చట్టసభల్లో చంద్రబాబునాయుడిపైకి వైసీపీ సభ్యులను ఉసిగొల్పి తిట్టించడం తప్ప ఏనాడు ఈ స్పీకర్ సభలో ప్రజాసమస్యలపై చర్చించించి ఎరుగడు. రాజ్యాంగబద్ధ పదవిలో వుండి అందరినీ సమానంగా చూడాల్సిన స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ అధికారపక్షానికి కొమ్ముకాస్తున్నారు. ఏదైనా అంశంపై ప్రతిపక్షం పట్టుబడితే తీవ్ర స్వరంతో నీచంగా మాట్లాడిన మాటలు వున్నాయి. ఇటువంటి వ్యక్తి స్పీకర్ స్థానానికి అర్హుడేనా? నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ ఏ అంశం పైనా ప్రతిపక్షానికి అవకాశమివ్వలేదు. సభలో ప్రతిపక్షం సభలో సమస్యలపై మాట్లాడకుండా మైకులు కట్ చేస్తూ ప్రజా సమస్యలపై చర్చకు వచ్చే అవకాశం ఇవ్వకుండా అధికారపక్షానికి అండగా నిలుస్తున్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయినా గత ప్రభుత్వం చేసిన పనులపైనా, చంద్రబాబునాయుడిపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారు వైసీపీ సభ్యులు. ప్రతిపక్షం వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నిస్తే మైక్ కట్ చేస్తున్నారు. శాసనసభను వైసీపీ కార్యాలయంగా మార్చారు. తాను వైసీపీ కార్య కర్తగా వ్యవహరిస్తు న్నారు. ప్రతిపక్ష సభ్యులను యూజ్‌లెస్ ఫెలోస్ అనడం,అధికార పార్టీ సభ్యులను మన సభ్యులు అని మాట్లాడటం,ప్రతిపక్ష సభ్యులు తనవాళ్లు కాదంటూ మాట్లాడటం అంటే స్పీకర్ స్థానానికి విలువను ఎంత దిగజార్చారో అర్థం అవుతుంది. వైసీపీ సభ్యులు ప్రతిపక్ష సభ్యులను కుక్కలతో పోల్చి మాట్లా డుతున్నా స్పీకర్ వారిని మందలించలేదు.అధికార మదంతో కన్ను, మిన్ను కానకుండా మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు.సొంత మీడియాను సభలోకి అనుమతించి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేది మాత్రమే చూపిస్తూ,అధికారపక్ష సభ్యులు వ్యవహరి స్తున్న తీరు,వారు వాడుతున్న భాష ప్రజలకు తెలియ కుండా స్పీకర్ కట్టడి చేస్తున్నారు. కావునా పంది ఎంత బలిసినా నంది కాదన్న సామెతవుంది. అట్లాగే అల్పుల కు ఎటువంటి పదవి దక్కినా ఆ పదవికి గౌరవం దక్కదు.అ స్పీకర్ స్థానానికే మాయని మచ్చ తెచ్చారు.

నాలుగున్న రేళ్లుగా వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు మొక్కుబడి తంతుగా నిర్వహిస్తున్నది. ఆరు నెలలకు ఒక సారి అసెంబ్లీ నిర్వహించాలి కాబట్టి బడ్జెట్ పద్దులు,వివిద బిల్లులు ఆమోదించు కొనేందుకు మాత్రమే అసెంబ్లీ నిర్వహిస్తున్నారు తప్ప ప్రజా సమస్యలు చర్చించి పరిష్కారం చూపేందుకు అసెంబ్లీ నిర్వహించడంలేదు.నాలుగున్నరేళ్లలో 50 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిం చారు. విలువలకు పట్టంకట్టి రాష్ట్రాల శాసనసభలకు మార్గదర్శకంగా నిలవాల్సిన అత్యున్నత అసెంబ్లీ పనితీరు జగన్ అండ్ కో అధ్వర్యంలో ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలే నిదర్శనం. కనీసం ఏడాదికి సగటున 30 రోజులైనా సమావేశం కాని శాసన వ్యవస్థపై అలుముకొన్న చీకట్లకు అద్దం పడుతుంది.రాష్ట్రాల చట్టసభలు ఏడాదికి కనీసం 45 నుండి 50 రోజులు సమావేశం కావాలని జాతీయ రాజ్యాంగ సమీక్షా సంఘం ఏనాడో సూచించింది. కానీ అసెంబ్లీ సమావేశాలను సైతం ప్రహసనంగా మార్చింది వైసిపి ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి పట్టుమని పది రోజులు కూడా నడవ లేదని పీ ఆర్ ఎస్,ఓ ఆర్ జి అధ్యయనం వెల్లడించింది.సభాసమయం తగ్గించడమే కాదు ,చర్చలు లేకుండానే చట్టాలు రూపొందించడం ఆర్డినెన్సులతో పరిపాలించడం మరింత ప్రమాదకరం. శాసనసభను అగౌర్వ పరిచే విధంగా అడ్డదారిలో ఆర్డినేన్సుతెచ్చి బడ్జెట్ ఆమోదించుకొన్నారు అ మధ్య. ఏడాదిపాటు రాష్ట్రానికి దిశా,నిర్దేశం చేసే బడ్జెట్ సమావేశాలను ఒక తంతుగా ముగించారు.కోట్లాది ప్రజలకు సంభంధించిన కీలక బిల్లులుపై కూడా ఎటువంటి చర్చలేకుండా మందబలంతో ఆమోదించు కొని అసెంబ్లీని ఉత్సవ విగ్రహంగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదే.అన్నివ్యవస్థలను ధ్వంసం చేసినట్లే ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన అసెంబ్లీని నిర్వీర్యం చేశారు.జరిగే కొద్దీ రోజులు అసెంబ్లీ సమావేశాల్లోనూ అబద్దాలు,సస్పెన్షన్లు తప్ప ప్రజలకు ఒరిగింది ఏముంది?

అయిదు కోట్ల ప్రజల మనోభీష్టాలను ప్రతిబింబించే రాజ్యాంగ దేవాలయాన్ని తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకొనే వేదికగా మార్చారు.శాసనసభను కేవలం చట్టాలు చేసే సభగానే,బడ్జెట్ పద్దులను ఆమోదించు కొనే సభగానే పరిగణిస్తుంది తప్ప సగటు జీవి ఈతి భాధలపై అసెంబ్లీలో చర్చజరగాలని ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాల ద్వారా రుజువైంది? ప్రజా సమస్యలు చర్చించి పరిష్కారం చూపడానికి, ప్రజల అవసరాలు తెలియ చెప్పడానికి ఒక అవకాశంగా ఉండాల్సిన శాసనసభను అమీ,తుమీ తేల్చుకొనే బరిలామార్చారు. అసెంబ్లీ నిర్వహణను సైతం ఏకపక్షంగా మార్చిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించడం, పరిష్కరించడం ప్రజా ప్రతినిధుల ప్రాథమిక కర్తవ్యం. ప్రజాసమస్యలు ప్రస్తావించడానికి ప్రయత్నించిన ప్రతిపక్ష సభ్యులను చట్టసభల నుండి బయటకు నెట్టి, ప్రజా ప్రతినిధుల హక్కులను, చట్టబద్ధంగా వారు చేయాల్సిన విధులను అడ్డుకొంటున్నారు. అనేక అంశాలను ప్రస్తావనకు తేకుండా చట్టసభల్లో తనకున్న మంద బలంతో అడ్డుపడుతున్నారు. జగన్ ప్రభుత్వం ప్రతిపక్షమంటేనే లెక్కలేని విధంగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్షం లేవనెత్తే ఏ అంశాన్ని కూడా జగన్ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజా సమస్యలు కూడా చర్చకు రాకుండా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఈ తీరు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ఒక వ్యూహం ప్రకారం మంద బలంతో ప్రజాస్వామ్యంపై చేస్తున్న దాడిగా ప్రజలు పరిగణించాలి.

ప్రస్తుతం రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలతో హాహాకారాలు చేస్తున్నారు. అన్నిరంగాలు నేలమట్టం అయ్యాయి. వ్యవసాయ సంక్షోభం,రైతు ఆత్మహత్యలు, రైతాంగం కష్టాలు ఆకాశాన్ని అంటిన నిత్యావసరాల ధరలు, పన్నులు భారం,యువతను చుట్టుముట్టిన నిరుద్యోగం, ఎయిడెడ్ విద్యాసంస్థలు మూసివేత, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, బీసి,ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ సబ్ కాంపోనెంట్ నిధుల మళ్లింపు, విద్యుత్తు చార్జీల పెంపు , తీవ్ర ఆర్థిక సంక్షోభం, వంటి అనేక అంశాలన్నింటిపై సమగ్ర చర్చ జరగాల్సి వుంది.కానీ ప్రభుత్వం సమస్యలు వదిలేసి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి సంబరాలు చేసుకొంటున్నది అసెంబ్లీలో ఏనాడూ ప్రజా సమస్యలపై చర్చ అసెంబ్లీలో జరిగిన ధాఖలాలు లేవు. సభలో సమస్యలు వదిలేసి స్తోత్కర్యకాలు విపిస్తున్నారు. ఎమ్మేల్యేలు, మంత్రులు ముఖ్యమంత్రికి భజన చెస్తున్నారు. తప్ప సమస్యలపై చర్చించేందుకు ముందుకు రావడంలేదు. ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రతిపక్షం పైకి సియం జగన్ ఉసి గొల్పితున్నారు. అన్నీ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొన్నట్లే అసెంబ్లీ లోకూడా తమ పరిపాలనను,తప్పులను ఎవరు ప్రశ్నించరాదనే ఉద్దేశ్యంతో వ్యవహరిస్తున్నారు. చట్ట సభలంటే జగన్మోహన్ రెడ్డికి ఏనాడూ గౌరవంలేదు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై అసలే నమ్మకం లేదు, అసెంబ్లీ కూడా జగన్ తన జాగీర్‌గా, స్పీకర్ తమ్మినేనికూడా అసెంబ్లీ తన జాగీరుగా భావిస్తున్నారు. సభలో సమస్యలపై చర్చించకుండా సమస్యలపై చర్చలకు ససేమిరా అనడం,పట్టుపట్టిన ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి సభాకార్యక్రమాలు జరుపుకోవడం జగన్ మార్క్ నిరంకుశత్వానికి నిదర్శనం.సభాసమయం తగ్గించడమే కాదు,సభలో ప్రజా సమస్యలు లేవనెత్తిన ప్రతిపక్షాన్ని బయటకు నెట్టడం, చర్చలు లేకుండానే చట్టాలు రూపొందించ డం, ఆర్డినెన్సులతో పరిపాలించడం జగన్ మార్క్ నిరంకుశ రాజకీయానికి నిదర్శనం అని చెప్పాలి.

అట్లాగే ఈ మధ్య బ్లాక్ క్యాట్ కమాండోస్ ను తొలగిస్తే చంద్రబాబు ఫినిష్ అయిపోతారు అన్నారు స్పీకర్ తమ్మినేని.కానీ తెలుగుదేశాన్ని, చంద్రబాబుని ఫినిష్ చేస్తామని సవాళ్ళు రువ్విన వారు ఇప్పుడు ఎక్కడ వున్నారో అన్న విషయం గుర్తుకు తెచ్చుకోవాలి.అధికార మధంతో కన్ను,మిన్ను కానకుండా తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా మాట్లాడం చూసిన ప్రజలు ఛీ కొడుతున్నారు. రాజ్యాంగ పదవికి దహన సంస్కారం చేస్తున్నారు.రాజ్యాంగ బద్ద పదవికి రాజీనామా చేసి రాజకీయాలు మాట్లాడాలి.. గత ఎన్నికల్లో వివేకానంద రెడ్డి హత్యను రాజకీయం చేసి లబ్ది పొందారు.ఇప్పుడు చంద్రబాబును అడ్డుతొలగించుకొని అధికారం లోకి రావాలని చూస్తున్నారు.చంద్రబాబు పై స్పీకర్ చేసిన పైత్యపు విమర్శలు ఆయన యజమాని జగన్మోహన్ రెడ్డి ఆనందపడటానికి పనికి వస్తాయి తప్ప ప్రజలకు పనికి రావు. ప్రజాస్వామ్య ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించ డానికి ప్రతి పక్షం తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది. మంచికి-చెడుకు, ధర్మానికి-అధర్మానికి, న్యాయానికి- అన్యాయానికి మధ్య జరిగిన ప్రతియుద్ధంలో ధర్మం, న్యాయానిదే పై చెయ్యి అయిన విషయం తెలుసుకొండి. అహంకారులకు, గర్వపోతులకు ప్రజల చేతిలో శృంగభంగం తప్పదు. ప్రజల చేతిలో ఓటమి శిక్షకు జగన్ ముఠా అంతా సిద్ధంగా ఉండాలి.వ్యక్తిత్వం లేని కురస బుద్దులు వున్నవారు రాజ్యాంగ బద్ద పదవిలో వుంటే ఈ విధంగానే మాట్లాడుతారు.నేను తెలుగుదేశం జెండా కప్పుకొనే చస్తానని ప్రగల్భాలు పలికిన తమ్మినేని చంద్రబాబు ఫినిష్ కావాలని మాట్లాడటం ఆయన అహంభావానికి నిదర్శం.కావునా అధికారం వుందని విర్రవీగ కండి, అన్నీ రోజులు మీవి కావు.రోజులు దగ్గర పడుతున్నాయి. ప్రజల తిరుగుబాటుతో ప్రపంచ చరిత్రలో ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిన విషయాన్ని గుర్తు తెచ్చు కొండి. అధికార మదంతో కన్ను,మిన్ను కానకుండా మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇవ్వడం మంచిది కాదు. సీనియర్ నాయకుడిగా ఇటువంటి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గు చేటు. దీనినే వినాశ కాలే,విపరీత బుద్ది అంటారు.

# వైసీపీకి ప్రజలే తమ ఓటుతో సరైన గుణపాఠం చెబుతారు

## నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 11వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

నెల్లూరు (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 11వ రోజు నాయీబ్రాహ్మణ సోదరులతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అక్రమ అరెస్టులు, వేధింపులు, నిర్బంధాలు, లాఠీలు, దౌర్జన్యాలతో రాజకీయాలు ఎక్కువ కాలం సాగవు అని, అధికారంలో ఉన్న వ్యక్తులు ప్రజలకు మేలుచేస్తే ప్రజలు హర్షిస్తారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న వ్యక్తులు ప్రజలను వేధింపులకు గురిచేస్తే ప్రజలు అన్ని గమనిస్తున్నారని, చెప్పాల్సిన రోజు, చెప్పాల్సిన సమయంలో వారికి ఓటుతో సరైన గుణపాఠం చెబుతారని శ్రీధర్ రెడ్డి



వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, జిల్లా కార్యదర్శి ఈదర శ్రీనివాసులు, కార్పొరేటర్ చేజర్ల మహేష్, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, మన్నెం పెంచల నాయుడు, సారంగం గున్నయ్య, కంటే సాయి బాబా, అల్లాభక్షు, మన్నేపల్లి రఘు, ఊరందూరు సురేంద్ర బాబు, కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు ఆరవ శ్రీనివాసులు, షంషుద్దీన్, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, ఒట్టూరు సురేంద్ర యాదవ్, వడ్లమూడి రమేష్ చౌదరి, ఉప్పల వెంకటేశ్వర్లు, గుంటగాని అశోక్, గణరా నరేష్, హరి ప్రసాద్, మాసా శ్రీనివాసులు, ప్రసాద్, కుమార్ హరి కుమార్, హృదయ్ కుమార్, గుంజి శ్రీధర్, జహీర్, రూపక్ పరదేశి, సింహాచలం, భాస్కర్ రెడ్డి, ఖాదర్ బాషా, అంకోష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 11వ రోజు టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు

## అర్ధనగ్న ప్రదర్శనలు, మహిళల ప్రత్యేక పూజలు, దివ్యాంగుల మానవహారాలు















అమరావతి: చంద్రబాబునాయుడిపై ప్రభుత్వం సాగిస్తున్న కుట్ర రాజకీయాలను నిరసిస్తూ, శనివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా వివిధవర్గాల నుంచి భారీస్థాయిలో నిరసనలు, ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. టీడీపీ చేపట్టిన కార్యక్రమాలకు జనసేన, సీపీఐ, సీపీఎం, జైభీమ్ భారత్ పార్టీలు కూడా మద్దతు తెలిపి, నిరసనల్లో పాల్గొన్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి మద్దతుగా విశాఖపట్నంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పల్లా శ్రీనివాసరావు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, తప్పుడు కేసుల్లో చంద్రబాబుని జైలు కు పంపడం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాయదుర్గంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండోరోజూ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగింది. దీక్షలో పాల్గొన్న ఆయనకు టీడీపీ నేతలు, ఇతరపార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణులు చేపట్టిన వినూత్న నిరసనలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టిన 300 మంది పోలీసులు అఖిలప్రియను బలవంతంగా అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించారు. దాంతో ఆమెను ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వైఖరికి నిరసనగా ఆమె ఇంటిలోనే ఆమరణ దీక్ష చేపట్టారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ప్రకాశ్ నగర్లో భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన భిక్షాటన కార్యక్రమంలో టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, టీ.ఎన్.టీ.యూ.సీ కోశాధికారి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపడాన్ని నిరసిస్తూ మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి 12 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. మార్కాపురం నియోజకవర్గంలో టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి సతీమణి చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో మహిళల భారీ ర్యాలీ నిర్వహించి చంద్రబాబే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వ కుట్రలను నిరసిస్తూ స్థానిక శివాలయం.. మరిడమ్మ ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేపట్టారు.

### అనకాపల్లిలో చంద్రబాబు నాయుడికి మద్దతుగా కదంతొక్కిన దివ్యాంగులు

అనకాపల్లిలో చంద్రబాబు నాయుడికి మద్దతుగా దివ్యాంగులు 2 కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించి, బాబుతో మేము సైతం అని సంతకాలు సేకరించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, సైకో పోవాలి - సైకిల్ రావాలని అనకాపల్లి పట్టణంలో నినాదాలతో దివ్యాంగులు హోరెత్తించారు. సైకో పాలన పోవాలంటూ స్థానిక నాలుగురోడ్ల జంక్షన్ లో దివ్యాంగులు చేపట్టిన మానవహారం పట్టణ వాసుల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దివ్యాంగులు చంద్రబాబుకు మద్దతుగా తమ అభిప్రాయాలు రాసిన పోస్ట్ కార్డుల్ని రాజమహేంద్రవరం జైలుకు పంపారు. ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలువ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, ఎండీ షరీఫ్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత పార్లమెంట్ అధ్యక్షులు కూన రవి, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రాఘురాం, తెనాలి శ్రావణ్, జీవీ ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నూకసాని బాలాజీ, మల్లెల రాజశేఖర్ గౌడ్, బికె పార్థసారథి, పులివర్తి నాని, మాజీ మంత్రులు, నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
















# భూమా అఖిలప్రియ ఆమరణ నిరాహార దీక్ష

## తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని మండిపాటు



నంద్యాల (చైతన్యరథం): నంద్యాలలో టీడీపీ నేత మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ.. అరెస్టు చేసిన ప్రాంతమైన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద రెండు రోజుల క్రితం అఖిలప్రియ దీక్షకు పూనుకున్నారు. ఆమెతో పాటు ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి కూడా ఈ దీక్షలో పాల్గొన్నారు. దీక్ష సమాచారం తెలుసుకున్న పోలీసులు.. దీక్ష శిబిరం వద్దకు చేరుకుని బలవంతంగా ఆమె దీక్షకు భగ్నం చేశారు. అనంతరం ఆమెను అక్కడి నుంచి బలవంతంగా ఆళ్లగడ్డ వైపు తరలించారు. ఆ తర్వాత పటిష్ట బందోబస్తు మధ్య ఆమె నివాసానికి చేర్చేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆమె అందుకు అంగీకరించకపోగా.. ఇంట్లోకి వెళ్లేందుకు నిరాకరించారు. తన దీక్ష భగ్నం కాలేదని పోలీసులు అనుమతివ్వకుంటే.. వాహనంలోనే తన దీక్షను కొనసాగిస్తానని పట్టుబట్టారు. లేదంటే ఇంటిబయటే కూర్చుని ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలిపారు. దీనికి పోలీసులు నిరాకరించగా.. తన అరెస్టు అన్యాయమని తన ప్రాథమిక హక్కులకు పోలీసులు భంగం కలిగిస్తున్నారని ఆమె ఆరోపించారు. పోలీసుల చర్యలు నంద్యాలలోని కొం దరు రాజకీయ నేతల ప్రేరేపిత చర్య లేనని ఆమె ఆరోపించారు.

# రాష్ట్రంలో అప్రజాస్వామ్య పాలన కొనసాగుతుంది

## - మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్ష




రాయదుర్గం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కోసం అనంతపురం జిల్లా రాయదుర్గం లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా కాలవ మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడుని రాజమండ్రి జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో అప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని విమర్శిం చారు. చంద్రబాబు నాయుడుని జైలు నుంచి విడుదల చేసే వరకు తెలుగుదేశం పార్టీ ఆందోళనలు శాంతియుతంగా కొనసాగించనున్నట్లు కాలవ ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనకు ప్రజలు సంఘటితంగా ఎదుర్కోవాలని కోరారు.

# చంద్రబాబు విడుదల కావాలంటూ మోకాళ్లపై కొండ ఎక్కిన అభిమాని



జగ్గంపేట (చైతన్యరథం): అక్రమ కేసుల నుంచి చంద్రబాబునాయుడు వెంటనే విడుదల కావాలని ఓ టీడీపీ అభిమాని.. 350 గుడిమెట్లను మోకాళ్లతో ఎక్కారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో టీడీపీకి కీలక నేతగా ఉన్న నాగం వెంకటపతి.. గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం మెట్లను మోకాళ్లపై ఎక్కాడు. పార్టీ జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట నడిచారు. అనంతరం స్వా మివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ స్వామివారి కొండపైకి ఎక్కేందుకు ఉన్న 350 మెట్లను మోకాళ్లతో ఎక్కడం అంటే సాహసోపేత అభిమానమని అన్నారు. చంద్రబాబు ఈ అక్రమ కేసుల నుంచి బయట పడాలని మొక్కుకుని నాగం వెంకటపతి ఈ మెట్లను మోకాళ్లపై ఎక్కానన్నారు. అక్రమాలు చేసిన వారు స్వేచ్ఛగా బయట తిరుగుతుంటే అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బ్రతికిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేయడం అన్యాయమన్నారు. అతి త్వరలోనే ఈ అక్రమ కేసుల నుంచి ఆయన బయటపడి కడిగిన ముత్యంల మన ముందుకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలుర్త పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ప్రభుత్వం ఇందుకు మూల్యం చెల్లించుకోవాల్సింది

## కళ్యాణదుర్గంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతరాయుడు అర గుండు గీయించుకుని నిరసన



కళ్యాణదుర్గం (చైతన్యరథం): చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ అనంతరం జిల్లా కళ్యాణదుర్గంలో ఐదు మంది తెలుగుయువత ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్లో గతవారం నుంచి మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే కుమారుడు మారుతి చౌదరి మరో నలుగురితో పాటు నిరావధిక నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భం గా ఆయనకు పలువురు టీడీపీ కార్యకర్తలు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తమ అధినేత పట్ల అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఎండగట్టారు. అక్రమ అరెస్టు చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని అనంతపురంలో మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీనగర్ కాలనీలోని సిరి బృందావన్ అపార్టమెంట్లో మహిళలు బయటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసిన, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉపాధి కల్పించిన వ్యక్తిని ఇలా అక్రమ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును గృహిణీలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అవినీతి అరాచక పాలన ప్రజలు గమనిస్తున్నారు.. ఆయనకు త్వరలో సమాధానం చెబుతారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా ఏకమై చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని చెప్పారు. చంద్రబాబును విడుదల చేసే వరకు పోరాడుతామని తెలిపారు. కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చా ర్జ్ ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో కుందుర్పి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతరాయుడు అర గుండు గీయించుకుని తన నిరసనను వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గ పాల్గొనే దళిత నాయకుడు హనుమంతరాయుడు తమ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు నిర్వ హిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరం వద్ద అర గుండు గీయించుకుని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వం ఇందుకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొ న్నారు.

# విశాఖలో టీడీపీ కొవ్వొత్తుల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

విశాఖపట్నం (చైతన్యరథం): చంద్రబాబుకు మద్దతుగా విశాఖ తూర్పు నియోజకవర్గం ఆరిలోవలో టీడీపీ నేతల కొవ్వొత్తుల ర్యాలీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆరిలోవ షిర్డీ సాయి ఆలయం వద్ద నుంచి స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేకుండా కొవ్వొత్తుల ర్యాలీ. నిరసన చేయడానికి వీల్లేదని చెప్పడంతో పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. ఎట్టి పరిస్థితుల్లో ర్యాలీ నిర్వహించి తీరుతామని ఎమ్మెల్యే, తెదేపా నాయకులు ముందుకు కదలడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు, టీడీపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. పలువురు నేతలను అదుపులోకి తీసుకుని ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు తమ పట్ల విచక్షణా రహితంగా ప్రవర్తించారని మహిళా కార్యకర్తలు ఆరోపించారు.



# వ్యవస్థలను వివస్త్రను చేసి ఆడుకుంటున్న గొప్ప నాయకుడు జగన్

- జగన్ బెయిల్‌పై బయటకు వచ్చి నేటికి పదేళ్లు (23-09-2013)
- సీబీఐ కోర్టుకు కూడా హాజరుకావాల్సిన అవసరం లేదని ఆర్డర్ ఇచ్చిన న్యాయవ్యవస్థకు జోహార్లు
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు చైతన్యరథం:** చంచల్‌గూడ సెంట్రల్ జైలు ఖైదీ నెంబర్ 6093గా ఉన్న జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చి నేటికి (23-09-2013) సరిగ్గా పేదేళ్లు పూర్తియింది. అతని మీద 31 కేసులు ఉన్నా... రూ.43 వేల కోట్లు దోచుకున్నాడని సీబీఐ, ఈడీ విచారించి చెప్పినా... అతను మాత్రం ఏనాడు కోర్టులకు హాజరుకాడు. న్యాయ వ్యవస్థలతో ఆడుకోవడం అంటే అతనికో సరదా... వ్యవస్థలను వివస్త్రను చేసి అడుకుంటున్న గొప్ప నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు. అత్యధికాలం కోర్టు బెయిల్‌పై ఉంటూ న్యాయస్థానాలను, వ్యవస్థలను ఏవిధంగా గుప్పిట్లో పెట్టుకుని ఆడించవచ్చు అనేది జగన్మోహన్‌రెడ్డికి తెలిసినంతగా ఇంకెవరికి తెలియదంటే అతిశయోక్తి కాదేమో. జగన్మోహన్‌రెడ్డి దశమ వార్షికోత్సవ బెయిల్‌ను పురస్కరించుకుని ఉత్సవాలు జరుపుకుంటున్న వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చి పదేళ్లు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకుని భారీ అవినీతికి పాల్పడిన కేసుల్లో అరెస్ట్ అయిన జగన్‌కు... 23 సెప్టెంబరు 2013న బెయిల్ మంజూరైందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు పదేళ్లుగా కోర్టుల నుంచి తప్పించుకుని బెయిల్‌పై తిరుగుతున్నారని అన్నారు. దేశంలోనే ఇదో



రికార్డని ఇప్పటి వరకు దేశంలో ఇలాంటి ఘనత సాధించిన వారు ఎవరూ లేరన్నారు. రూ.43 వేల కోట్ల అవినీతి కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై రావడం నిరంతరం అలాగే కొనసాగేలా చూసుకుంటుండడం చాలా గొప్ప విషయమన్నారు. సీబీఐ కోర్టుకు కూడా హాజరుకావాల్సిన అవసరం లేదని ఆర్డర్ తెచ్చుకున్న వ్యక్తిగా జగన్ చరిత్ర సృష్టించారని, ఈ విషయంలో న్యాయ వ్యవస్థకు జోహార్లు చెప్పకుండా ఉండలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. వ్యవస్థలను ఏవిధంగా మేనేజ్ చేయొచ్చు... అత్యధిక కాలం బెయిల్‌పై బయట ఎలా ఉండాలో.... అందుకు సహకరించే అంశాలు ఏంటో తెలియజేస్తూ జగన్ ఒక పుస్తకాన్ని విడుదల చేస్తే బాగుంటుందని, అది భవిష్యత్తులో ఇప్పుడున్న వైసీపీ నాయకులకు బాగా పనికొస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తూ నీతిమంతులను జగన్ జైలుకు పంపుతున్నాడని, జైలులో ఉండాల్సిన జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఉంటే.. జనంలో ఉండాల్సిన నిజాయితీపరుడైన చంద్రబాబునాయుడు జైల్లో ఉండటం బాధాకరమన్నారు. కక్షపూరితంగా టీడీపీ అధినేతపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే వీగిపోవడం ఖాయమని, చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలోనే బయటకు వస్తారని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

## నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే

# రాష్ట్రంలో పరిస్థితి ఇలానే ఉంటుంది

- ఆ రోజు పరిటాల రవిని చంపిన కేసులో జగన్ ఉన్నాడు
- అయనలాగా చంద్రబాబుపై కూడా అవినీతి మచ్చ ఉండాలనుకుంటున్నారు
- నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణను కలసిన సునీత



రాజమండ్రి (చైతన్యరథం): ఒక నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడు మనం చూస్తున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో రాజమండ్రిలో ఉన్న నారా భువనేశ్వరి, బ్రాహ్మని, నందమూరి బాలకృష్ణను ఆమె కలిశారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. తాము అండగా ఉంటామని నారా భువనేశ్వరికి ధైర్యం చెప్పారు. మీ వెంట తెలుగుదేశం పార్టీ మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజలంతా ఉన్నారన్నారు. ఈ సమావేశం అనంతరం పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ... ఏ తప్పు చేయని చంద్రబాబు జైలుకు వెళ్లారంటే జగన్ అరాచక పాలనకు ఇది నిదర్శనంగా నిలుస్తోందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అంశంలో చంద్రబాబు చేసిన తప్పేంటన్నది ఇప్పటివరకు అధికార పార్టీ నాయకులు కానీ సిఐడి అధికారులు కానీ చెప్పలేకపోతున్నారన్నారు. ఆయన డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికి మళ్ళించారన్నది చెప్పలేకపోతున్నారన్నారు. కేవలం అబద్ధాలు చెబుతూ జరగని స్కాం ను... జరిగినట్టు చూపే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 74 ఏళ్ల వయసులో చంద్రబాబును జైలుకు పంపడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన అరెస్టు తర్వాత గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు అలాగే ఖండాంతరాలు దాటి తెలుగు వారు ఎక్కడున్నా నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ఆయన టెక్నాలజీని ప్రోత్సహించిన కారణంగా లక్షలాదిమంది ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని సునీత గుర్తు చేశారు. ఓవైపు చంద్రబాబు.. మరోవైపు లోకేష్ యాత్రల ద్వారా జనంకు దగ్గరవుతున్నారని .. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువైందన్న భయంతో చంద్రబాబును ఎన్నికల ముందు జైలుకు పంపారన్నారు. మీరు ఈ అరెస్టు ద్వారా తెలుగుదేశం పార్టీని ఆపలేరని స్పష్టం చేశారు. కచ్చితంగా చంద్రబాబు బయటికి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు చేసిన అరాచకాలపై విచారణ చేయిస్తామన్నారు అప్పుడు ఇక్కడ జైలు సరిపోకపోవచ్చని సునీత అభిప్రాయపడ్డారు. నేరపూరిత స్వభావమున్న జగన్ గతంలో పరిటాల రవి హత్య కేసులో కూడా ఉన్నారని ఈ సందర్భంగా పరిటాల సునీత గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి ఇప్పుడు చంద్రబాబుపై కక్ష కట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ హోమ్ మంత్రి చిన రాజప్ప, మండలి ఛైర్మెన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర, రాజమండ్రి శాసన సభ్యురాలు ఆదిరెడ్డి భవాని తదితరులను సునీత కలిశారు.

## ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం

- 11వ రోజు దీక్షలో తిరువూరు ఇంచార్జి శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం): 'బాబు తో నేను' బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష తిరువూరు నియోజకవర్గ ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా ఆధ్యర్యంలో విన్నూతంగా కళ్ళకు గంతలు కట్టుకొని11వ రోజున తిరువూరు పట్టణం, జై భావి సెంటర్‌లో అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించిన తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్ దీక్షలో పాల్గొన్నారు.

ఈ దీక్షా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ఫిరోజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి, కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు తేళ్ల పుష్పరాజ్ , జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి అనంద్ స్వరూప్, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్, మాజీ కో అప్షన్ సభ్యులు షేక్ కరీం, మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వర రావు, కొలికపోగు రామకోటమ్మ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పిట్టా చైతన్య, సంకు రాత్రి జనార్దన్, సింధు శ్రీను, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా టీడీపీ పిలుపు : బొండా ఉమ



విజయవాడ (చైతన్యరథం): సింగ్ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజక వర్గ టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ.. రాష్ట్ర, దేశ చరిత్రలో నేర చరిత్ర కలగి, 40 వేల కోట్ల అక్రమ సంపాదనతో ప్రస్తుత ముఖ్యమంత్రి 10 సంవత్సరాలైనా స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటే.. న్యాయవ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గమనించాలని బొండా అన్నారు. క్యాడర్‌కు కష్టం వస్తే కార్యకర్తలు 100 రెట్లు ఎక్కువగా పని చేస్తారు. టీడీపీ క్యాడర్ను భయపెడితే కార్యకర్తలు భయపడతున్నారని అనుకోవడం అవివేకమన్నారు.

మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో పెరుగుతున్న మద్దతు చూసి జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టాడని, ఈ జగన్మోహన్ రెడ్డి ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా నాయకుడు కడిగిన ముత్యం వలే బయటకు వస్తారని,చరిత్రలో ఎప్పుడు మంచి ముందు చెడు ఓటమి తప్పదని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో నుంచి పుట్టిందని, దానిని లేకుండా చేయడం ఎవరి తరం కాదని,వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసు సరైనది కాదని, ఆయన తెలుగువారికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చి పెట్టారని అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయన అరెస్టు పట్ల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయన్నారు. చంద్రబాబుకు తెలిసే అన్నీ జరిగాయంటున్నారు కానీ, సాక్ష్యాలు చూపమంటే మాత్రం బేలముఖం వేస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న 42 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను విజిట్ చేసి వాటి ద్వారా ట్రైనింగ్ జరిగిందా లేదా తెలుసుకోమంటే ఒక్క అధికారి, ఒక్క వైసీపీ నాయకుడు కూడా పట్టించుకోవడంలేదన్నారు.

సీమెన్స్ కంపెనీ, డిజైన్ టెక్ ఖర్చు పెట్టిన ప్రతి పైసా యువత శిక్షణకే వినియోగించబడిందని, ఆంధ్ర రాష్ట్ర యువత అభివృద్ధికి చంద్రబాబు పాటుపడ్డారని, వారికి అండగా నిలవాలని ఆయన చేసిన ప్రయత్నానికి అన్యాయంగా ఎటువంటి అవినీతి లేనిదాంట్లో అవినీతిపరుడిగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ అవినీతి పరుడు కాబట్టి చంద్రబాబునాయుడును కూడా అవినీతిపరుడిగా చూపించాలనే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదాని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ 12కిలోమీటర్ల పాదయాత్ర

- మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం) : మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ నుండి చందకచర్ల శ్రీ ఆంజనేయ స్వామి స్వామి సన్నిధి వరకు దాదాపు 12కిలోమీటర్ల మేరకు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా, అక్రమ అరెస్టును ఖండిస్తూ పాదయాత్రలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, తెలుగు తమ్ముళ్లు కలిసి పాల్గొన్నారు.

మన రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర తెదేపా కార్యాలయం నుంచి చందకచర్ల శ్రీ ఆంజనేయస్వామి మరియు శ్రీ గంగమ్మ దేవి ఆలయంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు.. మన అధినేత కడిగిన ఆణిముత్యంలా రిమాండ్ నుండి బయటకు వస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్యప డొద్దని అందరూ ధైర్యంగా ఉండాలని తెలియజేసారు. అదే విధంగా గొడనహళ్లి గ్రామంలో ఇంటికి వెళ్లి కరపత్రాలను నాయకులు కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పట్టణ నాయకులు ప్రజలు మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా క్షేమంగా వస్తారు

- మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మీద ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నిక్షేపంగా బయటికి వస్తారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపుమేరకు మార్కాపురం పట్టణం లోని తర్లుపాడు రోడ్‌లో కరెంట్ ఆఫీస్ ఎదుట ఎస్సీ సోదరులు ఒకరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సోదరులు రిలే నిరాహార దీక్ష శిబిరంలో అర్ధనగ్న ప్రదర్శనతో వైసీపీ ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎస్సీ సోదరులకు తమ ప్రభుత్వ హయాంలో ఎన్నో మేళ్లు చేశారని ఎస్సీ సోదరులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చారని, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో ప్రతి రోడ్డు సిమెంటు రోడ్డు వేశారని, ఎస్సీ విద్యార్థులకు విదేశీ విద్యకు ధన సహాయం చేశారని, డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్లు అందించారని, ఎస్ ఎస్ ఎఫ్ డీసీ ద్వారా కార్లు మరియు డోజర్లు అందించారని, ఎస్ ఎస్ ఎఫ్ కె ఎఫ్ డీ సీ ద్వారా సఫారీ కర్మచారులకు సబ్సిడీ లోన్లు అందించారు అని, క్రిస్మస్ సందర్భంగా ఎస్సీ సోదరులకు క్రిస్మస్ కానుకలు అందించారని ఈ వైసీపీ ప్రభుత్వంలో అన్నిటిని రద్దు చేసి దళితుల పొట్ట కొట్టారని, దళితులపై అఘాయిత్యాలు ఘోరాలు వైసీపీ ప్రభుత్వ హయాంలో హెచ్చుమీరాయని తెలియ జేశారు. మీ అవినీతిని అరాచకాలను ప్రశ్నించినందుకు చంద్ర బాబు నాయుడుని అన్యాయంగా దొంగ కేసులు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేశారని మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన త్వరలో చంద్రబాబు నాయుడు విడుదలై వచ్చే ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రిగా తిరిగి ప్రమాణస్వీకారం చేస్తారని వైసిపి ప్రభుత్వానికి హితవు పలికారు.

ఈ సందర్భంగా ఎస్సీ సోదరులు సైకో పోవాలి సైకిల్ రావాలి, విడుదల చేయాలి చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు.

క్షేత్ర స్థాయిలో ..

# చంద్రబాబుకు మద్దతుగా ఉద్యమాలు కొనసాగిస్తాం

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మూలపాడు (చైతన్యరథం) : తప్పుడు కేసులు , అక్రమ కేసులు తో పైశాచిక ఆనందం పొందు తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామానికి చెందిన గరికపాటి శివనాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటూ బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఒక రోజు రిలేదీక్షల్లో మూలపాడు టీడీపీ నేతలతో కలసి కూర్చున్నారు. బాబుకి తోడుగా.. ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ గొల్లపూడిలో చేస్తున్న రిలేనిరాహార దీక్షలో కూర్చున్న వారికి నియోజకవర్గ పరిశీలకులు ఎం. ధారూ నాయక్ స్థానిక పార్టీ నేతలతో కలసి సంఘీభావం తెలియజేసారు.

ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ..వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ భయపడేది లేదు. చంద్రబాబు బయట ఉంటే 2024 ఎన్నికల్లో గెలవలేమని వైసీపీ కుట్రలు చేస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు సంక్షేమాన్ని అందించడం లాంటివి చేయకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడమే పనిగా జగన్‌రెడ్డి పెట్టుకున్నారు. తాను చేసిన ఇసుక, మద్యం, గంజాయి స్కామ్‌లను పక్కదారి పట్టించేందుకే ఎలాంటి ఆధారాలు లేకున్నా అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్ర బాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడువగా జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం కుంభ కోణాలలో, అప్పుల్లో మొదటి స్థానంలో ఉంది.

జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ప్రజాక్షేత్రంలో అంతిమ విజయం టీడీపీదే

ఈదీక్షలో మూలపాడు గ్రామానికి చెందిన తొటిముటి శ్రీనివాసరావు, సానం విజయరామరాజు, మాతా నర్సింహారావు, దొమ్మనబోయిన తాండవ కృష్ణ, సాతులూరి కోటయ్య, మీసాల వెంకటేష్, కొప్పుల నాగేంద్రం, పెగ్గిపురం వెంకటేష్, గరికపాటి శీతారామరామ్, పాటిబండ్ల పుల్లారావు, యర్లగుంట్ల నరేష్, చెరుకూరి హరికృష్ణ ప్రసాద్, ముచ్చు శ్రీఆంజనేయులు, గరికపాటి ఉదయ్ గణేష్, కొమ్మగంటి రాజకుమార్, చిట్టూరి బాలు, గుండ్రా రాజు, సాదనాల అభినాష్, తొటిముటి దినకర్ల, పిల్లి జగదీష్, తొటిముటి కృష్ణ, పెనుగొండ ప్రసాద్, దొమ్మనబోయిన కిషోర్, కర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాలువ శ్రీనివాసులు అమరణ నిరాహారదీక్షకు మద్దతు తెలిపిన సీపీఐ నాయకులు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఏఐఎస్ఎఫ్ మద్దతు తెలిపారు. అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి పి ఆంజనేయులు కనేకల్ మండల ప్రధాన కార్యదర్శి గౌస్ పీరా, రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి సీపీఐ పట్టణ కార్యదర్శి కోటేష్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గా అధ్యక్షుడు అభిషేక్ సిపిఐ నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు మద్దతు తెలపడం జరిగింది.

చంద్రబాబుకు మద్దతుగా

## చిలకలూరిపేటలో ఉవ్వెత్తున సాగుతున్న పోరాటం



చిలకలూరిపేట (చైతన్యరథం): మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్వర్యంలో 11వ రోజు చేపట్టిన దీక్ష లో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ పాల్గొని చంద్ర బాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, ఏఐటీయూసీ, సంఘీభావం తెలిపాయి. ఢిల్లీలో దండాలు పెట్టి తన కేసులు విచారణకు రాకుండా జగన్ చూస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాత్రం ప్రశ్నిస్తున్న వారిపై దొంగ కేసులు పెడు తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ల పెట్టి అప్పులు తీసుకొచ్చి అన్ని వర్గాల పొట్ట కొట్టారని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించే స్కిల్ డెవలప్‌మెంట్‌పై లేని ఆరోపణలు చేస్తూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాజారెడ్డి 12 హత్యలు చేస్తే, రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ అల్లర్లు సృష్టిస్తే జగన్ ప్రత్యర్థులను హింసిస్తున్నరాని ఆరోపించారు.

టీడీపీ నేతలను, శ్రేణులను మానసింగా కుంగదీసేందుకు ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ప్రజావేదిక కూల్చడంతోనే జగన్ మనస్తత్వం తెలిసిపోయిందన్నారు నేతలు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఉదయం రాత్రో పోలీసులు వచ్చి అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరకుంశ ధోరణితో పాలిస్తూ పన్నులు, ధరలు పెంచుకుపోతున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు.

చంద్రబాబు విడుదల కోసం

# వినాయక మహా సంకల్పం చేసిన "ఆళ్ళ"

- రంగన్న గూడెం గ్రామంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



గన్నవరం (చైతన్యరథం): బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో శనివారం ఉదయం స్థానిక రజక బజారులో గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో రంగన్న గూడెం గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ పాల్గొని రిమాండ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని "మహా సంకల్పం"చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ సాక్షాత్తు భగవంతుడైన శ్రీకృష్ణుడికే నీలాప నిందలు తప్పలేదని వినాయక సంకల్పంతో వాటి నుంచి బయట పడ్డారని, అలానే మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు మీద పడ్డ నీలాపా నిందలన్నీ తొలగి ఆయన క్షేమంగా ఆయురారోగ్యాలతో తిరిగి వచ్చి ప్రజా జీవితంలో పాల్గొనాలని 'మహాసంకల్పం' చేసి వినాయకుడిని వేడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దేవరకొండ వెంకటేశ్వరరావు, దేవరకొండ గణేష్ దేవరకొండ రాంబాబు, దేవరకొండ నాగేశ్వరరావు, దేవరకొండ భవాని శంకర్, పాగోలు వీరాంజనేయులు, దేవరకొండ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనపై జనం తిరుగుబాటు మొదలైంది : బికే పార్థసారధి

- పెనుకొండ నియోజకవర్గం లో 11వ రోజు కొనసాగిన సామూహిక నిరాహార దీక్షలు



పెనుకొండ (చైతన్యరథం) : నియోజకవర్గం రొద్దం మండల కేంద్రంలోని రొద్దం మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి పార్థసారథి అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అరాచక పాల నపై ప్రజల తిరుగుబాటు మొద లైందని.. ప్రప ంచవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగసిపడు తున్న నిరసనలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తెదేపా అధినేత చంద్రబా బుపై జగన్ పెట్టిన అక్రమ కేసులపై అన్ని మార్గాల్లో తమ పోరాటం కొనసాగు తుందని ఆయన తెలిపారు. జరుగు తున్న పరిణామాల పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులెవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, అక్రమ కేసులను కొట్టివేయాలంటూ హైకోర్టులను ఆశ్రయించడంతో పాటు ప్రజా పోరాటా లనూ ఉధృతం చేస్తామని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ నాయ కులు సంఘీభావం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ ప్రజాబలంతో వైసీపీని కూకటి వేళ్ళతో పీకి బంగాళాఖాతంలో కలిపేస్తాం: ఉమామహేశ్వర నాయుడు

రాయదుర్గం (చైతన్యరథం): టీడీపీ ప్రజాబలంతో వైసీపీ పార్టీని కూకటి వేళ్ళతో పీకి బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నామని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు తెలిపారు. అనంతపురం జిల్లా,రాయదుర్గం నియోజక వర్గంలో జరుగుతున్న అమరణ నిరాహార దీక్షకు ఉమామహేశ్వర నాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ తండ్రి రాజశేఖ ర్ రెడ్డి టీడీపీ పార్టీని ఏమీ చేయలేక పోయాడని, ఇక సైకో జగన్ రెడ్డితో ఏమి కాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా బాబుకు మేము సైతం అంటూ నిరాహార దీక్షకు ఇలాగే నిర్విరామంగా కొనసాగించాలన్నారు. వైసిపి పార్టీపై వ్యతిరేకంగా పోరాడుతూ యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టడంతో ప్రజాగళంగా మరి ప్రజల్లో ఎంతో అదరాభి మానాలు పొందిందన్నారు. ప్రజాస్వామ్య వాదులంద రూ ఏకమై వైసీపీ పార్టీని భూస్థాపితం చేస్తూ టిడిపి పార్టీని గెలిపించడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు.



## వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లమిల్లి



అనపర్తి (చైతన్యరథం): రంగంపేట మండలం వడిశలేరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని అకాంక్షిస్తూ,అన్నసమారాధన సందర్భంగా శ్రీ గణపతి స్వామి దర్శించుకుని వారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్, రాష్ట్ర లీగల్ కార్యదర్శి త్రిమూర్తులు, మండల పార్టీ అధ్యక్షులు సత్తిబాబు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్ట్ లో నమోదు చేయాలి

**- పదేళ్లుగా బెయిల్ పై ఉన్న వ్యక్తి జగన్ : టీయన్టీయూసీ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు**



విజయవాడ (చైతన్యరథం): గత పదేళ్లుగా బెయిల్ మీద వున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేరును వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్‌లో నమోదు చేయాలని ఏపీ టీయన్టీయూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఎద్దేవా చేశారు. ప్రకాష్ నగర్‌లో శనివారం నాడు రాష్ట్ర టీయన్టీయూసీ అధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జగన్‌రెడ్డి కభంధ హస్తాల నుంచి ప్రజాస్వామ్యాన్ని ధర్మాన్ని కాపాడండి. ఏపీలో ప్రజాస్వామ్యాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని పరిరక్షించమని అడుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా.. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న సైకో జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయం. స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి జరిగిందనడానికి ఆధారాలు ఏవీ..? జగన్ నీకు దమ్ము ధైర్యం ఉంటే ఇడుపులపాయలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సందర్శిద్దామా? అని ప్రశ్నించారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబుకు ఎలాంటి అవినీతి మరక లేదని, జగన్‌రెడ్డి రాజకీయ కుట్రతో అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం దుర్మార్గమన్నారు. త్వరలో ప్రజలు నిన్ను, నీ పార్టీని బంగళాఖాతంలో కలపటం ఖాయమని, అని వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్మోహన్‌రెడ్డిని గొట్టుముక్కల రఘురామరాజు తీవ్రంగా హెచ్చరించారు.

## దళితులు సైతం బాబు కోసం



కోవూరు (చైతన్యరథం): నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు 11వ రోజున కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అనుబంధ ఎస్.సి.సెల్ అధ్వర్యంలో దళితులు బాబుకి మద్దతు గా నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది. ఈ దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలపడానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య , దావా పెంచలయ్య,జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పాల్గొని సంఘీభావం తెలిపారు.

దళితుల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వంలో ఎస్.సి కార్పొరేషన్ ద్వారా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దళితుల ఆర్థిక స్థిరత్వం కోసం పనిచేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని అటువంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేశారు అని ఈ అరెస్ట్ భావితరాల దళితులకు నష్టం చేస్తుంది అని అందుకే బాబు అక్రమ అరెస్ట్ నీ ఖండిస్తున్నామని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.

## బెయిల్ పదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు జగనాసురా

**- దశ దిశల దోపిడీ దారుకి దశాబ్దం పాటు బెయిలా?**
**- నీతిగా బతికే బాబుని జైలులో పెడతావా జగన్ రెడ్డి?**
**- వీరంకి వెంకట గురుమూర్తి**



విజయవాడ (చైతన్యరథం): లక్ష కోట్ల ప్రజల సొమ్ము దిగమింగి దశాబ్ద కాలంగా బెయిల్ పై బతుకుతున్న జైలు పక్షి జగన్ రెడ్డికి దశ వార్షిక బెయిల్ శుభాకాంక్షలు. 11 సీబీఐ, 8 ఈడీ, 20కి పైగా క్రిమినల్ కేసులు, 43 వేల కోట్ల దోపిడీపై చార్జిషీట్లు ఉన్న జగన్ రెడ్డి ఇన్నాళ్లు ఎలా బెయిల్ పొందాడు అని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ప్రశ్నించారు. ఇన్ని అవినీతి కేసులు ఇంత అవినీతి సొమ్ము గుట్టలుగా పేర్చుకున్న జగన్ రెడ్డి నీతిగా బతికిన చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. వందలాది డిశ్చార్జ్ పిటిషన్ వేసుకుంటూ కాలం నెట్టుకొస్తున్న వైనం రాష్ట్రమంతా చూస్తోంది. దేశ చరిత్రలో అవినీతి కేసుల్లో ఎలాంటి పురోగతి లేకుండా పది సంవత్సరాలకు పైగా బెయిల్ పొందడం ఎలా సాధ్యమైంది. కోర్టులను మేనేజ్ చేస్తున్నది ఎవరో, చట్టాన్ని న్యాయవ్యవస్థను అవహేళన చేస్తున్నది ఎవరు నిద్రావస్థలో ఉన్న జగన్ రెడ్డి కేసులను చూస్తేనే తెలుస్తుంది. బురదలో దొర్లే పంది ఒడ్డుపై మడి, ఆచారాలు పాటిస్తూ బతికే వారిపై తన బురద చల్లి వెకిలి నవ్వులు నవ్వినట్లుంది జగన్ రెడ్డి తీరు. ఇప్పటికైనా జగన్ రెడ్డి తన కేసుల్లో కోర్టుకి హాజరై తన పాతివ్రత్యాన్ని నిరూ పించుకోవాలి. జగన్ రెడ్డికి ఏ మాత్రం రోషం, పౌరుషం ఉన్నా తన అవినీతి కేసుల్లో కోర్టు విచారణకు హాజరై, తర్వాత చంద్రబాబు గురించి మాట్లాడాలి అని వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు.

## పదేళ్లుగా బెయిల్ పై ఉన్న జగన్... నీతి సూక్తులు చెప్పడమా?

**- ప్రజాసేవకుడైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారు**
**- మండిపడ్డ టీడీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు**



మైలవరం (చైతన్యరథం): అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లిన వ్యక్తి నేడు అవినీతిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని, గత నాలుగేళ్లలో జగన్మోహన్ రెడ్డి చేయని స్కామ్స్ లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. రూ.43వేల కోట్ల ప్రజాధనం దోచుకుని 16 నెలలుపాటు జైల్లో ఉన్న వ్యక్తి జగన్ అని అటువంటి వ్యక్తి నేడు బెయిల్ పై పదేళ్లుగా న్యాయస్థానాలను పక్కదారి పట్టించి అనేక స్టేలు తెచ్చుకుంటూ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని అన్నారు. అవినీతి కేసుల్లో పదేళ్లు బెయిల్‌పై బయట ఉన్న జగన్‌రెడ్డి... ప్రజాసేవకుడైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారని ఇందులో రాజకీయ కుట్ర తప్ప మరోకటి లేదన్నారు. ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అమరావతిలో వేయని ఇన్నర్ రింగురోడ్డులో స్కామ్ జరిగిందని పదే పదే చెబుతున్న అధికార పార్టీ నేతలు ఇంత వరకు ఆధారాలు ఎందుకు బయట పెట్టలేదన్నారు. ఫైబర్ గ్రిడ్ లో అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం కొత్త కొత్త అభియోగాలు మోపుతుందని రూ.150గా ఉన్న ఫైబర్ నెట్ ఛార్జీలను రూ.450కి పెంచి జగన్ ప్రభుత్వం దోచుకుంది నిజం కాదా? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఆయన జీవితంలోనే అతి ఘోరమైన తప్పు చేశారు... రాజకీయ సమాధికి పునాది వేసుకున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు విషయంలో తప్పుచేసిన అధికారులు, నేతలకు టీడీపీ ప్రభుత్వం రాగానే రెట్టింపు దండన ఉంటుందని హెచ్చరించారు. చంద్రబాబును విడుదల చేసే వరకూ తమ పోరాటం ఆగదని, ఈ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణ రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిలేదీక్షలు చేస్తున్న వారికి స్థానిక తెదేపా నేతలు మరియు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో కలసి నిమ్మరసం ఇచ్చిన దీక్ష విరమింపజేశారు.

## చంద్రబాబు క్షేమంగా విడుదల కోరుతూ
## 101 కొబ్బరికాయలు కొట్టిన బిళ్లనపల్లి టీడీపీ శ్రేణులు

**- చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు బనాయించారు : సాయి కల్యాణి**



హనుమాన్ జంక్షన్ రూరల్/బిళ్ళనపల్లి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడుపై మోపిన అక్రమ కేసుల నుంచి బయటపడాలని, రిమాండ్ నుంచి క్షేమంగా ఆరోగ్యంగా త్వరగా విడుదల అవ్వాలని కోరుతూ గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం నాడు కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బిళ్ళనపల్లి గ్రామం నందు గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీ అంకమ్మతల్లి అమ్మవారి ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు పేరిట గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్థానిక వినాయకుని ఆలయం, మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి పాల్గొన్నారు. పూజలు అనంతరం ర్యాలీగా "బాబు అక్రమ అరెస్టుని ఖండించాలంటూ" పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు బనాయించి ఆయనను అన్యాయంగా రిమాండ్ కు తరలించారని జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా నిర్దోషిగా బయటపడటం ఖాయమని ఈ సందర్భంగా సాయి కల్యాణి పేర్కొన్నారు. చంద్రబాబు క్షేమంగా త్వరగా విడుదలై జగన్ దుష్ట పరిపాలన నుండి విముక్తి పొంది చంద్రబాబు పరిపాలన రావాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.



అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెద్దాదలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ "బాబుతో నేను" బాబుతో తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలను చేపట్టిన టీడీపీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేసిన పెదపూడి టీడీపీ నాయకులు

## గుంటూరులో బాబుతో నేను అంటూ రిలే నిరాహార దీక్ష



**- స్కిల్ స్కామ్ లో చంద్రబాబును ఇరికించారు : నసీర్ అహ్మద్**

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రామిరెడ్డి తోట, రామచంద్ర పిల్ల హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు రాజా మాస్టర్, చిట్టి బాబు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరిగిపోతుందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని అన్నారు. టీడీపీకి వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్చుకోలేని జగన్ కావాలనే కక్షగట్టి అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయించిన జగన్... శునకానందం పొందుతూన్నాడని, ఆధారాలు లేని కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. వైసీపీ మూకలు గౌరవ శాసనసభను కౌరవ సభగా మార్చేశారని మండిపడ్డారు. చంద్రబాబుపై ఉన్న కేసులు న్యాయస్థానాలు కొట్టివేయాలని నసీర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిలక వెంకటేశ్వర్లు, బీ. వెంకటేశ్వర్లు, పాశం కృష్ణ, ఈ. లూకా, లాజర్, షేక్ బషీర్, పి. బాబురావు, అశోక్, సామీయేలు, ఉమా మహేశ్వరీ, యాసీన్, మస్తాన్ రావు, టీడీపీ కార్పొరేటర్లు సమత , భారతి తదితరులు పాల్గొన్నారు.

# నిరసన గళాలు... ఆగ్రహ జ్వాలలు





అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తు నెల్లూరులో పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టిన ధర్మవరం సుబ్బారావు


చంద్రబాబు అక్రమ అరెస్టుపై వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


తాడేపల్లి నియోజకవర్గం వలవల బాబ్జి ఆధ్వర్యంలో 11వ రోజు శ్రేణుల రిలే నిరాహార దీక్ష


అనకాపల్లిలో మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మ ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం


చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ విజయవాడలో టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో అర్థనగ్న ప్రదర్శన


గుంటూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన మహిళలకు దండలు వేస్తున్న తెలుగు మహిళలు


చంద్రబాబు విడుదల కావాలంటూ కందుకూరులోని మాలకొండలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు



బద్వేలులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


మైదుకూరులో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


ఊయ్యూరులోని స్థానిక దేవాలయంలో కొబ్బరి కాయలు కొడుతున్న వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



చంద్రగిరిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు


చంద్రబాబు విడుదల కావాలంటూ మోపిదేవిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర


శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పత్తికొండలో కే.ఈ శ్యామ్ బాబు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

# నిరసన గళాలు... ఆగ్రహ జ్వాలలు


కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


మంగళగిరిలో తమ్మిశెట్టి జానకీదేవి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన మహిళలు


రాయదుర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కాల్వ శ్రీనివాసులకు మద్దతు పలుకుతున్న శ్రేణులు


ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


తాడికొండలో కార్యకర్తలు చేపట్టిన దీక్ష కు మద్దతు పలుకుతున్న తెనాలి శ్రావణ్ కుమార్


కమలాపురం చెన్నూరు మండలంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న పుత్తా


చంద్రబాబు అరెస్టు ను ఖండిస్తూ కదిరిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


గుడివాడలో రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన


సైకో పోవాలంటూ నిడదవోలులో కార్యకర్తల నినాదాలు


తిరువూరులో కళ్లకుగంతులు కట్టుకుని నిరసన


జగ్గయ్యపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


కాల్వ శ్రీనివాసులకు మద్దతు తెలుపుతున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు


డోన్ లో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



పెందుర్తిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



శృంగవరపుకోటలో కళ్లకుగంతులు కట్టుకుని నిరసన తెలుపుతున్న కోళ్ల లలిత కుమారి

# నిరసన గళాలు... ఆగ్రహ జ్వాలలు




ఎమ్మిగనూరులో రోడ్డుపై కూర్చుని రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు


పిఠాపురంలో బాబుకు మద్దతుగా టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ద్వారా నిరసన తెలుపుతున్న శ్రేణులు


పెనుకొండలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు మద్దతు తెలుపుతున్న పార్థసారథి


చినరాజప్ప ఆధ్వర్యంలో శ్రేణుల ప్రత్యేక పూజలు


పిఠాపురంలో శ్రేణులకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎస్వి.ఎస్ ఎన్ వర్మ


రాయచోటిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


కోడూరులో ఆందోళన చేస్తున్న కార్యకర్తలు


మడకశిరలో నిరసన ర్యాలీ చేపడుతున్న శ్రేణులు


మదనపల్లెలో ఆందోళన చేపట్టిన టీడీపీ నేతలు


పిడనలో శ్రేణుల పోస్టు కార్డుల ఉద్యమం చేపడుతున్న దృశ్యం


జీడీ నెల్లూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


అనపర్తిలో ఆందోళన చేపట్టిన శ్రేణులకు నల్లిమిల్లి సంఘీభావం


రాజమహేంద్రవరంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


కుప్పంలో 10వ రోజు ఆందోళన చేపట్టిన టీడీపీ శ్రేణులు

# నిరసన గళాలు... ఆగ్రహ జ్వాలలు





అనకాపల్లిలో వికలాంగుల ర్యాలీ




రాజంపేటలో శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కు మద్దతు తెలుపుతున్న చెంగల్ రాయుడు



ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో కళ్లకు గంతులు కట్టుకుని ఆందోళన చేపడుతున్న టీడీపీ శ్రేణులు




బీమడోలులో గన్ని వీరాంజనేయులు రిలే నిరాహార దీక్ష




కొవ్వూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



కడపలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత



విశాఖ ఉత్తరంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



మార్కాపురంలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టిన కార్యకర్తలు



మైలవరంలో ఆందోళన చేపడుతున్న దేవినేని ఉమా




కళ్యాణదుర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు




విజయవాడలో నిరసన దీక్షలో కూర్చున్న బొండా ఉమా



జమ్మలమడుగులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



నందికొట్కూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



పుట్టపర్తిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కావలిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు

# వారణాసి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం 'మహదేవ్'కు అంకితం : మోదీ



**లక్నో:** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన లోక్‌సభ నియోజకవర్గం వారణాసిలో పర్యటించి, మధ్యాహ్నం 1:30 గంటలకు అక్కడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు శంకుస్థాపన చేశారు. మహదేవుని నగరంలో శివతత్వం ఉట్టిపడే డిజైన్‌తో నిర్మిస్తున్న ఈ స్టేడియాన్ని మహదేవునికే అంకితం చేయనున్నట్లు మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు. కాశీలోని అంతర్జాతీయ స్టేడియ నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పూర్వాంచల్ ప్రాంతానికే ఈ స్టేడియం తలమానికమని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు. దీనికి ముందు స్టేడియానికి చేరుకున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్, ప్రముఖ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, మదన్ లాల్, దిలీప్ వెంగ్‌సర్కార్, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, సెక్రటరీ జే షా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఈరోజు నుంచి ఆసియన్ గేమ్స్ ప్రారంభమవుతున్నాయని, ఈ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందలు తెలియజేస్తున్నానని అన్నారు. క్రీడల్లో భారతదేశం సాధిస్తున్న విజయాలు క్రీడల పట్ల మన దృక్పోణం మారుతోందనడానికి సాక్ష్యంగా నిలుస్తోందని చెప్పారు. క్రీడాకారులకు ప్రతి స్థాయిలోనూ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని అన్నారు. అలాంటి ప్రభుత్వ పథకల్లో టీఓపీఎస్ ఒకటని తెలిపారు.

కాగా, కాశీ విశ్వేశ్వరుని స్ఫూర్తితో ఈ స్టేడియాన్ని డిజైన్ చేస్తున్నారు. అర్ధచంద్రాకారం తరహాలో రూఫ్ కవర్, త్రిశూలం తరహాలో ఫ్లడ్‌లైట్లు, ఘాట్ మెట్ల తరహా సీటింగ్ ఏర్పాట్లు వంటివి ఉండబోతున్నాయి. 30,000 మంది ప్రేక్షకులు కూర్చునేందుకు అవకాశం ఉన్న ఈ స్టేడియాన్ని 30 నెలల్లో పూర్తి చేయనున్నారు. రూ.450 కోట్ల వ్యయంతో 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. భూమి సేకరణ కోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రూ.121 కోట్లు వెచ్చించింది. బీసీసీఐ రూ.331 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయనుంది.

## లాల్‌బాగ్చా గణేష్‌కు 3 రోజుల్లో రూ.కోటిన్నర విరాళం



**ముంబై:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని అతి పురాతన, అత్యంత ప్రసిద్ధి చెందిన గణేష్ మండపాల్లో ఒకటైన లాల్‌బాగ్చా రాజాకు విరాళాలు పోటెత్తుతున్నాయి. కేవలం మూడు రోజుల్లో రూ.1.59 కోట్లకు పైగా విరాళాలు వచ్చాయి. వీటితో పాటు 879.53 గ్రామాల బంగారం, 17,534 గ్రాముల వెండి డొనేషన్లు అందాయి. ఉత్సవం రెండో రోజు రూ.60 లక్షలకు పైగా విరాళాలను లాల్‌బాగ్చా గణేష్‌కు భక్తులు సమర్పించుకున్నారు.

ముంబైలోని ప్రసిద్ధ గణేష్ మండపాల్లో ఒకటైనా లాల్‌బాగ్చా రాజాను చూసేందుకు ఏటా పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు, రాజకీయనాయకులు, వ్యాపార దిగ్గజాలతోపాటు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన కుటుంబ సభ్యులతో కలిసి గణపతిని సందర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. 1934లో పుత్లాబాయ్ ఛావల్‌లో లాల్‌బాగ్చా సార్వజనిక్ గణోత్సవ మండపాన్ని తొలిసారి ఏర్పాటు చేశారు. కాంబ్లి కుటుంబసభ్యులు 8 దశాబ్దాలకు పైగా ఈ గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 19న ప్రారంభమైన పది రోజుల గణేష్ ఉత్సవాలు అనంత చతుర్దశితో ముగియనున్నాయి. సెప్టెంబర్ 29న నిమజ్జనం జరుగుతుంది.

## మోదీకి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన సచిన్



వారణాసి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లెజెండ్రీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ప్రత్యేక బహుమతి ఇచ్చారు. 'నమో' నెంబర్ 1 పేరున్న ప్రత్యేక టీమిండియా జెర్సీని అందజేశారు. టీమిండియా క్రికెట్ మాజీ కెప్టెన్లు కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి సమక్షంలో ఈ గిఫ్ట్ అందించారు. మోదీ సొంత నియోజక వర్గమైన వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ప్రధాని శనివారంనాడు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సచిన్ టెండూల్కర్ చేతుల మీదుగా ఈ ప్రత్యేక కానుకను ప్రధాని అందుకున్నారు.

## ఎక్స్‌కు కీలక ఉద్యోగి రాజీనామా..



**ఢిల్లీ:** ప్రసిద్ధ సోషల్ మీడియా కంపెనీ ఎక్స్(X)లో టాప్ పొజిషన్ లో ఉన్న ఓ వ్యక్తి రాజీనామాచేయడం ఇప్పుడు చర్చకు తావిస్తోంది. భారత్, దక్షిణాసియా పాలసీ హెడ్ గా ఉన్న సమీరన్ గుప్తా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో 2024లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయన రాజీనామా చేయడం సందేహాల్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 2022లో ఎక్స్ లో చేరిన ఆయన కంటెంట్ సంబంధిత విధాన సమస్యలు, న్యూ పాలసీలు, కంపెనీ సంబంధాలు బలపర్చడం తదితర బాధ్యతలను ఆయన నిర్వహించేవారు. గవర్నమెంటుకు, పొలిటికల్ పార్టీలకు మధ్య అనుసంధానకర్తగా ఉంటూ హెడ్ గా పని చేసేవారు.

**కంటెంట్ తొలగించలేదనే కోపమా?**

ఎక్స్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంచిన కొంత కంటెంట్ తో పాటు మరో కేటగిరీకి చెందిన కంటెంట్ ని తీసేయాలని గతంలో కేంద్రం ఎక్స్ ని ఆదేశించింది. ఆ ఆదేశాలు పాటించడంలో ఎక్స్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఇలాంటి కంటెంట్ ఎన్నికల సమయంలో మరింతగా వ్యాపిస్తుందని అంచనా వేసిన సమీరన్ ఆ తలనొప్పి ఎందుకు అనుకున్నారేమో ఏకంగా అంత పెద్ద పదవిని సునాయాసంగా వదిలేశారు. ఇదే మార్కెట్ వర్గాల్లో, పొలిటికల్ సర్కిళ్లలో హాట్ టాపిక్ గా మారింది.

## జమిలీ ఎన్నికలపై చర్చించేందుకు తొలిసారిగా భేటీ కానున్న కమిటీ



**న్యూఢిల్లీ :** ఒకే దేశం, ఒకే ఎన్నిక అంశంపై కేంద్ర ప్రభుత్వం కసరత్తులను వేగవంతం చేసింది. వాస్తవానికి ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కచ్చితంగా దీనిపై చర్చ జరుగుతుందని అందరూ అనుకున్నారు. కానీ కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లుని తీసుకురావడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ స్పెషల్ సెషన్‌ను నిర్వహించిందని అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. అంతేకాదు ఈ సమావేశంలో ఒక్కసారి కూడా జమిలి ఎన్నికలపై ఎటువంటి ప్రస్తావన రాలేదు. అయితే ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం వ్యూహం అన్నది ఏంటీ అనే విషయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారిపోయింది. అయితే.. ఒకేసారి ఎన్నికలు నిర్వ హించడం సాధ్యమేనా..అనే అంశంపై తొలిసారిగా కోవింద్ కమిటీ భేటీ అవుతుండడం మరింత ఉత్కంఠ పెంచుతోంది. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అలాగే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడినటువంటి ఓ ప్రత్యేక కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై ఈ కమిటీ చర్చలు జరపనుంది. అయితే ఈ కమిటీ ఇచ్చేటటువంటి నివేదిక ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేయనుంది. మరో విషయం ఏంటంటే ఇప్పటికే కేంద్ర న్యాయ శాఖ ఈ కమిటీలోని సుమారు 8 మంది సభ్యుల పేర్లను బయటపెట్టింది. అయితే వీళ్లందరికీ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వం వహించనున్నారు. అసెంబ్లీ, పంచాయతీలు, మున్సిపాలిటీలు, లోక్‌సభ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం సాధ్యమయ్యే పనేనా లేదా అనే విషయాలపై ఈ కమిటీ నిర్ణయం తీసుకోనుంది. దీనికోసం రాజ్యాంగంలో ఏవైన సవరణలు చేయాల్సి ఉంటుందా లేదా అనే విషయాలపై చర్చలు జరపనున్నారు కమిటీ సభ్యులు. అయితే ఈ కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి, మాజీ కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, తదితరులు ఉన్నారు.

ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం.. ఒకే దేశం, ఒకే ఎన్నికపై తమ కసరత్తు చేస్తున్న క్రమంలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయనే ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇటువంటి సంకేతాలను ఇచ్చారు. అలాగే కొందరు కాంగ్రెస్ లీడర్లు కూడా ఇదే విషయాన్ని చెబుతూ వస్తున్నారు. అయితే దీనిపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ క్లారిటీ ఇచ్చారు. అసలు ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన లేదని స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల నిర్వహణ విషయంలో ఎలాంటి ఆలస్యం జరిగే అవకాశాలు కూడా ఉండవని చెప్పారు. ప్రభుత్వ గడువు ముగిసేవరకు ప్రధాని మోదీ సేవలు అందిస్తారని చెప్పారు. మరోవైపు తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతున్నాయని.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ స్పష్టం చేశారు. అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో పర్యటిస్తుందని.. ఎన్నికలకు రెండు, మూడు నెలలు మాత్రమే సమయం ఉందని పేర్కొన్నారు.

## హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు..

**- ఆందోళన చెందిన ప్రయాణికులు**



**అహ్మదాబాద్:** హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఆందోళన చెందారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుచ్చిరాపల్లి- శ్రీ గంగానగర్ హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్సాద్ స్టేషన్ నుంచి బయలుదేరింది. ఇంతలో జనరేటర్ కోచ్‌లో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న బీ1 కోచ్‌కు ఆ మంటలు వ్యాపించాయి. కాగా, హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు గమనించిన లోకో పైలట్లు అప్రమత్తమయ్యారు. ఆ రైలును వెంటనే నిలిపివేశారు. ఆందోళన చెందిన ప్రయాణికులు మంటలు వ్యాపించిన బీ1 కోచ్ నుంచి బయటపడ్డారు. అనంతరం మంటలను ఆర్పివేశారు. పవర్ కోచ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులంతా క్షేమమేనని, ఎవరూ గాయపడలేదని వెల్లడించారు.

# చైనాలో ఘనంగా ప్రారంభమైనా 19వ ఏసియయన్ గేమ్స్

నేటి నుండి చైనాలోని హాంగ్‌జౌ నగరంలో 19వ ఏసియయన్ గేమ్స్ ప్రారంభం కానున్నాయి. దాదాపు 40కి పైగా దేశాలు పాల్గొంటున్న ఈ పోటీలలో 41 క్రీడాంశాల్లో 655 మంది మన దేశ క్రీడాకారులు పాల్గోనబోతున్నారు. సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 8వరకు జరిగే ఈ పోటీల్లో తెలంగాణ నుండి మొత్తం 16 మంది అథ్లెట్స్ పాల్గొంటుండగా వీరిలో 11 మంది అమ్మాయిలే ఉండడం విశేషం. ఈ పోటీలలో పాల్గొంటున్న భారత క్రీడా కారులందరూ పతకాలతో తిరిగి రావాలని





తెలంగాణ రాష్ట్రం ఆశిస్తోంది. మన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనలతో , అటుదేశానికి పేరు తీసుకురావాలన్నదే అభిమతం కూడా. కాగా నేటి నుండి ప్రారంభం కానున్న ఏసియన్ గేమ్స్‌లో పాల్గొంటున్న మన దేశ క్రీడాకారులకు , బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధుకు రూ. 5 కోట్లు బాక్సర్ నికత్ జరీన్‌కు 2.5 కోట్లు, సానియా మిర్జా, పుల్లెల గోపీచంద్ లాంటి వారికి కోటి.. ఇలా ఎందరో క్రీడాకారులకు రాష్ట్ర ప్రభు త్వం శాట్స్ సంస్థ ద్వారా నగదు ప్రోత్సహకాలను అందించిందని వీరిని స్ఫూర్తిగా తీసుకుని చైనాలో 19వ ఏషియన్ గేమ్స్ క్రీడల్లో మొత్తం ఇండియన్ టీమ్ పతకాలతో తిరిగి రావాలని ఆశిస్తున్నామని ఛైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రతిభను ఏయిషన్ గేమ్స్‌ను చూపించి భారతదేశానికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మన క్రీడాకారులను కోరుతున్నట్లు తెలిపారు.



## క్రిమియాపై ఉక్రెయిన్ క్షిపణి దాడి..

**- అధికారికంగా ధ్రువీకరించిన రష్యా...**



రష్యా ఆక్రమిత ప్రాంతంపై ఉక్రెయిన్ క్షిపణుల దాడికి పాల్పడింది. రష్యా ఆక్రమిత క్రిమియాపై గత కొంత కాలం నుంచి దాడుల తీవ్రతను పెంచుతూ వచ్చిన ఉక్రెయిన్... ఇప్పుడు ఏకంగా సెవెస్తపోల్‌లోని మాస్కో నల్ల సముద్ర నౌకాదళ ప్రధాన కేంద్రంపైనే క్షిపణులను ప్రయోగించింది. ఒక క్షిపణి నేరుగా తాకడంతో ఈ కేంద్ర కార్యాలయం మంటల్లో చిక్కుకుందని క్రిమియా అధికారులు తెలిపారు. ముందుగా ఈ దాడిలో ఒక వ్యక్తి మరణించారని చెప్పిన నౌకాదళ అధికారులు... తర్వాత తమ సిబ్బందిలో ఒకరు కనిపించడం లేదని పేర్కొన్నారు. కాగా, నౌకాదళ కేంద్రం మంటల్లో చిక్కుకున్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ దాడి విషయాన్ని రష్యా అధికారికంగా ధ్రువీకరించింది. అయితే, గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌పై చేస్తున్న నౌకాదళ దాడులను రష్యా మాస్కో నల్ల సముద్ర నౌకాదళ ప్రధాన కేంద్రం నుంచే పర్యవేక్షిస్తున్నది. కాగా, దాడిలో 9 మంది మృతి చెందడమేగాక, 16 మంది గాయపడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ విషయాన్ని రష్యా ఇంకా ధ్రువీకరించలేదు.

## ఉక్రెయిన్‌కు లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఇవ్వనున్న అమెరికా



ఉక్రెయిన్‌కు సుదీర్ఘ దూరం ప్రయాణించే క్షిపణులను అందించేందుకు అమెరికా సిద్ధమైంది. దీనికి సంబంధించిన ప్రణాళికల్ని ఆ దేశం తయారు చేసింది. ఏటీఏసీఎంఎస్ క్షిపణుల్ని ఉక్రెయిన్‌కు అందించేందుకు అమెరికా ప్లాన్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌ను ఆదుకునేందుకు అమెరికా ఈ సాయం చేయనున్నది. ఏటీఏసీఎంఎస్(ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) మిస్సైళ్లు.. సుమారు 300 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం ఉంటుంది. ఫ్రంట్‌లైన్ వద్ద నుంచి రష్యా భూభాగంలో దూరంగా ఉన్న టార్గెట్లను చేధించేందుకు ఆ మిస్సైళ్లతో ఉక్రెయిన్‌కు సులువు అవుతుందని అంచనా వేస్తున్నారు. శుక్రవారం రోజున రష్యాలోని నల్ల సముద్రంలో ఉన్న నౌకలను టార్గెట్ చేస్తూ ఉక్రెయిన్ ఓ మిస్సైల్‌ను వదిలింది. సెవాస్తిపోల్‌పై స్టార్మ్ షాడో మిస్సైళ్లతో దాడి జరిగినట్లు ఉక్రెయిన్ మిలిటరీ పేర్కొన్నది. బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు ఆ క్షిపణుల్ని సరఫరా చేస్తున్నాయి. ఆ మిస్సైళ్లు సుమారు 150 కిలోమీటర్లు ప్రయాణించగలవు.

# చైనా యుద్ధానికి సిద్ధమవుతోంది: నిక్కీహేలీ

అమెరికాకు మాత్రమే కాదు యావత్ ప్రపంచం మొత్తానికి చైనా పెద్ద ముప్పుగా ఉంది. ఆ దేశం యుద్ధానికి సిద్ధమవుతోంది. అందరూ జాగ్రత్తగా ఉండాలి' అని అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న నిక్కీ హేలీ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం న్యూహ్యాంప్‌షైర్‌లో ఏర్పాటు చేసిన ఆర్థికవ్యవస్థ విధి, విధానాలపై ఏర్పాటు చేసిన ప్రసంగంలో చైనాను ఉద్దేశించి ఈ హెచ్చరికలు చేశారు.

### చైనాను ఎదుర్కొనేందుకు చాలా శక్తి అవసరం

అమెరికాకు చైనాతో ప్రమాదం పొంచి ఉంది. అది యుద్ధానికి సిద్ధమవుతోంది. అమెరికాను ఓడించేందుకు చైనా 50 ఏళ్ల నుంచి పన్నాగాలు పన్నుతోంది. కొన్ని విషయాల్లో చైనా సైన్యం ఇప్పటికే అమెరికా సాయుధ బలగాలతో సమానంగా ఉంది. మన



దేశ మనుగడకు, ముఖ్యంగా కమ్యూనిస్టు చైనాను ఎదుర్కొనేందుకు బలం, ఆత్మాభిమానం చాలా అవసరం. చైనా మన వాణిజ్య రహస్యాలను తెలుసుకుంటోంది. వారు మనపై గెలవాలని భావిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. ఆమె ఆర్థిక ప్రణాళికను పంచుకుంటూ...' మధ్య తరగతి ప్రజలకు నిజమైన ఆర్థిక స్వేచ్ఛను అందించడానికి బలంగా కృషి చేస్తా. మీ డబ్బును మీరే మెరుగ్గా ఉపయోగించుకోగలరు. మీరందరూ మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారని నమ్మకం ఉంది. ఫెడరల్ గ్యాస్, డీజిల్ పన్నును పూర్తిగా తొలగిస్తాం. దాని వల్ల రికార్డు స్థాయి గ్యాస్ ధరలతో పోరాడుతున్న కుటుంబాలకు మేలు కలుగుతుంది. దేశ అధ్యక్షురాలిగా ఎన్నికైతే... శ్రామిక కుటుంబాలకు ఆదాయపు పన్ను తగ్గిస్తా. బైడెన్ ప్రభుత్వం చేపట్టిన 500 బిలియన్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ సబ్సిడీలను కూడా తొలగిస్తా. దీంతో శత్రుదేశానికి మన దేశం నుంచి ఆర్థిక ద్వారాలు మూసుకుపోతాయి. రాజకీయ నాయకులకు మాత్రమే కాకుండా ప్రభుత్వ అధికారులకు కూడా ఐదేళ్లకు మించి ఒకే పదవిలో ఉండకూడదు. కాల పరిమితిని అమలు చేయడం వల్ల వారూ మంచి ప్రజా సేవకులుగా పనిచేస్తారు. అంతేకాకుండా మన ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే రాజకీయాలకు దూరంగా ఉంటారు' అని అన్నారు.

# వివేక్‌తో డిన్నర్, ఒక్కొక్కరికి 50వేల డాలర్లకుపైనే చెల్లించాలి

అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో భారత సంతతి వ్యక్తి అయిన వివేక్ రామస్వామి దూసుకుపోతున్నారు. రిపబ్లికన్ పార్టీ నుంచి డొనాల్డ్ ట్రంప్ తర్వాత రెండో స్థానంలో నిలిచారు వివేక్ రామస్వామి. తాజాగా నిర్వహించిన జీవోపీ పోల్స్‌లో వివేక్ ట్రంప్ తర్వాత రెండో స్థానంలో ఉన్నట్లు తేలిన విషయం తెలిసిందే. రోన్ డిశాంటిస్, నిక్కీ హేలీలను వెనక్కి నెట్టి మరింత ముందుకు దూసుకెళ్లారు. ఈ క్రమంలోనే వివేక్ రామస్వామి తన ఎన్నికల ప్రచారానికి నిధుల సేకరణకు సిద్ధమయ్యారు. నిధుల సేకరణ కోసం పలువురు సిలికాన్ వ్యాలీ వ్యాపారవేత్తలు ఓ ప్రత్యేక కార్యక్రమంతో ముందుకు వచ్చారు. ఈ నెల 29న ఓ విందుకు ఏర్పాటు చేశారు. ఈ డిన్నర్ కార్యక్రమంలో రిపబ్లికన్ నేత ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. అయితే వివేక్ రామస్వామిలో పాల్గొనబోయే ఈ విందు కార్యక్రమంలో హాజరు కావాలనుకునేవారు 50 వేల డాలర్లకు పైనే చెల్లించాల్సి ఉంటుందట. అంటే మన భారత కరెన్సీలో రూ. 41 లక్షలు.

అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని సోషల్ క్యాపిటల్ సంస్థ సీఈవో చామాత్ పలిహపిటియా నివాసంలో ఈ విందు నిర్వహించనున్నారు. పలువురు వ్యాపారవేత్తలూ ఈ కార్యక్రమ నిర్వహణలో భాగం అవుతున్నారు. దీనికి సంబంధించిన ఓ ఆహ్వాన పత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో



వైరల్ అవుతోంది. డిన్నర్ క్రమంలో వివేక్ రామస్వామితో చర్చలకూ అవకాశం కల్పించనున్నారు. 10 లక్షల డాలర్ల సేకరణే లక్ష్యంగా ఈ విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# బాణసంచా సరదాకోసం.. 28 ఎకరాలు దగ్ధం: 16 ఏళ్ల వ్యక్తి అరెస్ట్

స్నేహితుల ముందు బాణాసంచా కాల్చిన 16 ఏళ్ల చిలిపి 28 ఎకరాలు దగ్ధమైంది. ఈ ఘటన అమెరికాలోని ఇడాహో రాష్ట్రంలో చోటుచేసుకుంది. దీంతో పోలీసులు 16 ఏళ్ల యువకుడిపై థర్డ్ డిగ్రీ కేసు నమోదు చేశారు. గత శనివారం, 16 ఏళ్ల యువకుడు పటాకులతో జోక్ చేశాడు. బాణాసంచాతో కొత్త టెక్నిక్ చూపిస్తా అంటూ ఆ టీనేజర్ టెక్నిక్ చేసిన ప్రాంతంలోని 28 ఎకరాలకు మంటలు వ్యాపించాయి. హెచ్చరించినా సహచరులు ఆ చిలిపి చేష్టల నుంచి విరమించుకునేందుకు సిద్ధమవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సమీపంలో మంటలు చెలరేగడంతో అతను ట్యూబ్‌తో టెక్నిక్‌ను స్నేహితులకు చూపిస్తాడు. అయితే వారితో ఉన్న వారు దాన్ని బయట పెట్టేందుకు ప్రయత్నించినా కుదరలేదు. దీంతో 16 ఏళ్ల యువకుడి స్నేహితులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. అయితే అగ్నిమాపక దళం వచ్చేసరికి మంటలు అదుపులోకి రాలేదు. దీంతో 16ఏళ్ల యువకుడిని పోలీ



సులు అదుపులోకి తీసుకున్నారు. ఎట్టకేలకు అనేక యూనిట్ల అగ్నిమాపక యంత్రాల సుదీర్ఘ శ్రమ తర్వాత మంటలు అదుపులోకి వచ్చాయి.

దాదాపు 28 ఎకరాల విస్తీర్ణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. సెప్టెంబరులో ఈ ప్రాంతంలో ఇప్పటికే 20 అడవి మంటలు సంభవించాయి. ఈ మంటల్లో ఎక్కువ భాగం మనుషుల జోక్యం వల్లే సంభవిస్తున్నాయని స్థానిక యంత్రాంగం వివరిస్తోంది. వర్షం మరియు చల్లని వాతావరణం తర్వాత ఆగస్టు నెలలో ఈ ప్రాంతంలో అగ్ని నియంత్రణలు ఎత్తివేయబడ్డాయి.